PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 12 | విజయవాడ, మంగళవారం 12 ఆగస్టు 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 12 August 2025 | Rs

వర్షాలతో అతలాకుతలం

- 'అనంత'లో ఒకరు మృతి
- శ్రీసత్యసాయి జిల్లాలో కొట్టుకుపోయిన వంతెన

2

వన్డే ప్రపంచకప్ గెలుస్తాం

హర్మన్‌ప్రీత్, మంధాన ఆశాభావం • 50రోజుల కౌంట్‌డౌన్ ప్రారంభం

8

ఓట్ల చోరీపై భగ్గుమన్న ప్రతిపక్షం

ఇసి కార్యాలయానికి ఇండియా ఫోరం ర్యాలీ

300 మంది ఎంపిల అరెస్ట్

స్పృహ కోల్పోయిన టిఎంసి ఎంపి మిథాలీ బాగ్‌ను తీసుకొస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రాహుల్ గాంధీ

రాజ్యాంగ రక్షణ కోసమే

'ఈ పోరాటం రాజకీయం కోసం కాదు. ఇది ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ఓటు హక్కు రక్షణ కోసం చేస్తున్న పోరాటం . దేశంలో ఒక మనిషికి ఒకే ఓటు ఉండాలని మేం చెబుతున్నాం. దీనికోసం మేం ఐక్యంగా పోరాడుతాం. ఓట్ల చోరీ 'బెంగళూరులోనే కాదు, అనేక ఇతర నియోజకవర్గాలలో కూడా జరిగింది. ఎన్నికల సంఘం, మోడీ ప్రభుత్వం కుమ్మక్కయ్యాయి.'

- రాహుల్‌గాంధీ

ప్రజాస్వామ్యానికి దెబ్బ

ఓటర్ల జాబితా సవరణలు, ఓట్ల చోరీ అంశాలు ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తాయి. బీహార్‌లో ఓటర్ల జాబితాల సవరణ పేరుతో లక్షలాది అసలైన ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారు. దీనివల్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది.

జాన్ బ్రిట్టాస్, సిపిఎం ఎంపి

బారికేడ్ల మీదనుంచి దూకుతున్న అఖిలేష్ యాదవ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఓట్ల చోరీపై ప్రతిపక్షం భగ్గుమంది. ఆధారాలు చూపుతున్నా స్పందించని ఎన్నికల కమిషన్ తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇండియా ఫోరం నేతృత్వంలో వివిధ పార్టీలకు చెందిన 300 మంది ఎంపిలు సోమవారం ఢిల్లీ వీధుల్లో పోరుబాట పట్టారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ పార్లమెంటు నుండి ఎన్నికల కమిషన్ కార్యాలయానికి మార్చ్ చేపట్టారు. అయితే, వీరి ఆందోళనపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించింది. ఎక్కడికక్కడ బారికేడ్లను ఏర్పాటు చేసింది. ఎంపిల ఆందోళనకు అనుమతి లేదంటూ అరెస్టుల పర్వానికి దిగింది. దీంతో పార్లమెంటు పరిసర ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా ఎంపిలు చేసిన నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని, ఓట్ల చోరీ ఆపాలని ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని ఒకరికి ఒక ఓటు మాత్రమే ఉండాలని ఎంపిలు నినదించారు. అరెస్టుల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో ఇద్దరు ఎంపిలు స్పృహ తప్పారు. దీంతో పోలీసుల తీరుపై రాహుల్ గాంధీతో పాటు పలువురు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

బారికేడ్ల వద్ద నినాదాలు చేస్తున్న సిపిఎం ఎంపిలు సదాశివన్, రహీమ్ తదితరులు

సరుకు రవాణా కోసం లాజిస్టిక్ కార్పొరేషన్

మౌలిక సదుపాయాల సమీక్షలో సిఎం ఆదేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంతోపాటు పొరుగు రాష్ట్రాలకు సరుకు రవాణా నిర్వహించే లక్ష్యంతో లాజిస్టిక్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు వెలగపూడి సచివాలయంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాలపై సమీక్ష నిర్వహించారు. ఎయిర్ పోర్టులు-పోర్టుల అభివృద్ధి, ఏర్పాటు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓడరేవులు, విమానాశ్రయాలు, రహదారులు, రైళ్లు, అంతర్గత జలవారణా మార్గాల ద్వారా చేపట్టే సరుకు రవాణాను ఈ కార్పొరేషన్ ద్వారానే నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో 20 పోర్టులతో పాటు మరిన్ని ఎయిర్‌పోర్టుల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకంటున్నట్లు చెప్పారు. ప్రతిపోర్టు, ఎయిర్‌పోర్టు సమీప ప్రాంతాలను ఆర్థిక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలన్నారు. ఓడరేవులు, విమానాశ్రయాలకు అనుసంధానించేలా శాటిలైట్ టౌన్‌షిప్‌లు అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ తరహా సమీకృత అభివృద్ధి ఎక్కడెక్కడ చేయగలమో వాటిపై బ్లూప్రింట్

సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అదే సమయంలో సరుకు రవాణాపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు, రైలు, ఎయిర్, ఇన్‌ల్యాండ్ మారిటైం కార్గోలకు రాష్ట్రం కేంద్రంగా ఉండాలని సూచించారు. అన్నిటికీ కనెక్టివిటీ ఉండేలా చూడాలని పేర్కొన్నారు. ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ ఉంటే రాష్ట్రం నుండే ఎక్కువ సరుకు రవాణా ఉంటుందని వివరించారు. నేషనల్ హైవే, రైల్వేలకు నిధుల కొరత లేదని, ప్రణాళికలు సిద్ధం చేసి పంపితే ఇచ్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని వివరించారు. కేంద్రం అమలు చేస్తున్న షిప్ బిల్డింగ్ క్లస్టర్ స్కీం పాలసీకి అనుగుణంగా మారిటైం పాలసీలో మార్పులు తీసుకు రావాలని వివరించారు.

అవేర్ 2.0 ప్రారంభించిన సిఎం

అవేర్ డ్యాష్ బోర్డు ద్వారా ప్రస్తుతం వివిధ రిజర్వాయర్లలో నీటి లభ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సోమవారం నేరుగా పరిశీలించారు. సోమవారం సచివాలయంలోని ఆర్‌టిజిఎస్‌ను సందర్శించారు. అక్కడే అవేర్ 2.0ను ప్రారంభించారు. అనంతరం సమీక్ష నిర్వహించారు. రిజర్వాయర్లతో పాటు వివిధ ప్రాంతాల్లో వాహనాల ట్రాఫిక్ రద్దీని రియల్‌టైం స్క్రీన్‌పై పరిశీలించారు. ముఖ్యంగా వ్యాధులు ప్రబలే ప్రాంతాలను గుర్తించాలని, డ్రోన్ల వాడకం ద్వారా రౌడీషీటర్లకు వణుకు పుట్టించాలని అన్నారు. టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉక్కుపాదంలో అణచివేయాలని తెలిపారు. ఎఐ ద్వారా విండ్ క్వాలిటీని మానిటర్ చేయాలని సూచించరాఉ. అధికవర్షపాతం ఉండే ప్రాంతాల్లో ముందుగానే అంచనా వేసి అధికారులను అప్రమత్తం చేయాలని, దీనికోసం అవేర్‌ను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.

రాష్ట్రానికి అల్పపీడన హెచ్చరిక

- నేడు, రేపు వర్షాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉత్తర కోస్తాంధ్ర మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్‌జైన్ తెలిపారు. ఆవర్తనం ప్రభావంతో మంగళవారం రాష్ట్రంలోని పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు శిథిలావస్థలోని భవనాలు, చెట్ల కింద, పెద్దపెద్ద భవనాలు, భారీ హోర్డింగుల కింద ఉండరాదని ఆయన సూచించారు. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 13 నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడేందుకు అవకాశం ఉందని తెలిపారు. దీని ప్రభావంతో పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. సహాయక చర్యల కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101ను సంప్రదించాలని కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ముందస్తు జాగ్రత్త చర్యలకు ఆదేశం

వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోవడంతోపాటు ఎక్కువ నష్టం జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లాల కలెక్టర్లు, విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులను హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. వర్షాలపై ఆమె జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రమాద హాట్ స్పాట్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాజా పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదించాలన్నారు.

ఎపి డిఎస్‌సి

డిఎస్‌సి ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 16,347 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి నిర్వహించిన మెగా డిఎస్‌సి-2025 ఫలితాలు విడుదలయ్యాయి. అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించి సవరించిన తుది కీ ఆధారంగా నార్మలైజేషన్ ప్రక్రియ ద్వారా తుది ఫలితాలను విడుదల చేశామని డిఎస్‌సి కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తుది ఫలితాలను, స్కోర్ కార్డులను పొందవచ్చని వెల్లడించారు. టెట్ వివరాలకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలుంటే అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్ pdsc.apcfss.inలో తమ హాల్ టికెట్ నెంబర్ నమోదు చేసి తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈ అవకాశం ఈ నెల 13 వరకు మాత్రమే ఉంటుందని వెల్లడించారు.

తీవ్ర సంక్షోభంలో రొయ్యల రైతులు

- కొనుగోళ్లను నిలిపివేసిన ఎగుమతిదారులు
- అమెరికా అధిక టారిఫ్‌ల ప్రభావం
- 40 లక్షల మంది జీవనోపాధికి దెబ్బ

ప్రజాశక్తి - బిజినెస్ డెస్క్

రాష్ట్రంలోని రొయ్యల రైతులు సంక్షోభంలోకి నెట్టబడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు ఆంధ్రప్రదేశ్‌లోని రొయ్యల రైతులకు శరాఘాతంగా మారాయి. ఇప్పటికే ఎక్కువగా ఉన్న 25 శాతం టారిఫ్‌లకు తోడు ట్రంప్ మళ్లీ ప్రకటించిన మరో 25 శాతం సుంకాలకు అదనంగా 5.76 శాతం కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ, 3.96 శాతం యాంటీ డంపింగ్ డ్యూటీలతో మొత్తం సుంకం 59.72 శాతానికి ఎగిసింది. ఇది రాష్ట్రంలోని రొయ్యల పరిశ్రమపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపనుంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 6.5 లక్షల అక్వా రైతులు ఉన్నారు. దాదాపు 30-40 లక్షల మంది ఈ పరిశ్రమపై ఆధారపడి బ్రతుకుతున్నారు. దేశం మొత్తంలో 241 అక్వా ఎగుమతిదారులుంటే.. అందులో 171 మంది ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నారు. భారత రొయ్యల ఎగుమతిలో రాష్ట్రం 60 శాతం వాటాను కలిగి ఉంది. అమెరికా టారిఫ్‌లు తగ్గకపోతే పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రాసెసింగ్ యూనిట్ల మూత..!

భారత్ నుంచి 2024-25లో 7.38 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.65వేల కోట్లు) విలువ చేసే 17.8 లక్షల మెట్రిక్ టన్నుల సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు జరిగాయి. ఇందులో రొయ్యలు 92 శాతం వాటాను కలిగి ఉన్నాయి. వీటిలో అత్యధికంగా ఒక్క అమెరికాకే 40 శాతం కంటే ఎక్కువ ఎగుమతులు జరుగుతున్నాయి. ట్రంప్ తాజా సుంకాలతో ఆంధ్రప్రదేశ్ రొయ్యల ఎగుమతులు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని సీఫుడ్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రీజియన్ సెక్రటరీ డి దిలీప్ ఆందోళన వ్యక్తం చేశారు. "అక్వా చెరువులు, హాచరీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, ఐస్ ఫ్యాక్టరీలు మూతపడే ప్రమాదం ఉంది." అని దిలీప్ తెలిపారు. "అమెరికా ప్రీమియం మార్కెట్, సూపర్ స్టోర్లలో 40 శాతం ఆంధ్రప్రదేశ్ రొయ్యలే ఉంటాయి. ఇకపై ఈక్వెడార్ నుంచి వచ్చే తీవ్ర పోటీ కూడా భారత రొయ్యల మార్కెట్‌ను దెబ్బతీయనుంది. ఈక్వెడార్ రొయ్యలపై ట్రంప్ 15 శాతం టారిఫ్‌లను విధించారు. పైగా ఆ దేశం అమెరికాకు దగ్గరగా ఉండటం వల్ల ధరల పరంగా భారీ ప్రయోజనం ఉంటుంది. దీంతో భారత రొయ్యలు యుఎస్ మార్కెట్‌లో పోటీ పడటం కష్టం కానుంది.' అని దిలీప్ అన్నారు.

ఇతర వాటికి మారాల్సి రావొచ్చు

ఈ స్థాయి సుంకాలు అమలైతే, రొయ్యల రైతులు తమ వ్యాపారాలను మూసివేసుకోవడమో లేదా ఇతర సాగుకు మారాల్సి వస్తుందని ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ శాఖ జాయింట్ డైరెక్టర్ (ఆక్వాకల్చర్) ఎస్ లాల్ మొహమ్మద్ పేర్కొన్నారు. "పెద్ద రొయ్యలు అంటే 30-కౌంట్ లేదా 40-కౌంట్ కలిగినవి 90 శాతం అమెరికాకు ఎగుమతి అవుతాయి. వీటి కిలో ధర రూ.350-400గా ఉంటుంది. అధిక సుంకాల కారణంగా ఎగుమతిదారులు వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపరు. దీంతో రైతులు తక్కువ ధరలకు అంటే కిలోకు రూ.220-230కు విక్రయించే 100-కౌంట్ చిన్న రొయ్యల సాగుకు మారే అవకాశం ఉంది." అని మొహమ్మద్ తెలిపారు.

ఇక భారత రొయ్యలు కొనరు

'రొయ్యల ఎగుమతిదారులు ఇప్పటికే 5-6 శాతం లాభాలతో పని చేస్తున్నారు. తాజా సుంకాల పెరుగుదలతో అమెరికాలో ఉత్పత్తుల ధర బాగా పెరగడంతో అక్కడ ఎవరూ భారత రొయ్యలను కొనరు. ప్రస్తుతం అన్ని కార్యకలాపాలు స్తంభిం చాయి. 100 కౌంట్ చిన్న రొయ్యలకు కిలోకు రూ.260 కూడా చెల్లించడానికి ఎగుమతిదారులు సిద్ధంగా లేరు." అని భీమవరంలోని ప్రమాద మెరైన్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ యజమాని ప్రసాదరావు అన్నారు.

స్మార్ట్‌మీటర్లు బిగించొద్దు

- విద్యుత్ కార్యాలయాల వద్ద వామపక్ష, ప్రజాసంఘాల నిరసనలు

2

యూరియా కొరత

- పిఎసిఎస్‌ల వద్ద రైతుల ఆందోళన

3

ప్రాణాలు కోల్పోయిన ఆల్ జజీరా జర్నలిస్టులు అనాస్ అల్ షరీఫ్ తదితరులు

గాజాలో ఐదుగురు జర్నలిస్టుల హత్య

- ఇజ్రాయిల్ ఘాతుకం

టెల్ అవీవ్ : గాజాలో ఇజ్రాయిల్ మారణహోమాన్ని ప్రపంచానికి తెలుపుతున్న జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని నెతన్యాహు సైన్యం ఆదివారం రాత్రి కాల్పులకు తెగబడింది. గాజాలోని అల్ షీఫా హాస్పటల్ ప్రదాన ద్వారం వెలుపల ఉన్న టెంట్‌పై జరిపిన కాల్పుల్లో ఐదుగురు ఆల్ జజీరా జర్నలిస్టులు అనాస్ అల్ షరీఫ్ (ప్రముఖ రిపోర్టర్), మహ్మద్ క్రిఖే (కరస్పాండెంట్), ఇబ్రహిం జహెర్ (కెమెరామెన్), మహ్మద్ నౌఫాల్ (కెమెరామెన్), మొమెన్ అలీవా (అసిస్టెంట్) మరణించారు. వీరితోపాటు ఫ్రిలాన్స్ జర్నలిస్ట్ మహ్మద్ అల్ ఖల్దితో పాటు మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారని విత్‌ఔట్ బోర్డర్స్ సంస్థ తెలిపింది. ఇజ్రాయిల్ ఈ దాడిని అధికారికంగా అంగీకరించింది. దాడిలో మరణించిన అన్సాల్ షరీఫ్‌కు హమాస్‌తో సంబంధముందని, ఉగ్రవాదని ఆరోపించింది. ఆల్ జజీరా యాజమాన్యం ఈ హత్యాకాండని ఖండించింది. ఇది గొంతు నొక్కే ప్రయత్నం, మీడియా స్వేచ్ఛపై ప్రణాళికాబద్ధమైన దాడి అని విమర్శించింది. 22 నెలలుగా గాజాలో జరుగుతున్న ఊచకోతను తమ జర్నలిస్టులు వెలుగులోకి తీసుకువస్తున్నారని. అక్టోబర్ 2023 నుండి ఇప్పటివరకు 269 మంది జర్నలిస్టులు మరణించారని, ఇందులో ఎక్కువమంది పాలస్తీనియన్లే అని పేర్కొంది.

మహిళా కండక్టర్లకు బాడీవోర్న్ కెమెరాలు

- 'స్త్రీశక్తి' పేరుతో 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం
- రద్దీని బట్టి బస్సులు కొనుగోలు
- జిఓ ఎంఎస్ 27 విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసి మహిళా కండక్టర్ల రక్షణకు బాడీవోర్న్ కెమెరాలను ప్రభుత్వం అందించనుంది. స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను సోమవారం జిఓ ఎంఎస్ నెంబరు 27ను విడుదల చేసింది. మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి 'స్త్రీశక్తి' అనే పేరును ఖరారు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. బస్సుల్లో రద్దీ పెరగనున్న నేపథ్యంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. రాష్ట్రంలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఐడెంటిటీ ప్రూఫ్‌తో ఐదు రకాల బస్సుల్లో (పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్) ఉచితంగా ప్రయాణించవచ్చని మార్గదర్శకాల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. సప్తగిరి ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ, స్టార్ లైనర్లు, అన్ని రకాల ఎసి బస్సులు, నాన్‌స్టాప్ సర్వీసులు, అంతర్రాష్ట్ర సర్వీసులు, కాంట్రాక్టు క్యారేజ్ సర్వీసులు, చార్టెడ్ సర్వీసులు, ప్యాకేజీ టూర్ బస్సులకు ఈ పథకం వర్తించదని పేర్కొంది. ఈ పథకం ప్రస్తుతం ఉన్న బస్సులతోనే ప్రారంభమవుతుందని, ప్రయాణికుల సంఖ్య, రద్దీని బట్టి రాబోయే రోజుల్లో అదనపు బస్సులు కొనుగోలు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బస్టాండుల్లో ప్రయాణికుల కోసం ఫ్యాన్లు, కుర్చీలు, మంచినీటి వసతి, మెరుగైన టాయిలెట్ వసతి కల్పించాలంది. ఉచిత బస్సు ప్రయాణానికి ఇచ్చే జీరో టిక్కెట్ సొమ్మును ఎపిఎస్‌ఆర్‌టిసికి ప్రభుత్వం తిరిగి చెల్లించనుంది. ఈ పథకాన్ని మంత్రివర్గ నిర్ణయాన్ని బట్టి విద్యుత్తు బస్సుల్లో కూడా భవిష్యత్తులో వర్తింపజేసేందుకు ప్రయత్నించనున్నట్లు జిఓలో పేర్కొంది.

కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలి

ఇంటర్మీడియట్ బోర్డు వద్ద ధర్నాలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి

2

వీఆర్‌ఎలకు నైట్ డ్యూటీలు రద్దు చేయాలి

- సిసిఎల్‌ఎకు వీఆర్‌ఎల సంఘం వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గతేడాది కాలంగా వీఆర్‌ఎలకు నిబంధనలకు విరుద్ధంగా విధించిన నైట్ డ్యూటీలు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని వీఆర్‌ఎల సంఘం డిమాండ్ చేసింది. వీఆర్‌ఎల సమస్యలు పరిష్కరించాలంటూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ బందగీ సాహెబ్, కె ఉమామహేశ్వరరావు, గుంటూరు జిల్లా నాయకులు బి సాంబశివరావు కోరారు. ఈ మేరకు సిసిఎల్‌ఎ జయలక్ష్మిని సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణలో అమలవుతున్న విధంగా పేస్కేల్ జీతాలు చెల్లించి వీఆర్‌ఎ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న వీఆర్‌ఓ, అటెండర్, వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్ ఖాళీల పోస్టులు భర్తీలో వీఆర్‌ఎలకు 70 శాతం పోస్టులు కేటాయించాలన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్‌ఎ మాట్లాడుతూ.. తమ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. వీఆర్‌ఓ ప్రమోషన్లపై జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. 70 శాతం ప్రమోషన్లు ప్రభుత్వ పరిధిలో నిర్ణయం తీసుకోవాల్సిన విషయాలను వీటికి సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని ఆమె హామీనిచ్చినట్లు కె ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

ఈ ఏడాది నుంచే నంది అవార్డులు

- సినీ నిర్మాతలతో మంత్రి దుర్గేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సినిమా నంది అవార్డులను ఈ ఏడాది నుంచి తప్పకుండా ఇస్తామని పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్.. సినీ నిర్మాతలకు హామీ ఇచ్చారు. పలువురు నిర్మాతలు మంత్రి దుర్గేష్‌ను సచివాలయంలో సోమవారం కలిసి, మంత్రికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, త్వరలోనే సమగ్రమైన నూతన ఫిల్మ్ పాలసీని తెస్తామని చెప్పారు. నంది అవార్డుల ఎంపిక ఇరు రాష్ట్రాలు కలిసి చేయాలా? విడివిడిగా చేయాలనే అంశంపై నిర్మాతలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారన్నారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్లు వంటి మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ముందుకొస్తే ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. మంత్రిని కలిసిన వారిలో బివిఎస్‌ఎన్ ప్రసాద్, టిజి విశ్వప్రసాద్, నాగవంశీ, డివివి దానయ్య, బన్నీ వాసు, రవిశంకర్ యలమంచిలి తదితరులు ఉన్నారు.

అడుగడుగునా అరాచకం

- పులివెందుల ఎన్నికలపై వైసిపి ఫిర్యాదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో అధికార టిడిపి అడుగడుగునా అరాచకానికి పాల్పడుతోందని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని వైసిపి నేతలు పేర్కొన్నారు. పులివెందుల ఎన్నికలపై వైసిపి నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మొండితోక అరుణ్‌కుమార్, కల్పలతారెడ్డి, పేర్ని నాని, వెలంపల్లి శ్రీనివాసరావు, జోగి రమేష్, మల్లాది విష్ణు తదితరులు రాష్ట్ర ఎన్నికల అధికారికి సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడుతూ.. దేశంలో మరెక్కడా లేని విధంగా కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని దిగజార్చిందని పేర్కొన్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా కూటమి నేతలు డబ్బు వెదజల్లుతున్నారని తెలిపారు. వైసిపి నేతలపై కేసులు పెడుతున్నారని, దాడులు చేస్తున్నారని, ఓటర్ల నుండి స్లిప్పులు లాగేసుకుంటున్నారని తెలిపారు. మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పోలీసులు, టిడిపి గూండాలను అడ్డం పెట్టుకుని చంద్రబాబు రాజకీయం చేస్తున్నారని అన్నారు. అభివృద్ధికి కేరాఫ్‌గా ఉండే పులివెందుల ప్రాంతాన్ని కక్షలకు అడ్డాగా మార్చారన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగితే టిడిపి గెలవడం అసంభవమని పేర్కొన్నారు. ఆ భయంతోనే అడుగడుగునా చంద్రబాబు కుతంత్రాలు పన్నుతున్నారని ఆరోపించారు.

కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలి

ఇంటర్మీడియట్ బోర్డు వద్ద ధర్నాలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని జూనియర్ కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయం వద్ద కాంట్రాక్టు లెక్చరర్లు సోమవారం ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని పెద్దయెత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నాలో పాల్గొన్న గోపిమూర్తి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ జిఓ 114ను విడుదల చేసిందని తెలిపారు. ఎన్నికల కోడ్ కారణంగా చివరి దశలో కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయలేదని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ ప్రక్రియను వెంటనే పున:ప్రారంభించాలని కోరారు. అసోసియేషన్ నాయకులు మాణిక్యం, బిజె గాంధీ, రత్నకుమారి మాట్లాడుతూ గత ప్రభుత్వం చిట్టచివరి దశలో రెగ్యులరైజ్ ప్రక్రియను ప్రారంభించి ఎన్నికల కోడ్ వచ్చే వరకు తాత్సారం చేసి తమ గొంతు కోసిందని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తమకు న్యాయం చేస్తానని ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. 2024 మే, 2025 పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని, లేదంటే భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. అనంతరం ఇంటర్మీడియట్ బోర్డు జాయింట్ డైరెక్టర్ తాతారావును గోపిమూర్తితోపాటు నాయకులు కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. తమ పరిధిలో ఉన్న అంశాలను పరిష్కరిస్తామని, మిగిలిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తాతారావు వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఉమా, లత, దయాకర్, కాశీరత్నం, జాన్‌బాబు, శ్యామ్‌కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లు

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

విద్యార్థి, యువజన నాయకులపై లాఠీ-ఛార్జీని నిరసిస్తూ ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు ఆర్‌ఎన్‌ఆర్ కళాశాల విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని, విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఆందోళన చేస్తున్న విద్యార్థి, యువజన సంఘం నాయకులపై పోలీసులు లాఠీఛార్జీ చేయడాన్ని నిరసిస్తూ ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ తదితర ప్రజాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని విఆర్‌సి క్రీడా మైదానం నుంచి కలెక్టరేట్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా అధ్యక్ష, కార్యదర్శులు శివకుమారి, మస్తాన్ బీ మాట్లాడుతూ... ఇంటర్ విద్యార్థి మృతిపై న్యాయవిచారణ చేపట్టాలని, కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యువజన సంఘాల నాయకులపై లాఠీఛార్జీ చేసిన సిఐను తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ అధ్యక్ష, కార్యదర్శులు తోడేటి.విక్రమ్, వెన్ను.నరేంద్ర, డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పి నరసింహ, ఎం.వి.రమణ, ఐద్వా నాయకులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని ఆందోళనలు

- విద్యుత్ పోరాట వేదిక పిలుపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

స్మార్ట్ మీటర్లు వద్దు, ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని కోరుతూ భవిష్యత్తు ఆందోళనలకు విద్యుత్ పోరాట వేదిక పిలుపునిచ్చింది. విద్యుత్ పోరాట వేదికలోని వివిధ కార్మిక, రైతు, వ్యవసాయ, కార్మిక, మహిళ, విద్యార్థి, యువజన, సామాజిక ప్రజా సంఘాల రాష్ట్ర నాయకత్వం విజయవాడలో సోమవారం సమావేశమయ్యాయి.

సమావేశ నిర్ణయాలను వేదిక తరపున సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎవి నాగేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఈ నెల 5న విద్యుత్ సబ్‌స్టేషన్ల ఎదుట నిర్వహించిన నిరసనలలో పాల్గొన్నవారికి వేదిక అభినందనలు తెలిపింది. స్మార్ట్ మీటర్లు, విద్యుత్ భారాలపై సెప్టెంబరు 15వ తేదీలోపు జిల్లాల్లో సదస్సులు నిర్వహించాలని కోరింది. భారాలపై పబ్లిక్ హియరింగ్ నిర్వహించాలని పేర్కొంది. జిల్లా, పట్టణ కేంద్రాల్లో బ్యాలెట్ నిర్వహించి సంతకాలు సేకరించాలని కోరింది. ఈ నెల 28న నిర్వహించే విద్యుత్ అమర వీరుల దీక్షను పెద్దయెత్తున నిర్వహించాలని పిలుపునిచ్చింది. ఆలిండియా కమిటీల పిలుపు మేరకు ట్రంప్ విధించిన టారీఫ్‌లను వ్యతిరేకిస్తూ ఈ నెల 13న పెద్దయెత్తున రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని ఐక్యవేదిక కోరింది.

స్మార్ట్‌మీటర్లు బిగించొద్దు

- విద్యుత్ కార్యాలయాల వద్ద వామపక్ష, ప్రజాసంఘాల నిరసనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

'స్మార్ట్‌మీటర్ల పేరుతో అదాని చేస్తున్న ప్రజాదోపిడీని అడ్డుకోవాలి' అంటూ సిపిఎం, సిపిఐ, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం నాడు నిరసనలు కొనసాగాయి. వారి నినాదాలతో విద్యుత్ కార్యాలయాలు దద్దరిల్లాయి. తిరుపతి జిల్లా ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేందుకే దేశంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం తపన పడుతున్నాయన్నారు. స్మార్ట్ మీటర్లను బిగించడం అంటే ప్రజలను నిలువుదోపిడీ చేయడమేనన్నారు. ఇప్పటికే ట్రూఅప్ ఛార్జీల పేరుతో విద్యుత్ యాజమాన్యాలు దోచుకుంటున్నాయని, తాజాగా స్మార్ట్ మీటర్ల వ్యవహారాన్ని అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఎస్‌పిడిసిఎల్ సిఎండి ఆఫీసులో సగం అదాని ఆఫీసుగా మార్చారని విమర్శించారు. ఇఆర్‌సి సైతం అదాని, షిరిడీసాయి కంపెనీలకు లొంగిపోయేలా వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు.

తిరుపతి జిల్లా నాగలాపురం, బిఎన్‌కండ్రిగ, రేణిగుంట, గూడూరు, పుత్తూరు, శ్రీకాళహస్తి, చంద్రగిరి, కెవిబిపురం, ఏర్పేడు, వెంకటగిరి మండలాల్లో విద్యుత్ కార్యాలయాల ఎదుట నిరసన తెలిపారు.

నెల్లూరులోని మహాత్మా గాంధీ నగర్‌లో సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల వల్ల బిల్లు చెల్లించడానికి గడువు లేకుండా పోతుందని, దీని వల్ల వినియోగదారులపై పెనాల్టీ భారం పడుతుందని అన్నారు. ఇప్పటికైనా ఈ స్మార్ట్‌మీటర్లపై ప్రభుత్వం పునరాలోచన చేయాలన్నారు.

లేదంటే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం సబ్ స్టేషన్‌లో విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

నెల్లూరులోని మహాత్మాగాంధీ నగర్‌లోని సబ్‌స్టేషన్ ఎదుట నిర్వహిస్తున్న ధర్నా

ఆర్థికశాఖ తీరుపై బాబు అసంతృప్తి ?

- మంత్రి పయ్యావుల వద్ద ప్రస్తావన!

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

బిల్లుల చెల్లింపులో రాష్ట్ర ఆర్థికశాఖ వ్యవహరిస్తున్న తీరుపై స్వయంగా ముఖ్యమంత్రే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడిచిపెట్టి, 2019-24 మధ్య కాలంలో జరిగిన పనులకు హడావుడిగా బిల్లుల చెల్లించడానికి సిఎం తప్పుపడుతున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని ఆయన స్వయంగా ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వద్ద కూడా ప్రస్తావించినట్లు సమాచారం. 2014 నుంచి 2019 వరకు జరిగిన పనులకు చెల్లించాల్సిన బిల్లులను 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నిలిపివేసినట్లు ఆరోపణలు ఉన్న సంగతి తెలిసిందే. దీనిపై అప్పటి కాంట్రాక్టర్లు కూడా స్వయంగా చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లారు. ఇప్పుడు మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఇక తమ కష్టాలు తీరినట్టేనని పాత కాంట్రాక్టర్లు భావిస్తుండగా, వారి ఆశలకు మళ్లీ ఆర్థికశాఖ గండి కొడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పుడు కూడా తమ బిల్లులు ఆమోదం పొందడం లేదని, ఇంకా 2019-24 మధ్య కాలంలో జరిగిన పనులకే చెల్లింపులు జరుగుతున్నాయని కాంట్రాక్టర్లు వాపోతున్నారు. పనులు చేసిన వారిలో ఎక్కువ మంది తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, వారికి సమీప బంధువులు, స్నేహితులే ఉండడంతో వారంతా మళ్లీ చంద్రబాబు వద్ద పంచాయితీ పెట్టినట్లు తెలిసింది. ఇదే సమయంలో జగన్మోహన్‌రెడ్డి హయాంలో విశాఖలో నిర్మాణమైన రిషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు చెల్లిస్తుండడం ఏమిటన్న ప్రశ్నలు కూడా పాత కాంట్రాక్టర్ల నుంచి వస్తున్నాయి. అలాగే గత ముఖ్యమంత్రి తన పర్యటనల సందర్భంగా వేలాది చెట్లను కొట్టివేసిన పనులకు కూడా చెల్లింపులు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో కూడా చంద్రబాబు మాట్లాడినట్లు సమాచారం. అధికారులు వ్యవహరిస్తున్న విధానాలను పట్టించుకోవాలని, ఇష్టానురాజ్యంగా బిల్లుల చెల్లింపులు చేస్తే ఎలా అంటూ నేరుగానే అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ప్రచారం జరుగుతోంది.

ఎన్నికల నియమావళి ప్రకారమే పోలింగ్ బూత్‌లు : హోంమంత్రి అనిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి ఉప ఎన్నికలకు సంబంధించి పోలింగ్ బూత్‌ల ఏర్పాటు.. ఎన్నికల సంఘం నియమావళి ప్రకారమే జరిగిందని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సచివాయంలో సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు. పోలింగ్ బూత్‌ల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఎటువంటి ప్రమేయం లేదన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి ఉప ఎన్నికలకు సంబంధించి బూత్‌ల ఏర్పాటుపై అభ్యంతరాలుంటే తెలపాలని నోటిఫికేషన్లు వరుసగా గత నెల 17, 19 తేదీల్లో జారీ చేశామన్నారు. ఈ విషయంలో ఏ రాజకీయ పార్టీ ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడంతో ప్రతిపాదిత బూత్‌లను ఎన్నికల సంఘం ఖరారు చేసినట్లు తెలిపారు. ఈ అంశాన్ని రాజకీయం చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లేలా పలువురు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పులివెందులలో ఎన్నికలనేవి ఎప్పుడూ ఏకగ్రీవమేనని, ఈసారి అక్కడ 11 నామినేషన్లు దాఖలయ్యాయన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిపేందుకు రెవెన్యూ, పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు.

బాలోత్సవ భవన్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజారోగ్యవేదిక నాయకులు

24న జాతీయ స్థాయి ఆరోగ్య సదస్సు

- ప్రజారోగ్యవేదిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'వైద్యరంగం ప్రైవేటీకరణ-ప్రభావాలు-పరిష్కారాలు' అనే అంశంపై ఈ నెల 24న విజయవాడ బందరు రోడ్డులోని ఎంబివికెలో జాతీయ స్థాయి ఆరోగ్య సదస్సు నిర్వహించనున్నట్లు ప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవి రమణయ్య, టి కామేశ్వరరావు పేర్కొన్నారు. సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం బాలోత్సవ భవన్‌లో పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజారోగ్యం ప్రైవేటీకరణ అంశంపై లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాఫికల్ మెడిసిన్, ఐసిఇహెచ్‌లో బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రొఫెసరు జివిఎస్ మూర్తి, కేన్సర్ల తీవ్రత-నివారణ అంశంపై హైదరాబాద్‌లోని ఎంఎన్‌జె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ప్రొఫెసరు రఘునాథరావు, హైదరాబాద్ సెయింట్ థెరిసా హాస్పిటల్, ఎఎస్‌విఐఎన్‌ఎస్ హాస్పిటల్ నుంచి డి లీల హాజరవుతారని తెలిపారు. వైద్యరంగంలో ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణల వల్ల ఈ రంగం తీవ్రంగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యాన 10 మెడికల్ కళాశాలలను ప్రైవేటు వారి చేతిలో పెట్టడం, ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) నమూనాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆందోళనను రేకెత్తిస్తోందన్నారు. గవర్నమెంటు మెడికల్ కళాశాలల్లో సెల్ఫ్‌ఫైనాన్స్ పేరుతో 107, 108 జిఓలను తెచ్చి సగం సీట్లను అమ్ముకుంటున్నారని, ఈ పద్ధతిలో రిజర్వేషన్లు సగం తగ్గిపోతాయని రమణయ్య, కామేశ్వరరావు తెలిపారు. ఫలితంగా అణగారిన వర్గాలు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వర్గాల విద్యార్థులు డాక్టర్లు అయ్యే అవకాశం బాగా తగ్గిపోతుందన్నారు. ఏడాదికి రూ.15 వేలు చెల్లించాల్సిన ఫీజు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో రూ.20 లక్షలు చెల్లించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రజారోగ్యవేదిక డిమాండ్ చేస్తోందన్నారు. ఇప్పటికే ఫిబ్రవరి 23న బలమైన ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించామని, పలు నగరాల్లో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు సెమినార్లు నిర్వహించామన్నారు. 24న విజయవాడలో జరిగే జాతీయ సదస్సుకు నగరంలోని డాక్టర్లు, మేథావులు, ప్రజలు, విద్యార్థులు, ప్రజా సంఘాలు, వివిధ రంగాల్లోని నిష్ణాతులు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని ప్రజారోగ్య వేదిక నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్యవేదిక గౌరవాధ్యక్షులు కెవిఎస్ సాయి ప్రసాద్, ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి విజయ్‌ప్రకాశ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ గోపిమూర్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ, పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి కోరారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజును సోమవారం కలిసి వినతిపత్రం అందించారు. ఫార్మటివ్, సమ్మెటివ్ పరీక్షలను పాత పద్ధతిలోనే నిర్వహించి మార్కులను ఆన్‌లైన్ వరకే పరిమితం చేయాలన్నారు. బుక్స్‌లో పరీక్షలు రాయడం, ఒఎంఆర్ షీట్స్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం కష్టమని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాల నిర్వహణకు ఉన్నత పాఠశాలల్లో నాన్ టీచింగ్, కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల ఆన్‌లైన్ కోసం క్లస్టర్ వారీ ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలని కోరారు. డిఎస్‌సి కంటే ముందు అంతర్ జిల్లా బదిలీలు, పండిట్, పిఇటి పోస్టులకు ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరారు. అంధ ఉపాధ్యాయులకు హాజరు మినహాయింపు ఇవ్వాలని కోరారు. గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయు లకు ఉద్యోగోన్నతులు చేపట్టాలని ఆ శాఖ జాయింట్ సెక్రటరీకి వినతిపత్రం అందించారు. డిగ్రీ కళాశాల లెక్చరర్లకు బదిలీలు చేపట్టాలని కళాశాల విద్య అడిషనల్ డైరెక్టర్ సిహెచ్ రాజును కలిసి కోరారు.

ర్యాగింగు ఉండకూడదు : మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైద్య కళాశాలల్లో ర్యాగింగు ఉండకూడదని ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ అధికారులను వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. జాతీయ వైద్య కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మంగళవారం నుంచి ఈ నెల 18 వరకు యాంటీ ర్యాగింగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నినాదాలు, వ్యాసరచన పోటీలు, ఫొటోగ్రఫీ పోటీలు, పోస్టర్ల తయారీ, నాటకాలను యాంటీ ర్యాగింగు ఇతివృత్తంతో నిర్వహించాలని సూచించారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేయాలని తెలిపారు. సహచరులతో అమానుషంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలకు వెనుకాడబోమని పేర్కొన్నారు.

వర్షాలతో అతలాకుతలం

- 'అనంత'లో ఒకరు మృతి
- శ్రీసత్యసాయి జిల్లాలో కొట్టుకుపోయిన వంతెన

ప్రజాశక్తి- యంత్రాంగం

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమవారం కూడా వర్షాలు పడ్డాయి. మురుగు కాలువలు, వాగులు, వంకలు, గెడ్డలు పొంగి ప్రవహించాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అనంతపురం జిల్లా ధర్మవరంలో భారీ వర్షానికి శ్రీదేవి టాకీస్ వద్దగల మురుగు కాలువలు వర్షం నీటితో పొంగిపొర్లాయి. ఈ సమయంలో ఆదివారం రాత్రి అటుగా వెళ్తున్న చేనేత కార్మికుడు నాగరాజు (60) ప్రమాదవశాత్తు మురుగు కాలువలో పడి మృతి చెందారు. సోమవారం ఉదయం కాలువలు శుభ్రం చేసేందుకు వెళ్లిన పారిశుధ్య కార్మికులు కాలువలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు, మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విషయం వెలుగులోకి వచ్చింది. శ్రీసత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం మద్దిలేరు వాగు వరద ఉధృతికి గంగిరెడ్డిపల్లి-కొడవండ్లపల్లి గ్రామాల మధ్యగల వంతెన కొట్టుకుపోయింది. దీంతో, పది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి. రొద్దం మండలం రొద్దకంపల్లిలో రైతు రామాంజికి చెందిన మొక్కజొన్న పంటలోకి నీరు చేరింది.

నంద్యాల, కర్నూలు జిల్లాల్లో భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లాయి. నంద్యాల జిల్లా మిడుతూరు మండలం జలకనూరు సుంకేసుల కాజీపేట గ్రామాల మధ్యగల మద్దిగుండం చెరువుకు గండిపడి నీరు వృథాగా పోయింది. బండి ఆత్మకూరులో 94 మిల్లీమీటర్లు, కొత్తపల్లి మండలంలో 90.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కుండపోతగా కురిసిన వర్షానికి వరి, మొక్కజొన్న పంటలు నీటి మునిగాయి. ప్రధాన రహదారులు చెరువులను తలపిస్తున్నాయి.

అల్లూరి జిల్లా అరకు, డుంబ్రిగుడ, పెదబయలు, చింతపల్లి మండలాల్లో భారీ వర్షం కురిసింది. కాలువలు పొంగిపొర్లడంతో రోడ్లు జలమయమయ్యాయి. వారపు సంతకు వచ్చిన గిరిజనులు, వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఈదురుగాలులతో మోస్తరు వర్షం కురిసింది. పలుచోట్ల స్తంభాలు కూలి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. తిరుపతిలో ఏకధాటిగా మూడు గంటల పాటు వర్షం కురిసింది. యాత్రికులు ఇబ్బందులు పడ్డారు. జిల్లాలోని పలు మండలాల్లోనూ వర్షాలు పడ్డాయి. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో భారీ వర్షం పడడంతో పట్టణంలోని వీధులు మురికి కూపంగా మారి చెరువులను తలపించాయి. చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం, కడియం, రాజమహేంద్రవరం రూరల్, కొవ్వూరు, రాజానగరం, కోరుకొండ మండలంలో గంటపాటు భారీ వర్షం కురిసింది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు, రావులపాలెం, మండపేట, రామచంద్రపురం మండలాల్లో చిరుజల్లులు పడ్డాయి. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి, గొల్లప్రోలు, పిఠాపురం, సామర్లకోట, జగ్గంపేట మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉప్పాడ వద్ద సముద్రం అల్లకల్లోలంగా ఉంది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి, మాచర్ల, నరసరావుపేట, గుంటూరు జిల్లా గుంటూరు సిటీ, ప్రత్తిపాడులో భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం వల్ల వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడింది.

శ్రీసత్యసాయి జిల్లాలో గంగిరెడ్డిపల్లి-కొడవండ్లపల్లి వద్ద కొట్టుకుపోయిన వంతెన

ప్రకాశం బ్యారేజీ నుంచి 1,01,482 క్యూసెక్కుల విడుదల

కృష్ణా పరివాహక ప్రాంతంలో జలాశయాలకు మళ్లీ వరద పెరుగుతోంది. శ్రీశైలం నుంచి 1,01,577 క్యూసెక్కులు నీరు దిగువకు విడుదల చేస్తుండగా, 65,800 క్యూసెక్కుల వరకూ సాగర్ జలాశయానికి వచ్చి చేరుతోంది. నాగార్జునసాగర్ నుంచి 77,132 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ జలాశయం గరిష్ట నీటిమట్టం 590 అడుగులు కాగా, సోమవారం రాత్రి ఎనిమిది గంటలకు 589.4 అడుగులకు చేరింది. గరిష్ట నీటి నిల్వ 312 టిఎంసిలు కాగా, ప్రస్తుతం 310 టిఎంసిల నీటి నిల్వ ఉంది. పులిచింతల జలాశయానికీ వరద ప్రవాహం వస్తోంది. ఎగువ నుంచి 61,550 క్యూసెక్కుల నీరు వస్తుండగా, 44,849 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం పెరిగింది. ఈ బ్యారేజీకి 1,01,482 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.

విశాఖలో ఆటోలతో ర్యాలీ నిర్వహిస్తున్న డ్రైవర్లు

ప్రత్యామ్నాయం కల్పించండి

- కలెక్టరేట్ల వద్ద ఆటో కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - యంత్రాంగం

ఈ నెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ నేపథ్యంలో తమకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పలు జిల్లాల్లో కలెక్టరేట్ల వద్ద ఆటో, క్యాబ్ కార్మికులు ఆందోళనలు చేపట్టారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

విశాఖలో రైల్వే స్టేషన్ నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు, అక్కడి నుంచి కలెక్టరేట్ వరకు ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. కేరళ మాదిరి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మోటారు కార్మికులకు నష్టం కలిగించే జిఓ 21ను రద్దు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనకాపల్లిలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. విజయనగరంలో ఎన్‌పిఆర్ భవనం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం, పాలకొండలో ర్యాలీలు నిర్వహించారు. సాలూరులో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తిరుపతి కలెక్టరేట్‌లో ప్రైవేటు టౌన్ సర్వీసు బస్సు ఓనర్లు తమ సమస్యలను అధికారులకు వివరించారు. 1960 నుంచి తిరుపతి, తిరుచానూరు, శ్రీనివాస మంగాపురం, అలిపిరి ప్రాంతాలకు టౌన్ సర్వీసులు నడుస్తున్నాయని, ఈ బస్సుల ఆధారంగా వందల కుటుంబాలు బతుకుతున్నాయన్నారు. తమకు నష్టం కలగకుండా చూడాలని కోరారు.

పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి ఉప ఎన్నికకు నేడు పోలింగ్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైఎస్‌ఆర్ కడప జిల్లాలోని పులివెందుల, అన్నమయ్య జిల్లాలోని ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానాలకు మంగళవారం ఉదయం ఏడు గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. 1,350 మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తోంది. ఒంటిమిట్టలో 15, పులివెందులలో 15 సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించింది. ప్రతి పోలింగ్ కేంద్రానికి సిఐ స్థాయి పోలీస్ అధికారితో కూడిన సుమారు 30 నుంచి 40 మంది పోలీసులను మోహరించింది. ఒంటిమిట్ట పరిధిలోని సోమశిల వెనకజలాల పరిధిలోని గ్రామాల్లో స్వల్ప ఆగాదాలు నెలకొన్న నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసింది. వెబ్‌కాస్టింగ్, సిసి కెమెరాల నిఘా పర్యవేక్షణలో ఉప ఎన్నికలను నిర్వహించడానికి అవసరమైన జాగ్రత్తలు తీసుకుంది.

'ట్రంప్ సుంకాలు - ఆక్వా రైతులపై ప్రభావం' పై నేడు రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

'అమెరికా అధ్యక్షులు ట్రంప్ సుంకాలు - ఆక్వా రైతులపై ప్రభావం' అంశంపై చర్చించేందుకు రౌండ్ టేబుల్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఎపి ఆక్వా రైతు సంఘం, రైతు సంఘం, కౌలు రైతు సంఘాల రాష్ట్ర కమిటీలు తెలిపాయి. విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఆక్వా రైతులు హాజరై జయప్రదం చేయాలని సంఘాల నాయకులు బి బలరాం, వి కృష్ణయ్య, ఎం హరిబాబు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ వాణిజ్య సుంకాలను మరో 25 శాతం పెంచడంతో రొయ్యల రైతులు సాగును వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అమెరికా సుంకాలు అన్నీ కలిపి 59.72 శాతానికి చేరాయని తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే రొయ్యల్లో 90 శాతం అమెరికాకే ఎగుమతి అవుతుండటంతో ఆక్వా రైతులు ఆందోళనలో ఉన్నట్లు పేర్కొన్నారు. గతేడాది దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే సముద్ర ఆహార ఎగుమతులు 1.78 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉండగా, ఇందులో రొయ్యల ఎగుమతులు 92 శాతం ఉంది. ఒక్క ఎపి నుంచే 60 శాతం రొయ్యల ఎగుమతి ఉందని పేర్కొన్నారు. ట్రంప్ సుంకాలను ఎదుర్కోవడంలో కేంద్ర ప్రభుత్వం ఇంకా ఏమరపాటుతో ఉందన్నారు.

ఉంగుటూరులో పిఎసిఎస్ కార్యాలయం వద్ద సొసైటీ కార్యదర్శి ఏసుబాబును నిలదీస్తున్న రైతులు.

మోపిదేవి మండలంలో యూరియా కోసం బారులు తీరిన రైతులు.

యూరియా కొరత

- పిఎసిఎస్‌ల వద్ద రైతుల ఆందోళన

ప్రజాశక్తి - (కృష్ణా జిల్లా యంత్రాంగం)

కృష్ణా జిల్లాలో యూరియా కొరత ఏర్పడింది. దీంతో, సోమవారం రైతులు పలు పిఎసిఎస్‌ల వద్ద ఆందోళనకు దిగారు. సమస్యను పరిష్కరించాలని, పూర్తి స్థాయిలో యూరియా అందించాలని నినాదాలు చేశారు. అవసరం మేరకు యూరియా సరఫరా రాకపోవడంతో రైతులకు అధికారులు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. గుడ్లవల్లేరు మండలంలోని కవుతరం పిఎసిఎస్ గోదాము వద్ద రైతులు ఆందోళనకు దిగారు. ఎకరాకు అరకట్ట యూరియా మాత్రమే అందించడంతో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పూర్తి స్థాయిలో యూరియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై పిఎసిఎస్ సిఇఒ భరత్ స్పందిస్తూ, 170 టన్నుల యూరియా రావాల్సి ఉండగా, 70 టన్నులు మాత్రమే వచ్చిందని రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. మోపిదేవి పిఎసిఎస్‌కు 400 యూరియా కట్టలు మాత్రమే వచ్చాయని తెలియడంతో తమకు అందుతుందోలేదోనని ఆందోళనతో రైతులు బారులు తీరారు. కొంతమందికి మాత్రమే అందించి కొంతమందికి అందకపోవడంతో నిరసన తెలిపారు. యూరియా కోసం ఉంగుటూరు పిఎసిఎస్ వద్ద కౌలు రైతులు ఆందోళనకు దిగారు.

ఎరువులు కావాలని సొసైటీకి వెళితే పాస్‌పుస్తకం, గుర్తింపు కార్డు కావాలని అడుగుతున్నారని, తమకు గుర్తింపు కార్డు ఇవ్వనందున ఎక్కడ నుంచి తాము తెస్తామని సొసైటీ కార్యదర్శి ఏసుబాబును వారు ప్రశ్నించారు. తమకూ యూరియా ఇవ్వాలి డిమాండ్ చేశారు. దీంతో, మండల వ్యవసాయ శాఖాధికారి జి.రమేష్ జోక్యం చేసుకొని కౌలు రైతులు, రైతుల పేర్లు నమోదు చేసుకొని మూడు రోజుల్లో వరస క్రమంలో యూరియా అందిస్తామని హామీ ఇచ్చారు. యూరియా కొరత నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులు, కౌలు రైతులు ఉంగుటూరు మండల వ్యవసాయ శాఖాధికారికి, తహసీల్దార్‌కి వినతిపత్రం అందించారు. పెడన మండలం నందిగామ, పెనుమల్లి గ్రామాల్లో యూరియా కోసం రైతులు ఆందోళన చేశారు. నాగయ్యతిప్ప, మేరకనపల్లి సొసైటీలకు ఇంతవరకు యూరియా రాకపోవడంతో అక్కడి రైతులు గగ్గోలు పెడుతున్నారు.

ఆ ఉత్తర్వులు రద్దు చేయాలి

- మంత్రి లోకేష్‌కు విద్యార్థి సంఘాల లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల విద్యాశాఖ, జూనియర్ కళాశాలల ఆవరణలోకి విద్యార్థి సంఘాల అనుమతి నిరాకరిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యార్థి సంఘాలు కోరాయి. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఆయా సంఘాల నాయకులు కె ప్రసన్నకుమార్ (ఎస్‌ఎఫ్ఐ), బందెల నాసర్‌జి (ఎఐఎస్‌ఎఫ్), ఎం వినోద్ (పిడిఎస్‌యు), ఎ సురేష్ (పిడిఎస్ఒ), ఎస్ కిరణ్‌కుమార్ (పిడిఎస్‌యు), ఇ మహేష్ (ఎఐడిఎస్ఒ) సోమవారం లేఖ రాశారు. రాజకీయ పార్టీలు విద్యాసంస్థల ఆవరణలోకి రాకూడదనే నిర్ణయం తమకు కూడా ఆమోదయోగ్యమైందని తెలిపారు. రాజకీయ పార్టీలు, ఇతర సంస్థలను విద్యార్థి సంఘాలతో పోల్చడం సరికాదని, ఇది పూర్తిగా విద్యార్థుల హక్కులను హరించినట్లే అవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాలు ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై నిత్యం పనిచేస్తూ అనేక సదస్సులు నిర్వహిస్తున్నాయని వివరించారు. విద్యార్థుల్లో పెరుగుతున్న మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేస్తున్నాయని, అటువంటి సంఘాలకు అనుమతులు నిరాకరించడం రాజ్యాంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకమని పేర్కొన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల పేరుతో, పుస్తకాలు, వివిధ రకాల పేర్లతో విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్న వాటిని తాము నిలువరిస్తున్నామని తెలిపారు. ఈ ఉత్తర్వులను అడ్డుపెట్టుకుని కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థి సంఘాలకు అనుమతులు నిరాకరిస్తున్నాయని పేర్కొన్నారు. తద్వారా విద్యా వ్యాపారాన్ని మరింతగా చేసుకోవచ్చునని తెలిపారు. ఈ ఉత్తర్వులు పరోక్షంగా విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యార్థి సంఘాలు పోరాటాలను ప్రోత్సహించడంతోపాటు అండగా ఉంటానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక నిబంధనలు విధించడం సరికాదన్నారు. పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డులు ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకునేలా కృషి చేయాలని కోరారు.

16, 17తేదీల్లో పోలవరం నిర్వాసిత గ్రామాల్లో ఎంఎ బేబీ పర్యటన

ప్రజాశక్తి - విఆర్.పురం (అల్లూరి జిల్లా)

ఈ నెల 16, 17 తేదీల్లో పోలవరం నిర్వాసిత గ్రామాల్లో సిపిఎం ప్రధాన కార్యదర్శి ఎంఎ బేబీ, ఆ పార్టీ రాజ్యసభ పక్షనేత జాన్ బ్రిట్టాస్ పర్యటించనున్నారు. వారి పర్యటనను జయప్రదం చేయాలని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం పిలుపునిచ్చారు.

అల్లూరి జిల్లా విఆర్ పురం మండలం రేఖపల్లిలో సోమవారం సిపిఎం నాయకులు మర్లపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన పార్టీ ఎఎస్ఆర్.రంపచోడవరం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ పోలవరం నిర్వాసిత గ్రామాల్లో, కాలనీల్లో సమస్యలను తెలుసుకుని, రానున్న కాలంలో పోలవరం సమస్యను జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు బేబీ, జాన్ బ్రిట్టాస్ ఈ పర్యటనకు వస్తున్నారని తెలిపారు. 16న దేవీపట్నం, 17న విఆర్ పురం, కూనవరం, ఎటపాక, చింతూరు మండలాల్లో వారు పర్యటిస్తారని వెల్లడించారు. నిర్వాసితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాల పునర్విభజనపై రేపు మంత్రివర్గ ఉపసంఘం భేటీ

- కొత్తగా 6 జిల్లాలు!

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జిల్లాల పేర్లు, సరిహద్దుల మార్పులపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఈ నెల 13న సచివాలయంలో తొలి భేటీ కానుంది. జిఓఎంలో సభ్యులుగా ఉన్న మంత్రి అనగానితో పాటు నారాయణ, అనిత, బిసి జనార్ధన్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ అదేరోజు సచివాలయంలో అందుబాటులో ఉండనున్నారు. ఇదే సందర్భంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మేధావుల నుంచి జిల్లాల పునర్విభజనకు సంబంధించిన అంశాలపై వినతులు స్వీకరించనున్నారు. వాటిని పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. రాష్ట్రంలో 6 కొత్త జిల్లాలు ఏర్పడనున్నట్లు సమాచారం. కొత్త జిల్లాలుగా పలాస, అమరావతి, మార్కాపురం, గూడూరు, మదనపల్లె, రాజంపేట మారనున్నట్లు తెలిసింది. ఇందులో ఒకట్రెండు స్థానాల్లో మార్పులు, చేర్పులు ఉండొచ్చు. గత వైసిపి పాలనలో కొన్ని జిల్లాల పేర్లు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు, మండలాల విలీనంతోపాటు భౌగోళిక అంశాల ఎంపిక ప్రక్రియ లోపభూయిష్టంగా జరిగిందని కూటమి ప్రభుత్వం పలు సందర్భాల్లో విమర్శించింది. తాము అధికారంలోకి వస్తే లోపాలను సరిచేస్తామని సిఎం చంద్రబాబు ఎన్నికల పర్యటనల్లో హామీనిచ్చిన విషయం తెలిసిందే. అందుకు అనుగుణంగానే మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఈ నెల 6న జరిగిన మంత్రివర్గ సమావేశంలో జిల్లాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా లోపాలను సరిచేసి, సూచనలతో కూడిన నివేదికను నెలలోగా ఇవ్వాలని సిఎం ఆదేశించిన సంగతి విధితమే. ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు ప్రస్తుతం ఉన్న 26 జిల్లాలు 32కు పెరగనున్నట్లు తెలిసింది. అలాగే పునర్విభజనలో భాగంగా కొన్ని జిల్లాల కేంద్రాల మార్పు, రెవెన్యూ డివిజన్ల సర్దుబాట్లు ఉన్నట్లు తెలిసింది.

ఎంపిడిఒపై లైంగిక వేధింపుల కేసు : డిఎస్‌పి విచారణ

ప్రజాశక్తి-తర్లుపాడు (ప్రకాశం జిల్లా)

తర్లుపాడు ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒపై నమోదైన లైంగిక వేధింపుల కేసుపై దర్శి డిఎస్‌పి బి లక్ష్మీనారాయణ సోమవారం విచారణ నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో రోజువారీ వేతనానికి పనిచేస్తున్న తనపై ఎంపిడిఒ అత్యాచార యత్నానికి పాల్పడినట్లు జులై 24న ఎంపిడిఒ చక్రపాణి ప్రసాద్‌పై తర్లుపాడు పోలీస్‌స్టేషన్లో దళిత మహిళ ఫిర్యాదు చేశారు. ఎంపిడిఒపై పోలీసులు ఎస్‌సి, ఎస్‌టి, అట్రాసిటీ, లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. డిఎస్‌పి లక్ష్మీనారాయణ ఈ కేసుపై విచారణ చేపట్టారు. బాధితురాలు, ఆమె కుటుంబసభ్యులు, కార్యాలయ సిబ్బంది నుండి వాంగ్మూలాలు తీసుకున్నారు. డిఎస్‌పి వెంట తర్లుపాడు ఎస్ఐ బి బ్రహ్మనాయుడు ఉన్నారు.

ప్లాట్‌ఫారం పైకి దూసుకొచ్చిన బస్సు

- మహిళ మృతి, ఒకరికి గాయాలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ నగరంలోని ద్వారక బస్ స్టేషన్‌లో సోమవారం ఘోర ప్రమాదం జరిగింది. ప్లాట్ ఫారంపైకి ఆర్‌టిసి బస్సు దూసుకొచ్చి ఢీకొనడంతో ఓ మహిళ మృతి చెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శ్రీకాకుళం-విశాఖపట్నం-శ్రీకాకుళం మధ్య తిరుగుతున్న పల్లె వెలుగు బస్సు సాయంత్రం 4:30 గంటల ప్రాంతంలో శ్రీకాకుళం నుంచి విశాఖకు వచ్చింది. ప్రయాణికులను దించేసిన తరువాత డ్రైవర్ చంద్రరావు బస్సును కాంప్లెక్స్‌లోని 25వ నెంబర్ ప్లాట్‌ఫారం వద్ద నిలిపేందుకు ముందుకు నడిపారు. ఆ సమయంలో బ్రేకులు ఫెయిల్ కావడంతో ఒక్కసారిగా ప్లాట్‌ఫారంపైకి బస్సు దూసుకొచ్చి ప్రయాణికులు కూర్చునే బెంచీలను ఢీకొంది. అదే సమయంలో ప్లాట్ ఫారంపై నడుస్తున్న ఎస్.కోట మండలం పోతనపల్లికి చెందిన ముత్యాలమ్మ (45)ను ఢీకొనగా ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. బెంచి వద్ద కూర్చున్న ప్రయాణికుడు రంజాన్ మళ్లి తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను కెజిహెచ్‌కు తరలించారు. మృతురాలు విశాఖలోని అక్కయ్యపాలెంలో క్యాటరింగ్ పనులు చేస్తుంటారు. పనులు ముగించుకొని ఎస్.కోట వెళ్లేందుకు కాంప్లెక్స్‌కు వచ్చి ప్రమాదానికి గురయ్యారు. ఆమెకు భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఘటనా స్థలాన్ని ఆర్‌టిసి రీజినల్ మేనేజర్ బి అప్పలనాయుడు పరిశీలించారు. కేసును టూటౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాల్సిందే

- విశాఖ డెయిరీ కార్మికుల 24 గంటల దీక్ష ప్రారంభం

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ డెయిరీలో తొలగించిన 305 మంది కాంట్రాక్టు కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు ఆధ్వర్యాన సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద 24 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ మాట్లాడుతూ డెయిరీలో కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తున్న వారికి వేతనాలను పెంచడం, ఇఎస్ఐ, పిఎఫ్ సదుపాయాలు కల్పించకపోగా, చట్టవిరుద్ధంగా వారందరినీ తొలగించడం దారుణమన్నారు. అనుభవం కలిగిన కార్మికులను కక్ష సాధింపుతో తీసేసి, కొత్తవారిని విధుల్లో చేర్చుకోవడం తగదని తెలిపారు. అన్యాయంగా సస్పెండ్ చేసిన పర్మినెంట్ యూనియన్ నాయకులు నలుగురినీ విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్, విశాఖ డెయిరీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం.రాంబాబు మాట్లాడుతూ డెయిరీ యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల శ్రమను దోచుకొని విపరీతంగా లాభాలు పొందుతోందన్నారు. డెయిరీలో పనిచేస్తున్న వారిలో అత్యధిక మంది మహిళా కార్మికులని, అందునా ఒంటరి మహిళలని, వారి ఆదాయంతోనే కుటుంబాలు నడుస్తున్నాయని తెలిపారు. అటువంటి వారిని ఏ విధమైన ముందస్తు నోటీసూ లేకుండా విధుల నుంచి తొలగించడం అన్యాయమన్నారు. డెయిరీ యాజమాన్యం స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద దీక్ష చేస్తున్న విశాఖ డెయిరీ కార్మికులు

సిపిఎం, పలు సంఘాల మద్దతు

డెయిరీ కార్మికుల దీక్షకు సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ నాయకులు పి.మణి, విశాఖ జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ, పోర్టు వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు బి.జగన్, విఎంఆర్‌డిఎ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు వి.కృష్ణారావు, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు టి.నూకరాజు, బిహెచ్‌పివి వర్కర్స్ యూనియన్ మాజీ నాయకులు ఎన్.రాజేంద్రప్రసాద్, ఎస్.జ్యోతీశ్వరరావు, పలు సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు.

అక్రమ వసూళ్లకు పాల్పడిన మరో పది మందిపై చర్యలు

- కడప కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డి

ప్రజాశక్తి- కడప అర్బన్

చెత్త పన్ను అక్రమ వసూళ్లకు పాల్పడిన మరో పది మందిపై చర్యలు తీసుకున్నామని కడప కార్పోరేషన్ కమిషనర్ మనోజ్‌దరెడ్డి తెలిపారు. గతంలో ఎనిమిది మందిని సరెండర్ చేశామన్నారు. ప్రస్తుతం ఏడుగురు శానిటరీ సెక్రటరీలు, ముగ్గురు ఆప్కాస్ సిబ్బందిపై చర్యలు తీసుకున్నామని తెలిపారు. సోమవారం కమిషనర్ ఛాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆగస్టు 2024 నుంచి జూలై 2025 వరకు ఎక్కడెక్కడ చెత్త పన్ను వసూలు చేశారో విచారణ చేసేందుకు ఏడుగురుతో కూడిన ఆరు టీములను ఏర్పాటు చేశామని చెప్పారు. ఇందులో భాగంగా 2,414 మందిని విచారించామని తెలిపారు. తమ విచారణలో రూ.16.40 వేలు అక్రమంగా వసూలు చేసినట్లు తేలిందన్నారు. వీరి వద్ద నుంచి డబ్బు రికవరీ కోసం పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టామని చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిపై టిటిడి పిర్యాదు

ప్రజాశక్తి -తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయం ముందు రాజకీయ వ్యాఖ్యలు చేసిన కేసులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మేనమామ రవీంద్రనాథ్ రెడ్డిపై తిరుమల పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. ఆదివారం శ్రీవారి దర్శనానంతరం మీడియాతో రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయపరమైన వ్యాఖ్యలు చేశారు. ఆలయ పరిసరాల్లో రాజకీయాలు, ఎన్నికల ప్రచారాలు, రాజకీయపరమైన చర్చలు చేయకూడదనే టిటిడి నిబంధనలను ఉల్లంఘిస్తూ రవీంద్రనాథ్ రెడ్డి రాజకీయ వ్యాఖ్యలు చేయడంతో టిటిడి విజిలెన్స్ అధికారులు ఆయనపై ఫిర్యాదు చేశారు. ఐపిసి క్రైం నెంబర్ 47/2025 అండర్ సెక్షన్ 223 బిఎన్ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసుపై పూర్తి విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

నాలుగేళ్లలో రూ.4.48 లక్షల కోట్ల ఎన్‌పిఎలు రద్దు

న్యూఢిల్లీ : గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంక్ (పిఎస్‌బి)ల్లో రూ.4.48 లక్షల కోట్ల మొండి బాకీలు రద్దు అయ్యాయి. అప్పులు తీసుకున్న సంస్థలు, వ్యక్తులు వడ్డీ లేదా మూలధనం చెల్లింపులను నిలిపివేస్తే.. వాటిని పారు బకాయిలు (ఎన్‌పిఎ)లుగా పరిగణిస్తారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభకు ఇచ్చిన సమాచారం ప్రకారం.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆర్థిక సంవత్సరం 2021-22 నుంచి 2024-25 మధ్య అత్యధికంగా రూ.80,197 కోట్ల ఎన్‌పిఎలను రద్దు చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 68,557 కోట్లతో రెండవ స్థానంలో ఉండగా.. పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ. 65,366 కోట్లతో మూడవ స్థానంలో, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ. 55,279 కోట్లతో, కెనరా బ్యాంక్ రూ. 47,359 కోట్లతో, ఇండియన్ బ్యాంక్ రూ. 29,949 కోట్ల రద్దుతో వరుస స్థానాల్లో ఉన్నాయి. మొత్తం 12 ప్రభుత్వ బ్యాంకులు రూ. 4.48 లక్షల కోట్ల మొండి బాకీలను రద్దు చేశాయి. అయితే 2021 మార్చినాటికి ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల్లో 9.11 శాతంగా ఉన్న మొండి బాకీలు.. 2025 మార్చి నాటికి 2.58 శాతానికి తగ్గాయి.

ఫ్రీ బస్సు పథకం మోసం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఫ్రీ బస్సు పథకం పచ్చి మోసమని, ఉచిత ప్రయాణం పేరుతో మహిళలను వంచించారని వైసిపి నేత పుత్తా శివశంకర్‌రెడ్డి విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి జిఒలో పెట్టిన నిబంధనలు పూర్తిగా భిన్నమని పేర్కొన్నారు. కర్ణాటక, తెలంగాణలో అమలవుతున్న పథకాన్ని చూసి కూడా సరిగ్గా అమలు చేయలేరా? అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో తిరుపతికి ఉచితంగా వెళ్లి దర్శనం చేసుకోవచ్చని చెప్పారని, కొండపైకి వెళ్లే సప్తగిరి సర్వీసుల్లోనూ ఉచితాన్ని ఎత్తేశారని అన్నారు.

తడకండ్రిగ పాఠశాలను 'పోరాడి సాధించారు'

ప్రజాశక్తి - తడ (తిరుపతి జిల్లా)

తిరుపతి జిల్లా తడ మండలంలోని తడకండ్రిగ దళితవాడ పాఠశాలను ఎట్టకేలకు గ్రామస్తులు దక్కించుకున్నారు. గత రెండు నెలలుగా 'మా పాఠశాల మాకే కావాలి' అంటూ గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను విలీన పాఠశాలకు పంపకుండా దీర్ఘకాలిక పోరాటం నడిపారు. దీంతో సోమవారం ఎంఇఒ మల్లికార్జునరావు, డిఇఒలతో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, నాయకులు పల్లిపాళెం రవి ఒప్పించారు. గ్రామస్తులకు అనుకూలంగా ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకూ పాఠశాలను గ్రామంలోనే ఉండేలా నిర్ణయం చేశారు. దీంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

హజ్ యాత్రకు 2,649 దరఖాస్తులు

- మంత్రి ఫరూక్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

హజ్ యాత్ర (2026) కోసం 2,649 మంది యాత్రికులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎండి ఫరూక్ తెలిపారు. ఈ దరఖాస్తుల్లో 2,314 అర్హులు గలవిగా గుర్తించినట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2019 అనంతరం హజ్ యాత్రకు వచ్చిన దరఖాస్తుల్లో ఈ ఏడాదే అత్యధిక దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ దరఖాస్తుల్లో 389 మంది యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్‌కు మొదటి ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మరో 627 మంది యాత్రికులు రెండవ ప్రాధ్యాతగా ఎంచుకున్నారని తెలిపారు. 128 మంది యాత్రికులు 65 ఏళ్ల కంటే అధిక వయసు కలవారని పేర్కొన్నారు.

విశాఖ కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న గిగ్ వర్కర్లు

ఉద్యోగ భద్రత కోసం గిగ్ వర్కర్ల ధర్నా

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ జిల్లాలో స్విగ్గీ, జొమోటో సంస్థలో పనిచేస్తున్న 40 వేల మంది గిగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలిండియా గిగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు బి జగన్ మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించినప్పటికీ ఉపాధి అవకాశాలు లేకపోవడంతో పలువురు గిగ్ వర్క్ వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. వారికి ఏదైనా సమస్య వస్తే పరిష్కరించే నాథుడే కరువయ్యాడని, పెరుగుతున్న జీవన ఖర్చులు, పెట్రోల్ ధరలు, అనిశ్చితమైన ఆదాయం కారణంగా వారంతా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మూడు నెలలుగా స్విగ్గీ యాజమాన్యాన్ని కలవడానికి ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయిందన్నారు. తుదకు వారి ఆఫీసుకు కార్మికుల సమస్యలతో కూడిన లెటర్‌ను అంటించి వచ్చామన్నారు.

అక్రమంగా తొలగించిన రైడర్స్ ఐడిలను వెంటనే పునరుద్ధరించాలని, ఇష్టానుసారం కార్మికులను తొలగించరాదని, కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీక్ టైం కంపల్సరీ విధానం తగ్గించాలన్నారు.

గతంలో ఇచ్చిన ప్రోత్సాహకాలను అమలు చేయాలని కోరారు. ఫేక్ నోటిఫికేషన్లను తొలగించాలని, క్యాన్సిలేషన్ ఫీజు చెల్లించాలని, బేస్ పెయిర్ పెంచి ఇవ్వాలని కోరారు. అనంతరం కార్మికుల సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ స్పందిస్తూ వారం రోజుల్లో డిప్యూటీ లేబర్ కమిషనర్ దగ్గర జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

kotak

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్ర కుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051 **కార్పొరేట్ కార్యాలయం:** కొటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం. 21, ఇన్ఫినిటీ పార్క్, జనరల్ ఏ.కే వైద్య మార్గ్, మలాడ్ (ఈ), ముంబాయి-400097 **www.kotak.com**

వేలం-నోటీసు

క్రింద పేర్కొన్న ప్రకారం, దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బంగారు ఆభరణాలు/వస్తువులను సెక్యూరిటీగా పెట్టి బంగారు రుణ సదుపాయం పొంది ఉన్నారు. బాకీ మొత్తాలు మరియు వాయిదాలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత/లు విఫలమైనారు మరియు బాకీ మొత్తాలు తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను పిలుస్తూ నోటీసులను జారీ చేయడమైనది. అయినప్పటికీ, రుణగ్రహీత/లు బాకీ మొత్తాలను తిరిగి చెల్లించుట/క్లియర్ చేసుకోవడంలో విఫలమైనందున బ్యాంకు పేరునా తాకట్టుగా ఉన్న బంగారు ఆభరణాలను బ్యాంకు స్వాధీనపరుచుకొని వేలం వేస్తుంది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం తేదీ/తర్వాత ఇక్కడ నిర్వహించబడుతుంది:-

తేది : 22-అగస్టు-2025, సమయం: ఉ.11.00 గం.లకు, ప్రదేశం : సంబంధిత శాఖ ఆవరణలు

ఎపిపిఎల్ఎపిఎసి	కక్షీదారుని పేరు	రాష్ట్రం	ఉప ప్రదేశం	శాఖ పేరు	స్థూల బరువు
GLN3862038	తుమ్మల శ్రీనివాసరావు	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	554.4
GLN3730757	బి ఎస్ వి ఎన్ వర ప్రసాద్	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	514.2
GLN3466202	సుంకర దాసరి మాధవి జయ	ఎపి	విజయవాడ	అనంతపురం	506.9
GLN3770049	తుమ్మల శ్రీనివాసరావు	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	336.4
GLN3879524	ఎర్రాగొల్లా వీర బ్రహ్మయ్య	ఎపి	విజయవాడ	పోరుమామిళ్ల	202.7
GLN3888859	వెంకటసూర్య పద్మలీల దండూ	ఎపి	విజయవాడ	వెంకోజిపాలెం	198.2
GLN3697659	చిరాలంచెర్ల వి. రమణ	ఎపి	విజయవాడ	మార్కాపురం	172.8
GLN3710023	తుమ్మల శ్రీనివాసరావు	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	155.1
GLN3910727	ఓర్సు శ్రీనివాసరావు	ఎపి	విజయవాడ	విద్యానగర్	126.6
GLN3876835	ఎస్. కె. కౌసర్ బాను	ఎపి	విజయవాడ	ఆదోని	108.1
GLN3820913	దుద్దుకుంట శ్రీనివాసారెడ్డి	ఎపి	విజయవాడ	నరసరావుపేట	114.2
GLN3518017	ఎం. రవికుమార్	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	120
GLN3499892	పాలుగుల్లా మాధవి	ఎపి	విజయవాడ	గిద్దలూరు	113.4
GLN3870786	మధు సాగర్ జమి	ఎపి	విజయవాడ	లబ్బీపేట	86.1
GLN3665958	సి భరత్ కుమార్	ఎపి	విజయవాడ	పలమనేరు	83.2
GLN3787535	పల్లపు రామమోహన్	ఎపి	విజయవాడ	కదిరి	84
GLN3892730	గోకరాజు బిక్షావతి	ఎపి	విజయవాడ	విద్యనగర్	62.2
GLN3882834	ఆకుమర్తి అనిల్	ఎపి	విజయవాడ	కాకినాడ	61.4
GLN3910635	ప్రతాప్ రెడ్డి మేచ్	ఎపి	విజయవాడ	కదిరి	59.8
GLN3418456	తన్నీరు శాంత కుమార్	ఎపి	విజయవాడ	నరసరావుపేట	56.6
GLN3826942	మండ్ల అల్లూరయ్య	ఎపి	విజయవాడ	గిద్దలూరు	57.13
GLN3920599	ఉమ్మడిసెట్టి నాగరాజు	ఎపి	విజయవాడ	లబ్బీపేట	38.9
GLN3898123	షేక్ ఇబ్రహీం సాహెబ్	ఎపి	విజయవాడ	కర్నూలు	38.7
GLN3482821	ఎన్ వి ఫణి కుమార్ భమిడి	ఎపి	విజయవాడ	సత్యనారాయణపురం	48.1
GLN3874235	నల్గొండ శంకరరావు	ఎపి	విజయవాడ	పెద్దరావూరు	38.6
GLN3536063	పాలేరు ఆనంద్ సాయి	ఎపి	విజయవాడ	నరసరావుపేట	44.3
GLN3661191	కొలుసు శ్రీనివాసరావు	ఎపి	విజయవాడ	లబ్బీపేట	39.9
GLN3878132	జ్యోతుల మరియదాసు	ఎపి	విజయవాడ	లబ్బీపేట	45
GLN3529623	జక్కా రమేష్	ఎపి	విజయవాడ	మార్కాపురం	44.6
GLN3854451	కుర్రా నాగరాజు	ఎపి	విజయవాడ	పెదరావూరు	31.7
GLN3844724	ఇస్లాముద్దీన్	ఎపి	విజయవాడ	లబ్బీపేట	29.6
GLN3700970	బొబ్బిలి సతీష్ కుమార్	ఎపి	విజయవాడ	తాడేపల్లిగూడెం	33.2
GLN3775622	జక్కా రమేష్	ఎపి	విజయవాడ	మార్కాపురం	27.6
GLN3918329	తెల్ల శ్రీనివాసరావు	ఎపి	విజయవాడ	మార్కాపురం	25.7
GLN3896401	తులసి బెస్త	ఎపి	విజయవాడ	కర్నూలు	20.3
GLN3417194	వినాయకం సుబ్బారావు	ఎపి	విజయవాడ	కడప	27.4
GLN3778456	తులసి బెస్తా	ఎపి	విజయవాడ	కర్నూలు	20
GLN3686448	ఎం. ఎస్. ఎమ్‌డి. సమీవుద్దీన్	ఎపి	విజయవాడ	కర్నూలు	37.9
GLN3854669	చిరాలంచెర్ల వి. రమణ	ఎపి	విజయవాడ	మార్కాపురం	18.6
GLN3909886	ఇస్లాముద్దీన్	ఎపి	విజయవాడ	లబ్బీపేట	15.9
GLN3718353	పలేరు ఆనంద్ సాయి	ఎపి	విజయవాడ	నరసరావుపేట	16.4
GLN3880682	సుకుమార్ రెడ్డి ఎల్లూరి	ఎపి	విజయవాడ	గిద్దలూరు	15.1
GLN3859418	కందుకూరు రవికుమార్ రావు	ఎపి	విజయవాడ	గాజువాక	14.9
GLN3909500	ప్రతాప్ రెడ్డిమేచ్	ఎపి	విజయవాడ	కదిరి	15.4
GLN3818734	గోగుల పద్మజ	ఎపి	విజయవాడ	గాజువాక	11.5
GLN3903857	నూతక్కి సుకన్య	ఎపి	విజయవాడ	లబ్బీపేట	10.1
GLN3711081	వి. గణేష్	ఎపి	విజయవాడ	పుంగనూరు	10.5
GLN3750637	కునా ప్రవీణ్ కుమార్	ఎపి	విజయవాడ	కర్నూలు	9
GLN3856062	మారేడుబుడి రాజు	ఎపి	విజయవాడ	అనకాపల్లి	6.47
GLN3869574	జనార్దన్నపురం కోటయా	ఎపి	విజయవాడ	ఎమ్‌జి రోడ్డు	4.2

వేలం తేదిన రెండు ప్రస్తుత ఫోటోగ్రాఫ్‌లతో పాటు వెరిఫికేషన్ కొరకు ఓరిజినల్‌తో పాటు సంతకం మరియు చిరునామా గల వారి ఫోటో-ఐడెంటిటీ కాపీని సమర్పించగలరని బిడ్డర్లను అభ్యర్ధించడమైనది. బిడ్డర్లకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా వేలం ను రద్దు లేదా వేలం యొక్క ప్రదేశం/తేది/సమయం మార్చే హక్కు బ్యాంకుకు కలదు.

వేలం పక్రియకు అయ్యే ఖర్చు ఖాతాదారు ఖాతాకు డెబిట్ అవుతుంది. బిడ్ మొత్తం ఖాతా మొత్తం చెల్లించుటలో తక్కువైనట్లయితే ఖాతాదారుని నుండి మిగిలిన మొత్తంను వసూలు చేసే హక్కు బ్యాంకుకు కలదు.

వేలం యొక్క నియమాలు మరియు నిబంధనల సంబంధించి ఏవైనా పూర్తి వివరాల కొరకు, మీరు అవసరమైతే దిగువ తెలిపిన వ్యక్తి/లను సంప్రదించగలరు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్.

ఫోన్- 9110330228

సంపాదకీయం

కార్పొరేట్లకు ఏజెన్సీ

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంనాడు ఆదివాసీలకు రాజ్యాంగం, చట్టాలు కల్పించిన హక్కులకు పూచీ పడాల్సిన టిడిపి కూటమి ప్రభుత్వం, అందుకు విరుద్ధంగా ఏజెన్సీలో వనరులను కార్పొరేట్లకు ధారాదత్తం చేసేందుకు వీలుగా పలు ఒప్పందాలు కుదర్చడం ఆదివాసీలకు అన్యాయం తలపెట్టడమే. దీనికి పాడేరు మండలం లగిసపల్లిలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సభ వేదిక కావడం అభ్యంతరకరం. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, జీవనోపాధి అవకాశాలు, అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్, పర్యాటకరంగ ప్రోత్సాహం పేరిట మోసగించడమే. ఎంఓయు కుదుర్చుకున్న టాటా, ఐటిసి, హాతీ, ఒయో, హోమి హట్స్ వంటివి అంతర్జాతీయ, జాతీయ కార్పొరేట్ దిగ్గజాలు. ఈ సంస్థలు లాభాలు పోగేసుకునేందుకే వస్తాయన్నది జగమెరిగిన సత్యం. కాబట్టి గిరిజనుల ఉద్ధరణకు ఆస్కారం ఉండదు. అరకు కాఫీని దేశ, విదేశాల్లో బ్రాండింగ్ చేసేందుకు టాటా సంస్థకు గిరిజన కార్పొరేషన్ (జిసిసి)కు మధ్య ఎంఓయు కుదిరింది. అరకు కాఫీ అనేది ఆ ప్రాంత ఆదివాసీల హక్కు. ఆ పేరుతోనే బ్రాండింగ్ చేస్తే ఆదివాసీలకు, సదరు ప్రాంతానికి గుర్తింపు లభిస్తుంది. మధ్యలో టాటా ఎందుకో అర్థం కాదు. ఇందులో వ్యాపార మతలబు ఉందని తెలుస్తూనే ఉంది. ఆదివాసీలు పండించిన కాఫీని ప్రాసెస్ చేసి తమ బ్రాండ్ తగిలించుకొని ఎంచక్కా టాటా మార్కెట్ చేసుకుంటుంది. ఇక్కడ టాటాకు లాభం వస్తుంది తప్ప కాఫీని పండించిన గిరిజనులకు అదనంగా వచ్చేదేమీ ఉండదు. తేనె, కాఫీ, రాగుల వంటి అటవీ ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం హాతి సర్వీసెసెస్‌తో, ఐటిసితో ఒప్పందాలు ఈ కోవలోకే వస్తాయి.

మన్యం అనగానే ప్రకృతి ప్రసాదించిన అందాలు గుర్తొస్తాయి. పర్యాటకులను ఆకట్టుకుంటాయి. అరకు, లంబసింగి, మారేడుమిల్లి... మూడు క్లస్టర్లతో గిరిజన పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేస్తామంటోంది సర్కార్. ప్రభుత్వం ఆధ్వర్యంలో టూరిజాన్ని ప్రమోట్ చేస్తే ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. ప్రైవేట్‌కు అప్పగిస్తేనే సమస్య. ఓయో, హోమీ హట్స్ సంస్థలకు హోంస్టేలను, హోటళ్లను అప్పగిస్తే స్థానిక గిరిజనులకు ఒకటి అరా చిన్న చిన్న పనులు దొరుకుతాయంతే. లాభాలను ఆయా ప్రైవేటు సంస్థలే మూటగట్టుకుంటాయి. కూటమి సర్కార్ ఆవిష్కరించిన 'స్వర్ణాంధ్ర విజన్ 2047' పత్రంలో ప్రైవేటు టూరిజానికి పెద్ద పీట వేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర కేబినెట్‌లో టూరిజం శాఖ పరిధిలోని అతిథిగృహాలను, హోటళ్లను ప్రైవేటుకు అప్పగించేందుకు నిర్ణయించారు. అందులో భాగంగా ఏజెన్సీలో పర్యాటక సౌకర్యాలన్నీ ప్రైవేటుపరం అవుతాయి. అటవీ ఉత్పత్తులకు ధర లేకుండా, కొన్న వాటికి జిసిసి బకాయిలు చెల్లించని పరిస్థితులుండగా గిరిజనుల ఆదాయాలు మూడు రెట్లు ఎలా పెరుగుతాయో ప్రభుత్వమే చెప్పాలి.

అభివృద్ధి పేరిట ఏజెన్సీలో ఆదివాసీలపై దాడి జరుగుతోంది. పోడు భూములను బలవంతంగా లాక్కుంటున్నారు. అడవులు, సహజ వనరులు కార్పొరేట్ల వశం అవుతున్నాయి. జాతీయ రహదారులు, పంప్డ్ స్టోరేజి ఇత్యాది ప్రాజెక్టుల్లో ఆదివాసీల హక్కులు హరించేలా వ్యవహరిస్తున్నారు. పోలవరంలో నిర్వాసితులవుతున్న లక్ష కుటుంబాల భవితను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రశ్నార్థకం చేశాయి. భూములనే కాదు వారి సంస్కృతిని ధ్వంసం చేసి ఆధిపత్య సంస్కృతిని బలవంతంగా రుద్దుతున్నారు. అభివృద్ధిలో 'డబుల్ ఇంజన్ సర్కార్' సంగతేమో, గిరిజన చట్టాలు, వారి హక్కులను కాలరాయడంలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిడిపి కూటమి పోటీ పడుతున్నాయి. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలు నిబంధనలను, అటవీ హక్కులు, పీసా చట్టాలను మోడీ సర్కార్ నీరుగారుస్తుండగా, రాష్ట్రంలో 1/70 చట్టానికి తూట్లు పొడిచే చర్యలు సాగుతున్నాయి. ఏజెన్సీకి స్వయాన సిఎం వస్తున్నారనగానే, ఎన్నికల హామీ గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకే వందశాతం ఉద్యోగాలిచ్చే జిఒ 3ని పునరుద్ధరిస్తారని, స్పెషల్ డిఎస్‌సి ప్రకటిస్తారని యువత ఆశపడింది. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతామని సిఎం దాట వేసి నిరాశ పర్చారు. విద్య, వైద్యం, రోడ్ల వంటి మౌలిక సదుపాయాలకు ఏజెన్సీ వాసులు దూరంగా ఉన్నారు. ఏజెన్సీలో డోలి మోతలు సరేసరి. సమాజంలో తతిమ్మా జనంతో సమానంగా ఆదివాసీలు అన్నిఅభివృద్ధి చెందితేనే నిజమైన అభివృద్ధి అనిపించుకుంటుంది. ఆదివాసీల అభివృద్ధి, వారి హక్కుల పరిక్షణ ఏ ఒక్కరికో పరిమితం కాదు. ప్రతి ఒక్కరికీ సంబంధించినది.

మంచి మాట



మనిషి ఎంత ముఖ్యమో,
ప్రకృతి అంతకంటే ముఖ్యం.
నాగరికత కంటే ప్రకృతికి
సన్నిహితంగా జీవించడంలోనే
మనిషికి నిజమైన
సంతృప్తి లభిస్తుంది.

- జీన్ జాక్ రూసో,
తత్వవేత్త, రచయిత,

సామ్రాజ్యవాదం రౌడీయిజం



> **ఇప్పుడు అమెరికన్ సామ్రాజ్యవాదం బహిరంగంగానే ఇండియా మీద రౌడీయిజాన్ని చెలాయిస్తోంది. తన ఆదేశాలకు తలొగ్గమని హుకుంలు జారీ చేస్తోంది. ఐతే సామ్రాజ్యవాదానికి ఇదేమీ కొత్త కాదని, దాని స్వభావమే అటువంటిదని, గత 78 ఏళ్ళుగా చాలా సందర్భాలలో అమెరికన్ సామ్రాజ్యవాదం ఇండియాను తన ఆదేశాలకు లోబడి నడుచుకోవాలని బెదిరించిందని కొందరు వాదించవచ్చు. ఐతే గతంలో చేసిన బెదిరింపులకు, ఇప్పుడు చేస్తున్నదానికి మౌలికంగానే రెండు తేడాలు ఉన్నాయి. మొదటిది: "మేం చెప్పినట్టు చేయడం నీకే మంచిది" అన్న పద్ధతిలో కొంచెం మెత్తగా బెదిరించడం గతంలో జరిగేది. కాని ఇప్పుడు అలా లేదు. సూటిగానే "మేం చెప్పినట్టు మా ప్రయోజనాల కోసం నువ్వు నడుచుకోనట్టైతే నిన్ను శిక్షిస్తాం" అన్న విధంగా అమెరికా బెదిరిస్తోంది. ఇక రెండవ తేడా: గతంలో భారతదేశం ఈ బెదిరింపుల సందర్భంలో జావగారిపోకుండా వెన్నెముక నిటారుగానే ఉంచుకోగలిగింది. కాని ఇప్పుడు మాత్రం ఈ రౌడీయిజానికి ఇండియా నుండి మిశ్రమ ప్రతిస్పందనలు వస్తున్నాయి.**

ప్రభాత్ పట్నాయక్

బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని పారదోలి భారతీయ ప్రజలు విజయం సాధించి 78 ఏళ్ళు పూర్తి అయిన సందర్భంలో ఇప్పుడు మనం ఉన్నాం. ఐతే పరిస్థితిలోని వైపరీత్యం ఏమంటే, ఇప్పుడు అమెరికన్ సామ్రాజ్యవాదం బహిరంగంగానే ఇండియా మీద రౌడీయిజాన్ని చెలాయిస్తోంది. తన ఆదేశాలకు తలొగ్గమని హుకుంలు జారీ చేస్తోంది. ఐతే సామ్రాజ్యవాదానికి ఇదేమీ కొత్త కాదని, దాని స్వభావమే అటువంటిదని, గత 78 ఏళ్ళుగా చాలా సందర్భాలలో అమెరికన్ సామ్రాజ్యవాదం ఇండియాను తన ఆదేశాలకు లోబడి నడుచుకోవాలని బెదిరించిందని కొందరు వాదించవచ్చు. ఐతే గతంలో చేసిన బెదిరింపులకు, ఇప్పుడు చేస్తున్నదానికి మౌలికంగానే రెండు తేడాలు ఉన్నాయి. మొదటిది: "మేం చెప్పినట్టు చేయడం నీకే మంచిది" అన్న పద్ధతిలో కొంచెం మెత్తగా బెదిరించడం గతంలో జరిగేది. కాని ఇప్పుడు అలా లేదు. సూటిగానే "మేం చెప్పినట్టు మా ప్రయోజనాల కోసం నువ్వు నడుచుకోనట్టైతే నిన్ను శిక్షిస్తాం" అన్న విధంగా అమెరికా బెదిరిస్తోంది. ఇక రెండవ తేడా: గతంలో భారతదేశం ఈ బెదిరింపుల సందర్భంలో జావగారిపోకుండా వెన్నెముక నిటారుగానే ఉంచుకోగలిగింది. కాని ఇప్పుడు మాత్రం ఈ రౌడీయిజానికి ఇండియా నుండి మిశ్రమ ప్రతిస్పందనలు వస్తున్నాయి.

స్వతంత్రం వచ్చాక భారతదేశం అమెరికన్ సామ్రాజ్యవాదం ఏర్పాటు చేసిన మిలిటరీ కూటములు 'సియాటో'లో గాని, 'సెంటో'లో గాని చేరడానికి అంగీకరించలేదు. ఆ మిలిటరీ కూటములన్నీ సోవియట్ యూనియన్ చుట్టూ మోహరించినవి (పశ్చిమాన నాటో కూటమి ఇప్పుడు కూడా కొనసాగుతోంది). ఆ కూటములలో చేరకుండా ఇండియా అలీన విధానాన్ని అనుసరించింది. అందుకు అమెరికా ఆగ్రహించింది. అప్పటి అమెరికా విదేశాంగ కార్యదర్శి జాన్ ఫోస్టర్ డల్లెస్ ఒక అధికారిక ప్రకటన చేశాడు. "నువ్వు నావైపు గనుక నిలవనట్టైతే నాకు నువ్వు వ్యతిరేకంగా ఉన్నట్టే" అన్నదే ఆ ప్రకటన. దానికి అనుగుణంగానే అమెరికా ఇండియా పట్ల శత్రుపూరిత వైఖరినే అనుసరించింది. అప్పటి రోజుల్లో ఇండియా స్వావలంబన సాధించి సామ్రాజ్యవాద దేశాల పెట్టుబడి కబంధ హస్తాల నుండి బైటపడాలన్న ఆకాంక్షతో బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాదిగా ఉండే భారీ పరిశ్రమలను ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయడానికి ప్రణాళికలను రూపొందించుకుంది. ఈ ప్రణాళికలకు అమెరికా నుంచి కాని, దాని చెప్పుచేతల్లో ఉండే ప్రపంచబ్యాంక్ నుంచి కాని ఎటువంటి "అభివృద్ధి సహాయమూ" అందలేదు. ఇండియా రూపొందించుకున్న స్వావలంబన వ్యూహాన్నే నెహ్రూ-మహలనోబిస్ వ్యూహం అంటారు. అటువంటి వ్యూహాన్ని చేపట్టవద్దని ఆ కాలంలో ఇండియాలో పర్యటించిన "అమెరికా ప్రాయోజిత" నిపుణులందరూ సలహాలు కూడా ఇచ్చారు.

సోవియట్ యూనియన్ ఆ కాలంలో అందించిన నికరమైన సహాయంతో ఇండియా అటు అలీన విధానాన్ని, ఇటు స్వావలంబన వ్యూహాన్ని అమలు జరపగలిగింది. ప్రభుత్వ రంగం దన్నుతో సామ్రాజ్యవాద దేశాల పెట్టుబడి ఆధిపత్యాన్ని ఎదుర్కోగలిగింది. ఈ క్రమంలో మన దేశం తీవ్ర స్థాయిలో విదేశీమారక ద్రవ్య కొరతను కూడా చవిచూసింది. కాని తన బాట నుండి పక్కకు మళ్ళలేదు. 1950 దశకం చివరి కాలంలో డల్లెస్ మరణానంతరం క్రమంగా అమెరికా ఇండియా పట్ల తన వైఖరిని మార్చుకోసాగింది. ఇండియాను దూరం పెట్టడం వలన ఇండియాకు కలిగిన నష్టం ఏమీ లేకపోగా, అది సోవియట్ యూనియన్‌కే అనుకూలంగా మారుతోందని గ్రహించింది. ఆ దశలో ఇండియాకు ఐసెన్ హోవర్ వచ్చి వెళ్ళిన అనంతరం మెల్లమెల్లగా ప్రపంచబ్యాంక్ "సహాయం" రావడం మొదలైంది. అది కూడా మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టుల కోసం మాత్రమే సుమా.

బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో ఇండియా జోక్యం చేసుకున్నందువలన బంగాళాఖాత ప్రాంతంలో చిచ్చు రేపడానికి ఉన్న బంగారం లాంటి అవకాశం కాస్తా అమెరికాకు లేకుండా పోయింది. దాంతో తీవ్రంగా ఆగ్రహించిన అమెరికా తన 'టాస్క్‌ఫోర్స్ 74' సైనిక దళాలను, యుద్ధవిమాన వాహక నౌక 'యు.ఎస్.ఎస్ ఎంటర్‌ప్రైజ్'ను బంగాళాఖాతం లోకి పంపి ఇండియాను బెదిరించడానికి పూనుకుంది. కాని ఇండియా మాత్రం తొణకకుండా బంగ్లాదేశ్ విముక్తి పూర్తి అయ్యేవరకూ తన పాత్రను సక్రమంగా నెరవేర్చింది.

సామ్రాజ్యవాదం తన ఆధిపత్యాన్ని సాధించడం కోసం రౌడీయిజానికి దిగడం సాధారణంగా జరిగేదే. అమెరికన్ వ్యూహాలకు లోబడి ఇండియా నడుచుకునేలా బెదిరించడం గతంలో కూడా జరిగినదే. అటువంటి బెదిరింపులను, రౌడీయిజాన్ని ఇండియా గతంలో జయప్రదంగా తిప్పికొట్ట గలిగింది. కాని ఇప్పుడు అమెరికా చెలాయిస్తున్న రౌడీయిజం పూర్తిగా వేరే నేపథ్యంలో జరుగుతోంది. ఇప్పుడు మన దేశం నయా ఉదారవాద పెట్టుబడిదారీ విధానాన్ని అమలుచేస్తోంది. అంటే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యానికి లోబడి వ్యవహరించడానికి సిద్ధపడింది.

ఇప్పుడు డొనాల్డ్ ట్రంప్ ప్రదర్శిస్తున్న కండకావరం కేవలం ఇండియా వరకే పరిమితం కాదు. ఇప్పుడు రెండు విధాల సుంకాలను ట్రంప్ విధిస్తున్నాడు. మొదటిది ఉన్న సుంకాలను పెంచడం. వాటి విషయంలో ఆగస్టు 1 నాటికి ఒప్పందం ఏదీ కుదరలేదు గనుక అమెరికన్ మార్కెట్లలో ఇండియా ఎగుమతుల మీద 25 శాతం అదనపు సుంకం విధిస్తారు. రెండవది పెనాల్టీ సుంకాలు. రష్యా మీద పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలను ఉల్లంఘించి ఆ దేశం నుండి చమురు కొనుగోలు చేస్తున్నందుకు గాను శిక్షగా అపరాధపు సుంకం విధిస్తారు. ఇది కాకుండా, బ్రిక్స్ కూటమి గురించి ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలను పరిశీలిస్తే ఇండియా ఆ కూటమి నుండి బైటకు రావలసి వస్తుంది లేదా ఆ కూటమిలోనే కొనసాగుతూ అమెరికన్ ప్రయోజనాలను నెరవేర్చేలా ఆ కూటమికి వెన్నుపోటుదారుడిగా నడుచుకోవలసి వస్తుంది. ఐతే అది తక్షణ ప్రాధాన్యత కలిగినది కాదు. తక్షణం ముందుకొచ్చినది రష్యా నుండి చమురు కొనుగోలు చేసే విషయం. ఇందులో ఇండియా వైపు నుండి పరస్పర విరుద్ధ సంకేతాలతో వస్తున్న ప్రకటనలను చూస్తే ఇండియా అమెరికాను ఎలాగైనా ప్రసన్నం చేసుకోవాలని తాపత్రయ పడడం కనిపిస్తోంది.

అమెరికా అనుమతించిన ఏ ఇతర దేశాలకన్నా కూడా రష్యా నుంచి కొనుగోలు చేసే చమురు చౌకగా లభిస్తుంది. అటువంటప్పుడు ఇండియా రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం మానేస్తే అది ఇండియా ప్రయోజనాలకే నష్టం. అటువంటి నిర్ణయం ఎందుకు తీసుకోవాలి? గతంలో దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరించిన వర్ణవివక్ష విధానాలకు వ్యతిరేకంగా ఐరాస ఆంక్షలు విధించింది. ఇప్పుడు అమెరికా విధిస్తున్న ఆంక్షలు ఐరాస గతంలో ఆమోదించిన ఆంక్షల వంటివి కావు. అమెరికా, తక్కిన సామ్రాజ్యవాద దేశాలు తమను ధిక్కరించిన దేశాల మీద ఏకపక్షంగా విధిస్తున్న ఆంక్షలివి. క్యూబా, ఇరాన్ వెనిజులా వంటి దేశాల మీద ఇటువంటి ఆంక్షలనే విధించారు. ఈ విధంగా తమ ఆదేశాలకు తలొగ్గమని, కాదంటే ఆంక్షలు విధించడం ద్వారా ఆ ఆంక్షలకు గురైన దేశాలు తమ స్వంత ప్రయోజనాలకు తామే హాని కలిగించుకునేలా సామ్రాజ్యవాదం చేస్తోంది. ఆ క్రమంలో సామ్రాజ్యవాద దేశాలు లాభపడతాయి. ఈ ఆంక్షల వెనుక ఎటువంటి దాపరికమూ లేదు. ఎటువంటి గొప్ప ఆదర్శాల కోసమూ వీటిని విధించడం లేదు. మర్యాదగా తాము చెప్పినట్టు నడుచుకుంటే సరి, లేకపోతే మీ భరతం పడతాం అన్నట్టుగా అమెరికన్ సామ్రాజ్యవాదం వ్యవహరిస్తోంది. మూడవ ప్రపంచ దేశాలు తమ ప్రయోజనాలను తామే దెబ్బ తీసుకునేట్టు చేస్తోంది.

ఈ విషయంలో మోడీ ప్రభుత్వం ఎందుకు ధైర్యంగా, నిర్ణయాత్మకంగా వ్యవహరించడం లేదు? ఎందుకు ట్రంప్ బెదిరింపులను తిరస్కరించడం లేదు? చైనా ఒక సోషలిస్టు దేశం గనుక దానిని పక్కన పెట్టినా, బ్రెజిల్ వంటి పెట్టుబడిదారీ దేశం సైతం ట్రంప్‌ను ధైర్యంగా తిరస్కరించింది. బ్రెజిల్ ఉత్పత్తుల మీద అమెరికా గనుక 50 శాతం సుంకం విధిస్తే బ్రెజిల్ కూడా అమెరికన్ ఉత్పత్తుల మీద 50 శాతం సుంకాలు విధిస్తామంటూ బ్రెజిల్ అధ్యక్షుడు లూలా ప్రకటించాడు. బంగ్లాదేశ్ యుద్ధం సమయంలో ఇందిరాగాంధీ అమెరికా అధ్యక్షుడు నిక్సన్ తో నిబ్బరంగా వ్యవహరించిన తీరుతో ఇప్పుడు మోడీ అనుసరిస్తున్న కాళ్ళ బేరం తీరును పోల్చుతూ కాంగ్రెస్ పార్టీ సరిగ్గానే విమర్శించింది (ఒక సందర్భంలో తాను సూటిగా ఇందిరా గాంధీ కళ్ళలోకి చూసేందుకే భయపడ్డానని నిక్సన్ అంగీకరించాడు). ఐతే ఒక నాయకుడి లేదా నాయకురాలి ధైర్యం గాని, పిరికితనం గాని వ్యక్తిగతమైనవి కావు. వారు ప్రాతినిధ్యం వహిస్తున్న వర్గాల దృక్పథాన్ని అవి సూచిస్తాయి. లూలా ధైర్యం వెనుక అతడి మూలాలు ఉన్న కార్మికవర్గం ఉంది. ఇక్కడ మోడీకి కార్మికవర్గం ఓట్లు పడివుండవచ్చు కాని అతడిని సాకుతున్నది బడా బూర్జువా వర్గం. అదే మాదిరిగా గతంలో నెహ్రూ గాని, ఇందిరా గాంధీ కాని అమెరికన్ బెదిరింపులను లెక్క చేయకపోవడం వెను ఉన్నది అప్పటి ఆర్థిక విధానాలు (స్వావలంబన విధానాలు). ఇప్పుడు మోడీ పిరికితనం వెనుక ఉన్నది ఇప్పటి నయా ఉదారవాద ఆర్థిక విధానాలు.

ఒక దేశం అనుసరించే విదేశాంగ విధానానికి ఆ దేశం అనుసరించే ఆర్థిక విధానంతో సన్నిహిత సంబంధం ఉంటుంది. గతంలో భారతదేశం అనుసరించిన స్వావలంబన విధానాలకు సరితూగే విధంగా అప్పటి అలీన విదేశాంగ విధానం ఉండేది. అందుకే అప్పుడు అమెరికన్ బెదిరింపులకు లెక్కపెట్టకుండా నిలబడగలిగింది. ఇప్పుడు అనుసరించే విధానాలు స్వావలంబనను నాశనం చేయడమే గొప్ప విజయంగా చెప్పుకుంటున్నాయి. "మేక్ ఇన్ ఇండియా" నినాదం విదేశీ పెట్టుబడులకు బహిరంగంగా మోడీ పలికిన స్వాగతం. నయా ఉదారవాద విధానాలు వచ్చిందే మూడవ ప్రపంచ దేశాల స్వావలంబన శక్తిని నాశనం చేయడానికి. అప్పుడే అవి సామ్రాజ్యవాదులు ఆడమన్నట్టల్లా ఆడతాయి.

మన దేశంలో నయా ఉదారవాద విధానాలను ప్రవేశ పెడుతున్నప్పుడు దానిని సమర్థించుకుంటూ ముందుకు తెచ్చిన వాదనలు ఏమిటి? ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని, శాశ్వతంగా కొనసాగే పెట్టుబడిదారీ వ్యవస్థ వచ్చిందని, అందులో పెట్టుబడి ప్రపంచవ్యాప్తంగా సంచరిస్తుందని, మూడవ ప్రపంచ దేశాల్లో వేతనాల స్థాయి తక్కువ గనుక ఇక్కడికి పెట్టుబడుల ప్రవాహం వచ్చిపడుతుందని, దాని ఫలితంగా ఇక్కడ వెనుకబాటుతనాన్ని అధిగమించగలుగుతామని, పేదరికాన్ని నిర్మూలించ గలుగుతామని వాదించారు. ఈ వాదనలలో స్పష్టంగా ఒక లోపం కనిపిస్తుంది. శాశ్వతమైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అంటూ ఏదీ ఉండదు అన్న సత్యాన్ని ఈ వాదనలు విస్మరించాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అన్నవి సామ్రాజ్యవాదపు సృష్టి మాత్రమే. వాటిని ఆ సామ్రాజ్యవాదమే తనకి అవసరమైనప్పుడు మార్చేస్తుంది. అలా సామ్రాజ్యవాదం తన అవసరాల కోసం మార్చిన ప్రతీ సందర్భంలోనూ ఆ ఆర్థిక వ్యవస్థ చట్రంలో ఇరుక్కున్న ఇండియా వంటి దేశాలకు పరిస్థితి ప్రాణ సంకటంగా మారుతుంది.

ఒకసారి ఏ దేశమైనా అంతర్జాతీయ వాణిజ్యం మీద ప్రధానంగా ఆధారపడడం మొదలైతే, ఆ వాణిజ్యంలో ఎటువంటి అవాంతరాలు వచ్చినా, దాని ఫలితంగా ఆ దేశం బాగా దెబ్బ తింటుంది. అందుచేత సామ్రాజ్యవాదం బెదిరింపులకు దిగిన ప్రతీసారీ, అది రాజీ చేసుకోడానికి తయారౌతుంది. ఐతే ఆ రాజీ చేసుకునే క్రమంలో ఆ దేశం గనుక తన ఆర్థిక వ్యవస్థలో పెద్ద స్థాయిలో సర్దుబాట్లు చేసుకోవలసిన అగత్యం ఏర్పడితే అప్పుడు అది తన దేశంలోని బడా బూర్జువా వర్గం నుండి, పట్టణ మధ్యతరగతి వర్గాల నుండి వ్యతిరేకతను చవిచూడవలసి వస్తుంది. ఎందుకంటే, ఇంతవరకూ ఇండియా అనుసరించిన నయా ఉదారవాద విధానాల ఫలితంగా ప్రధానంగా ప్రయోజనాలు పొందినవి ఆ రెండు వర్గాలే. ఆ వర్గాల ప్రయోజనాలను కాపాడానికే మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుంది కూడా. ఇప్పుడు అమెరికా బెదిరింపులకు లొంగి ఆ వర్గాలకే ఇబ్బంది కలిగించే విధంగా ఆర్థిక విధానాలను మార్చుకోవలసి వస్తే అప్పుడు పరిస్థితి ఏమిటి?

దీనిని అర్థం చేసుకోడానికి ఒక ఉదాహరణ: ట్రంప్ సుంకాల పెంపు బెదిరింపు దెబ్బకే మన రూపాయి బలహీనపడింది. ఇక వాస్తవంగా సుంకాల పెంపు అమలు మొదలైతే మరింత బలహీనపడడం ఖాయం. అది జరగకుండా ఉండాలంటే దేశంలోకి వచ్చే పెట్టుబడుల రాకపోకల మీద నియంత్రణ విధించాల్సి వుంటుంది (రూపాయి బలహీన పడుతున్న కొద్దీ ఇక్కడి నుంచి సంపదను విదేశాలకు తరలించుకుపోవాలని మదుపుదారులు ప్రయత్నిస్తారు. అప్పుడు మన విదేశీ మారకద్రవ్య నిల్వలు తరిగిపోతాయి). మన విదేశీ మారక నిల్వలను కాపాడుకోవాలంటే అప్పుడు మన దిగుమతుల మీద కూడా ఆంక్షలను విధించాల్సి వస్తుంది. ఇదంతా చేయడం అంటే నయా ఉదారవాద విధానాల నుండి ప్రత్యామ్నాయ విధానాల వైపు మళ్ళడమే ఔతుంది. అలా విధానాన్ని మార్చితే అప్పుడు బడా బూర్జువా వర్గం దానిని వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే ఆ వర్గం ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో మమేకం అయిపోయి వుంది. అటువంటి బడా బూర్జువావర్గ ప్రయోజనాలను నెరవేర్చడానికే కట్టుబడి వున్న ప్రభుత్వం ప్రత్యామ్నాయ విధానాలవైపు మళ్ళే ఆలోచన కూడా చేయలేదు. అందుచేత సామ్రాజ్యవాదం బెదిరించినప్పుడల్లా రాజీ పడేందుకే సిద్ధపడుతుంది.

సామ్రాజ్యవాద పెత్తనం నుండి బైటపడి స్వతంత్రంగా మనగలగడం అంటేనే నయా ఉదారవాద వ్యూహాన్ని తిరస్కరించడం. 1990కి మునుపు నడిచిన ప్రభుత్వాలు ఈ వాస్తవాన్ని గ్రహించాయి గనుకనే ఆ కాలంలో సామ్రాజ్యవాదుల రౌడీయిజానికి అవి భయపడలేదు. నయా ఉదారవాద విధానాలను ఎప్పుడైతే చేపట్టడం జరిగిందో, అప్పటి నుంచే మన దేశ స్వాతంత్ర్యం విషయంలో పరిమితులు ఏర్పడడం మొదలైంది. ఇప్పుడ ట్రంప్ రౌడీయిజం చూస్తే ఈ వాస్తవం అందరికీ స్పష్టంగా బోధపడుతుంది.

(స్వేచ్ఛానుసరణ)

'స్మార్ట్ గిరీశం'

సుబ్రమణ్యం

"ఏం వాయ్! మై డియర్ వెంకటేశం? అలా నీరసంగా మొహం వేళ్ళాడేసుకుని వస్తున్నావేమిటి? ఇంట్లో మీ అగ్గిరావుఁడేవైఁనా తిట్టాడా ఏమిటి?"

" ఆ! ఏం చెప్పమంటారు? ఆ రోజు మీరు నాతో నాలుగింగ్లీషు ముక్కలు మాట్లాడించేరు కదా! అదే ఇప్పుడు నా కొంప ముంచింది. మా బాబు ఈ రోజు స్మార్ట్ అంటే ఏవిఁట్రా వెంకా అనడిగేడు. మనకేవోఁ ఆ పదం అర్థం బొత్తిగా తేలీదు. వెర్రి మొహం వేసుకుని నిలబడేసరికి ఆ ఫలాన చింత బరికె ఉచ్చుకుని చితక్కొట్టేసేడు. వెంటనే మిమ్మల్ని పిలుచుకు రమ్మన్నాడు. పదండి మరి."

"శిష్యా, ఇటుంటప్పుడే కాస్త లౌక్యం ప్రదర్శించాలన్నాడోయ్ ఇంగ్లీషువాడు. ఇంతకీ స్మార్ట్ అంటే ఏవిఁటంటావు? (స్వగతం) నిజం చెప్పాలంటే నాకూ తెలీదు. (ప్రకాశంగా) మీ బాబుకి ఏం చెప్పినా తిరుగులేకుండా చెప్పాలి. అంచాత ముందు ఆ డిక్షనరీ ఇలా అందుకో. "

"అదెక్కడుంది ఇంకా? మొన్న మీ చుట్టలకి కాపర్సు లేవంటే చెత్తకాగితాలవాడికి అమ్మేసేం కదా?"

"ఇదిగో! ఉపాయం లేనివాణ్ణి ఊర్నుంచి వెళ్ళగొట్టమన్నారిందుకే. మన వీధి చివర్న లైబ్రరీ ఉంది కదా. అక్కడికెళ్ళి నేన్చెప్పేనని చెప్పి ఓ సారి డిక్షనరీ పట్రా."

●●●

" ఆ ! అద్గది. వెరీ గుడ్ మై బోయ్! ఇప్పుడు చూద్దాం స్మార్ట్ అంటే ఏవిటో!

ఇదిగిదిగో. ఇక్కడుంది. అబ్బ! ఈ ఇంగ్లీషువాడు ఏం లాంగ్వేజీ కనిపెట్టాడోయ్! అందుకే ఇన్నాళ్ళు మనల్ని ఏలగలిగాడు. చూశావూ, ఈ స్మార్ట్ అన్నది క్రియగా, నామవాచకంగా, విశేషణంగా మూడు రకాలుగా ఉందోయ్. సందర్భాన్ని బట్టి మనం అర్థం తీయాలి మరి. అదే లౌక్యం అంటే.

ఇహ చూడు: స్మార్ట్ అంటే చురుక్కుమను, అని, నొప్పి, మంట అని, దుష్ట చేష్టలను అనుభవించు అని, నష్టానికి పరిహారం చెల్లించు ధనం అని ఉంది. చూడు, స్మార్ట్ వీడ్ అంటే నీటిలో ఉండే ఒకవిధమైన కలుపు మొక్క అని కూడా వుందోయ్."

అదేమిటి గురూగారూ? మొన్న మీరే కదా, దొంగతనంగా మా నాన్న జేబులోంచి చిల్లర ఎత్తుకొస్తే అది తీసుకుని నన్ను మీరు స్మార్ట్ బోయ్ అని మెచ్చుకున్నారు ? అంటే మీరు నన్ను నిజానికి తిట్టేరనుకోవాలా?"

"అట్టే, అట్టే, అలా తొందరపడకూడదోయ్. వెయిట్ అండ్ సీ అన్నాడు ఇంగ్లీషువాడు.

ఇక్కడ స్మార్ట్ అన్న పదాన్ని విశేషణంగా వాడితే ఉన్న అర్థాలు చూడు మరి.

తీవ్రమైన, తీక్షణమైన, అవకాశాన్ని ఉపయోగించుకునే నేర్పుగల, అని ఉందోయ్ అంతేకాదు. ఇది చూడు. మంచితనాన్ని మరిచిపోయి స్వప్రయోజనాన్ని సాధించే దక్షత అని కూడా రాశాడోయ్ నిఘంటుకారుడు! అంతే కాదోయ్, బాహ్య రూపంలో ముచ్చటగా కనపడడాన్ని కూడా స్మార్ట్ అనే అంటారట. "

"బాహ్య రూపంలో ముచ్చటగా కనపడడం అంటే అసలురూపం ముచ్చట కాదన్నమాటే కదా గురువుగారూ?

"నా శిష్యరికంలో రోజురోజుకూ నీ స్మార్ట్‌నెస్ పెరిగిపోతోందిస్మీ!

"అబ్బ! గురువుగారూ! ఆ స్మార్ట్ అని మాత్రం అనకండి. నాకు దానర్థం తెలిశాక కంపరం ఎత్తిపోతోంది. ఇహ పదండి ఇంటికి."

●●●

(ఓ అరగంట తర్వాత అగ్రిహోత్రావధాన్లు ఇంటి దగ్గర)

గిరీశం: "ఏవిటి మావగారూ? అలా ఊగిపోతూ వస్తున్నారు?

అగ్ని: " ఆ వెధవ ఎవడో గాని నా పొలం దగ్గర ఇంట్లో ఏదో స్మార్ట్ మీటర్ అని చెప్పి పెట్టేశాడు. పోన్లే కదా అని ఊరుకున్నాను. ఆ తర్వాత చెప్పేడు దాని ఖరీదుని వాయిదాల్లో నేనే కట్టాలట! నాకు ఒళ్ళు మండిపోయింది సుమీ. ఆ పట్టున వాడిని పట్టుకుని చెడ చితక్కొట్టేశాను, అదే ఊపులో ఆ స్మార్ట్ మీటర్ని పగలగొట్టేశాను. అన్నట్టు ఇదేమైనా కేసు ఔతుందంటారేమిటండీ గిరీశం గారూ?

గిరీ: "ఆ ! మీ మీద కేసు పెట్టే ధైర్యం ఎవడికుంటుందండీ! పైగా నేనంటూ ఒహణ్ణి ఇక్కడే ఉన్నానాయె. క్రిమినల్ ప్రొసీజర్కోడునంతటినీ తిరగేసి మీ తప్పేమీ లేదని ఢంకా బజాయించి వాదిస్తాను, ఇంతకీ ఎవడి మీటరు, ఎవరికి బిగించారు? ఎవర్ని అడిగి బిగించారు? ఎక్కడ ఎవరు దీని గురించి నిర్ణయించారు? ఇంతకు ముందు ఉన్న మీటర్‌లో లోపం ఏమిటి? ఒకవేళ దాన్లో లోపం ఉంటే దానికి బాధ్యులెవరు? ఆ లోపాన్ని కనిపెట్టిందెవరు? దానిని మార్చి ఇప్పుడు బిగించే మీటర్‌లో లోపాలు రావని గ్యారంటీ ఏమిటి? వగైరా ప్రశ్నల్ని గుప్పించేసి అవతలి లాయర్ని, జడ్జీలని గందరగోళం చేసెయ్యనూ?

"మావఁగారూ! అసలు స్మార్ట్ అంటే అర్థం ఏవిఁటంటే....

అగ్ని: దానర్థాన్ని మీరు మా కుర్ర పీనుగుకి చెప్తూంటే విన్నాకే ఆ మీటర్ని పగలగొట్టేశాను గిరీశం గారూ!

గిరీ: ఆ!

★



సందర్భం

పుస్తకాలయానికి పోదామా....

డిజిటల్ అంతర్జాల వలలో విశ్వమే కుగ్రామం అయ్యింది. అరచేతిలో స్మార్ట్ వైకుంఠం తిష్ట వేసింది. గ్రంథాలయాలు అనాథలు అయిపోతున్నాయి. పుస్తకాలు నిరాదరణతో చిన్నబోతున్నాయి. చందమామ కథలు, బాలమిత్ర చతురతలు అంతరించాయి. బామ్మ ఒడికి దూరమై గూగులమ్మ పంచన చేరుతున్నారు యువత. పిల్లలతో పాటు పెద్దలు సైతం పుస్తక పఠనాన్ని వదిలేసి చరవాణి/ ల్యాప్‌టాప్/ ట్యాబ్‌లతో స్నేహం చేస్తున్న విచిత్ర ఏఐ యుగం నడుస్తున్నది. విశ్వ మానవాళిని పుస్తక పఠనం వైపు ఆకర్షించడానికి, గ్రంథాలయాల ప్రాధాన్యాలను ఏకరువు పెట్టడానికి గ్రంథాలయ వారోత్సవాలను వైభవంగా నిర్వహించడం సముచితంగా ఉన్నది. ఈ దినోత్సవాల్లో భాగంగా పుస్తక పఠన ప్రయోజనాలు, రచయితలను గుర్తించడం, పుస్తక పఠనాన్ని నమ్మి ఉన్నత స్థితులకు ఎదిగిన మేధావులను సన్మానించుకోవడం, పుస్తక పఠనమే ప్రధాన అంశంగా విద్యాలయాల్లో పోటీలను నిర్వహించడం, పుస్తకాల విక్రయశాలల సందర్శన, పుస్తక ప్రదర్శనల నిర్వహణ, పుస్తకాలు కొని వ్యక్తిగత లైబ్రరీలను నెలకొల్పడం, పిల్లల చేత నీతి కథల పుస్తకాలను చదివించడం, పఠనాసక్తి కలిగిన యువతకు ప్రోత్సాహకాలు లాంటి పలు కార్యక్రమాలను ఈ వారోత్సవాల్లో నిర్వహించవచ్చు.

(12 ఆగస్టు 'జాతీయ గ్రంథాలయ దినోత్సవం')

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @ gmail.com

ఏడు ఇఎస్ఐ ఆస్పత్రులు, 96 డిస్పెన్సరీల ఏర్పాటుకు చర్యలు

అంబులెన్స్‌ల ప్రారంభోత్సవంలో మంత్రి వాసంశెట్టి

జెండా ఊపి అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

కార్మికులకు వైద్య సేవలు విస్తృతం చేసేందుకు రాష్ట్రంలో ఏడు ఇఎస్ఐ ఆస్పత్రులు, 96 డిస్పెన్సరీలు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర కార్మిక, కర్మాగార, బాయిలర్స్ అండ్ వైద్య బీమా సేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. దీనిలో భాగంగా ఇఎస్ఐ ఆస్పత్రుల్లో 500 ఖాళీలను త్వరలో భర్తీ చేస్తామన్నారు. విజయవాడ గుణదల ఇఎస్ఐ ఆస్పత్రిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు సిఎస్ఆర్ ఫండ్స్‌తో ఏర్పాటు చేసిన రెండు అంబులెన్సులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోగిని అత్యవసర స్థితిని నుంచి రక్షించడానికి అవసరమైన వెంటిలేటర్, ఇసిజి వంటి పరికరాలన్నీ ఈ అంబులెన్స్‌ల్లో ఉంటాయని వివరించారు. ఇఎస్ఐ ఆస్పత్రుల్లో వైద్య పరికరాల కొనుగోలుకు అనుమతులు వచ్చాయని, కార్మికులకు అవసరమైన సేవలను 24 గంటలూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఫ్యాక్టరీల్లో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రమాదకరమైన రసాయన కర్మాగారాల్లో రిస్కుల మూల్యాంకనం, పరిశ్రమల్లో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ఫ్యాక్టరీల భద్రతపై విశ్వవిద్యాలయాల నుంచి సాంకేతిక సహకారం తీసుకునేందుకు జెఎన్‌టియు కాకినాడ యూనివర్సిటీతో ప్రభుత్వం ఎంఒయు కుదుర్చుకుందన్నారు. ఈనెల నాలుగున శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, జెఎన్‌టియు -అనంతపురం, ఎపి ప్రొడక్టివిటీ కౌన్సిల్‌తో కూడా ఒప్పందాలు చేసుకున్నామని వివరించారు. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణపై కార్మికులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రమాదం జరిగితే రూట్ కాజ్ ఎనాలసిస్ ద్వారా విశ్లేషించి, భవిష్యత్తులో మరోసారి ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలను యూనివర్సిటీ బృందాలు సూచిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ కార్యదర్శి శేషగిరిబాబు, డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మోహనరావు, జెఎన్‌టియు - కాకినాడ రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు, ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ సీతాక్షి సింగ్, ఇఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

ఈక్వెడార్‌లో కాల్పులు.. 8 మంది మృతి

శాంటా లుసియా : దక్షిణ అమెరికాలోని ఈక్వెడార్ గయా ప్రావిన్స్ శాంటా లుసియాలో ఓ నైట్ క్లబ్ వద్ద దుండగులు తుపాకులతో కాల్పులు జరిపి బీభత్సం సృష్టించారు. దుండగులు జరిపిన కాల్పుల్లో 8 మంది ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులంతా 20 నుంచి 40 ఏళ్ల లోపు వయసు వారేనని పోలీసులు తెలిపారు. గయా ప్రావిన్స్‌లోని శాంటా లుసియా ప్రాంతం అతి భయంకరమైన ప్రాంతం. ఈ ప్రాంతంలోకి దుండగులు బైకులపై వచ్చి విచక్షణారహితంగా కాల్పులు జరిపి పారిపోయారు.

ఆక్వాకల్చర్ విస్తరణకు సహకారం

- **నాబార్డు డిప్యూటీ ఎమ్‌డి ఎకె సూద్**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశంలో రొయ్యల ఎగుమతుల్లో కీలకంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వాకల్చర్ మరింత విస్తరణకు నాబార్డు సహకారాన్ని అందిస్తుందని ఆ సంస్థ డిప్యూటీ ఎమ్‌డి ఎకె సూద్ తెలిపారు. విజయవాడలో సోమవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రొయ్యల సాగుదారులకు ఐఒటి పరికరాల వినియోగంతో సాంకేతిక ఆధారిత రుణాలు మంజూరు చేసేందుకు పైలెట్ ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే రాష్ట్ర వ్యాప్తంగా స్కేలింగ్ ఆక్వాకల్చర్ ఫైనాన్సింగ్ నమూనాగా మారనుందని తెలిపారు. ఈ సందర్భంగా రూ.1.25 కోట్ల విలువైన రుణ మంజూరు పత్రాలను ఐదుగురు రొయ్యల సాగుదారులకు అందజేశారు. ఐఒటి పరికరాలను పంపిణీ చేశారు. అంతకు ముందు రాష్ట్రంలో ఆక్వాకల్చర్ రంగంలో సాంకేతిక ఆధారిత రుణ సౌకర్యాలను నాంది పలుకుతూ నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డు), ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ (ఎపిజిబి) ఆక్వా ఎక్స్ఛేంజ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌తో సూద్ సమక్షంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. అలాగే ఏలూరు జిల్లా బుట్టయగూడెం, పోలవరం మండలాల్లోని 10 గ్రామాల్లో గిరిజన అభివృద్ధి ప్రాజెక్టు కోసం రూ.3.46 కోట్లు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డు సిజిఎం ఎంఆర్ గోపాల్, ప్రధాన కార్యాలయ సిజిఎం మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఇ-పంట'లో నాణ్యమైన సమాచారం

- **వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వ్యవసాయ శాఖ సిబ్బంది ఇ-పంట వివరాల నమోదులో నాణ్యమైన సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీరావు ఆదేశించారు. ఇ-పంట, వ్యవసాయ డిజిటల్ అప్లికేషన్‌పై వీడియో కాన్ఫరెన్స్‌ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఇ-పంట సమాచారం ఎంతో కీలకమైన అంశమని తెలిపారు. ఖరీఫ్ పంటలను తప్పనిసరిగా ఈ ఏడాది నుంచి నమోదు చేయాలని, ఉద్యాన పంటల్లో అంతర పంటలను నమోదు చేసేటప్పుడు భూ విస్తీర్ణం మరోమారు నమోదు చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు. గట్ల మీద, చేలలో ఉన్న చెట్ల మొక్కలను నమోదు చేయాలని సూచించారు. ఉద్యాన పంటల నమోదు విషయంలో ఆ పంటల రకాల వివరాలు అప్‌లోడ్ చేయాలన్నారు. ఇప్పటి వరకూ 1,65,843 మంది రైతులతో 4,41,627 ఎకరాల విస్తీర్ణంలో ఇ-పంట నమోదు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు వ్యవసాయ సంచాలకులు విజయలక్ష్మి, ఉద్యాన సంచాలకులు వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ ఇంజినీర్ బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

284 సార్లు అర్జీలు ఇచ్చినా ఫలితం సున్నా

- **గతంలో ఇచ్చిన అర్జీల నకళ్లతో బాధితుడు నిరసన**

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

తన భూమి తనకు ఇప్పించండని ఓ రైతు కలెక్టరేట్‌లో 284 సార్లు అర్జీలు ఇచ్చాడు. ఫలితం లేకపోవడంతో గతంలో ఇచ్చిన అర్జీల నకళ్ల ను మెడలో వేసుకుని కలెక్టరేట్‌లో వినూత్న నిరసన తెలిపాడు. ఆ రైతు సోమవారం కలెక్టర్ ఆఫీస్ లో జరిగే సమస్యల పరిష్కార వేదికకు వచ్చాడు. ఈసందర్భంగా ఆయన చెప్పిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కదిరి పట్టణానికి చెందిన అంజనేయులు నల్లమాడ మండలం పూలగంపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 382-3, 383లో 2019లో 4.74 ఎకరాలను జక్కల వెంకటరావు అనే వ్యక్తి నుంచి కొనుగోలు చేశాడు. అయితే ఆయనకు పన్ బీ వచ్చే లోపే ఆ భూమి డబుల్ రిజిస్ట్రేషన్ జరిగింది. ఆ భూమికి వెంకటరమణ అనే వ్యక్తి కౌలు పత్రం సృష్టించి రెవెన్యూ అధికారులతో మిలాఖత్ అయి తన పేరిట ఆన్‌లైన్ రికార్డులు ఎక్కించుకున్నాడు. ఆ భూమిపై సర్వహక్కులు కలిగిన పత్రాలు ఉన్నప్పటికీ అక్రమదారుడైన వెంకటరమణ తనను ముప్పతిప్పలు పెడుతున్నాడని బాధిత రైతు అంజనేయులు వాపోయాడు. ఈవిషయమై తనకు న్యాయం చేయాలని పలుమార్లు తహశీల్దార్, ఆర్డీఓ, కలెక్టరేట్ లో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కు మొరపెట్టుకున్న నేటికీ ఫలితం కనిపించలేదని వాపోయాడు. తన దగ్గర ఉన్న పత్రాలను పరిశీలించి 285వ అర్జీకైనా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతున్నానన్నారు.

సగం ప్రపంచాన్ని నాశనం చేస్తాం

- **భారత్‌పై పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ తీవ్ర వాఖ్యలు**
- **ఖండించిన భారత్**

ఫ్లోరిడా : అమెరికా పర్యటనలో ఉన్న పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ భారత్‌పై తీవ్ర వాఖ్యలు చేశారు. పాక్ అణ్వాయుధ దేశమని, మేము మనిగిపోతున్నామని భావిస్తే సగం ప్రపంచాన్ని నాశనం చేస్తామని రెచ్చిపోయారు. భారత్ సింధు నదిపై డ్యామ్‌లు నిర్మిస్తే క్షిపణులు ఉపయోగించి పేల్చేస్తామని బెదిరించారు.. ఫ్లోరిడాలోని టంపాలో ఆ దేశ ప్రవాసుల సమావేశం జరిగింది. దీనికి హాజరైన మునీర్ భారత్‌పై మరోసారి తన అక్కసును వెళ్లగక్కారు.. కాశ్మీర్ పాకిస్తాన్‌కు జీవనాధారమని, భారత్ అంతర్గత వ్యవహారం ఎంతమాత్రం కాదన్నారు. అది ఎప్పటికీ పరిష్కారం కాని అంతర్జాతీయ సమస్య అని, ఇటీవల జరిగిన భారత్ , పాక్ ఘర్షణల్లో తమ దేశం దృఢంగా, బలంగా బదులిచ్చిందని, ట్రంప్ మధ్యవర్తిత్వం బాగా ఉపయోగపడిందని ఆయన్ని ప్రశంసించారు. భారత్ దురాక్రమణ చేస్తే తగిన విదంగా బదులిస్తామని చెప్పుకొచ్చారు.అయితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశం అనంతరం మునీర్ ఈ వాఖ్యలు చేయడం గమనార్హం...

ఘాటుగా స్పందించిన భారత్

పాక్ ఆర్మీ అధికారి మునీర్ వాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. దీనిపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ మునీర్ వాఖ్యలను ఖండించారు. కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని పునరుద్ఘాటించారు. ఢిల్లీ దేశ భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుందన్నారు. ఇలాంటి బెదిరింపులు పాక్ కు అలవాటేనన్నారు. అణ్వాయుధాలు ఉపయోగిస్తామని ప్రకటించడంపై తీవ్రంగా మండిపడ్డారు. సైన్యానికి ఉగ్రవాదులకు సంభందాలున్న పాక్‌లో అణ్వాయుధాలుండటం ప్రపంచానికే ప్రమాదమన్నారు. దీనిపై అంతర్జాతీయ సమాజం స్పందించాలన్నారు. అమెరికా నుండి మునీర్ ఈ వ్యాఖ్యలు చేయడం విచారకరమని, భారత్ అణు బెదిరింపులకు తల వంచదని జైస్వాల్ స్పష్టం చేశారు....

క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచి ఆఫీసు: 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్, హరిహర మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007. సెల్: 7625079146.
Ph.No.0863-2333064, Email: guntur@canfinhomes.com, CIN: L85110KA1987PLC008699

అనుబంధం-4-ఎ (రూల్ 9(1)కు నియమాలను చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన.

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు& హామీదారులుకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినది, దానిని **క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్., గుంటూరు** బ్రాంచి యొక్క అధీకృత అధికారిచేత భౌతిక స్వాధీనంచేసుకోబడినది. **శ్రీ షేక్ సుభాన్ (రుణగ్రహీత) & శ్రీమతి షేక్ హాఫియా (సహ-రుణగ్రహీత)** నుండి **క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** కుగల బకాయిగా **11.08.2025** నాటికి గల మొత్తాలు **రూ.13,25,148/- (రూపాయలు పదమూడు లక్షల ఇరవై ఐదు వేల నూటా నలభై ఎనిమది మాత్రమే)** లను దానిపై తదుపరి వడ్డీ& ఇతర చార్జీలతోసహా రికవరీచేయుట కొరకు, **02.09.2025న "ఎక్కడ ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన ఇ-వేలం నిర్వహించుట ద్వారా విక్రయించబడుతుంది. రిజర్వు ధర: **రూ.6,80,000/- (రూపాయలు ఆరు లక్షల ఎనభై వేలు మాత్రమే)** మరియు ధరావత్తు డిపాజిట్: **రూ. 60,000/- (రూపాయలు అరవై వేలు మాత్రమే).**

స్థిరాస్తి వివరణ:

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్-డిస్ట్రిక్ట్, ప్రత్తిపాడు మండలం,, ఈనమడల గ్రామ పంచాయతి, ఈనమడల, డోర్ నం.340-4సి1 ఆఫ్ ఈనమడల గ్రామం,పిఆర్ నం.13/15, ప్లాట్ నం.7 (పార్ట్) సౌత్, ప్లాట్ నం. 8(పార్ట్) నార్త్, విస్తీర్ణం 250చ.గ.ల కొన్న సైటు యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నం. సౌత్ పార్ట్ ఆస్తి, **పడమర:** మర్రి వాసు ఆస్తి, **ఉత్తరం:** ప్లాట్ నం.7 నార్త్ పార్ట్ ఆస్తి. ఈ సరిహద్దుల్లో 250చ.గ.లు లేదా 209.02 చ.మీ.ల విస్తీర్ణపు సైటు.

రుణభారాలు: నిల్.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& షరతులు క్యాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధికార వెబ్‌సైట్ **(https://www.canfinhomes.com/SearchAuction.aspx)** లో ఇవ్వబడినవి. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు లింకు: **www.bankeauctionwizard.com**

తేది:11.08.2025, ప్రదేశం:గుంటూరు. **సం/- అధీకృత అధికారి, క్యాన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

కెనరా బ్యాంక్ Canara Bank

(భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking సిండికేట్ Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద

REDEMPTION NOTICE

టు:

ఋణగ్రహీతలు: (1). M/s. సాయి చరణ్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ శ్రీనివాస్ బేతంచర్ల, తండ్రి: వెంకటేశ్వర్లు బి, 2వ లైన్, పట్టాభిపురం, గుంటూరు – 522006. **(2). శ్రీ శ్రీనివాస్ బేతంచర్ల, తండ్రి: వెంకటేశ్వర్లు బి**, 2వ లైన్, పట్టాభిపురం, గుంటూరు – 522006.

హామీదారు: శ్రీ. వి.ఎల్. నరసింహారావు నీలం, తండ్రి: నారాయణ, డి.నెం.5-60-2-36, అశోక నగర్, 4వ లేన్, గుంటూరు-522007.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ M/s. సాయి చరణ్ ట్రేడర్స్, **ప్రొప్రయిటర్: శ్రీ శ్రీనివాస్ బేతంచర్ల మరియు హామీదారు: శ్రీ వి.ఎల్. నరసింహారావు నీలం, తండ్రి: నారాయణ** వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 32,39,557.85 (అక్షరాల ముప్పై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల యాభై ఏడు రూపాయలు మరియు ఎనభై ఐదు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 29.09.2023 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేదీ. 14.12.2023** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **ఈనాడు** (తెలుగు) మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) రెండు వార్తాపత్రికలలో **తేది 21.12.2023** న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **05.08.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 44,76,497.21 (అక్షరాల నలభై నాలుగు లక్షల డెబ్బై ఆరు వేల నాలుగు వందల తొంభై ఏడు రూపాయల ఇరవై ఒక్క పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫల మైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫల మైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, చిలకలూరిపేట, పాత పోస్టాఫీసు రోడ్డు, గాంధీపేట, బ్లాక్ నెం. 7, డోర్ నెం.7-262 నందు శ్రీ బేతంచర్ల శ్రీనివాస్, తండ్రి: వెంకటేశ్వర్లు పేరునగల **101 చ॥గ॥ రెసిడెన్షియల్ ఇల్లు. హద్దులు డీడ్ ప్రకారం. టైటిల్ హోల్డర్: శ్రీ బేతంచర్ల శ్రీనివాస్, తండ్రి: వెంకటేశ్వర్లు.**

తేది: 05.08.2025, ప్రదేశం: విజయవాడ **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

इंडियन बैंक Indian Bank — इलाहाबाद ALLAHABAD

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజిమెంట్ బ్రాంచి, 5-1-679. సురభి ఆర్కేడ్, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్-500 001. ఫోన్: 040-24651169; ఇ-మెయిల్: : armbhyderabad@indianbank.co.in

అనుబంధం-4 (రూల్ 8(6)కు నియమాలను చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు)కు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినది/ చార్జ్‌చేయబడినది, దానిని ఇండియన్ బ్యాంక్, **స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజిమెంట్ బ్రాంచి, హైదరాబాద్,** సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిచేత **లాంఛనప్రాయ స్వాధీనంచేసుకోబడినది.** మరియు మెసర్స్ జ్యూపిటర్ అగ్రో ప్రాడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, **రిజిస్టర్డు ఆఫీసు:** 7-1-636/27ఎ, 2వ అంతస్తు, మోడల్ కాలనీ, ఎర్రగడ్డ, హైదరాబాద్-500 018 & డోర్ నం.5-35-304/బి2, 1వ అంతస్తు, మైత్రి నగర్, మెట్రో ఐడిఎ కూకట్‌పల్లి వెనుక, హైదరాబాద్-500 072. **మేనేజింగ్ డైరెక్టర్ & హామీదారు:** శ్రీ సానికొమ్ము తిరుపతి రెడ్డి, ఇ.నం.5-3-404 & 5-3-403/ఎ, ప్లాట్ నం.11, శేషాద్రి నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **డైరెక్టర్ & హామీదారు:** శ్రీమతి సానికొమ్ము రాజేశ్వరి, ఇ.నం.5-3-404 & 5-3-403/ఎ, ప్లాట్ నం.11 , శేషాద్రి నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **డైరెక్టర్ & హామీదారు:** శ్రీ యక్కల రామలింగ స్వామి, ఇ.నం.5-3-340/2, ప్లాట్ నం.28, సర్వే నం.87, లక్ష్మీనగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **డైరెక్టర్ & హామీదారు:** కీ॥శే॥ శ్రీ యక్కల సత్యనారాయణ, ఇ.నం.5-3-340/2, ప్లాట్ నం.28, సర్వే నం.87, లక్ష్మీనగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072 ల నుండి **ఇండియన్ బ్యాంక్, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజిమెంట్ బ్రాంచి, హైదరాబాద్,** సెక్యూర్డ్ క్రెడిటర్‌కు బకాయిగా, (06.08.2025 నాటికి) **రూ.4,55,20,646/- (రూపాయలు నాలుగు కోట్ల యాభై ఐదు లక్షల ఇరువై వేల ఆరు వందల నలభై ఆరు మాత్రమే)** లను రికవరీ కొరకు **10.09.2025** న "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది" ప్రాతిపదికన విక్రయించబడుతుంది.

తాకట్టు ఆస్తుల వివరాలు/ వివరణ: ఆస్తి నం.1: శ్రీ సానికొమ్ము తిరుపతి రెడ్డిచేత స్వంతమైన గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, గుంటూరు సిటీ, చంద్రమౌళి నగర్ లోగల డోర్ నం.7/సి, గుంటూరు గ్రామం యొక్క మున్సిపల్ డోర్ నం.5-91-38 (పాతది), కొత్త డోర్ నం.5-91-38/2, కీర్తి టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నం.101తో ఉమ్మడి హక్కులుతో ఈజిమెంట్స్ మొ॥వాటితోసహా దానిలో పూర్తి ఆర్.సి.సి. ఇంటిలో సరాసరి భాగంతో మరియు పూర్తి విస్తీర్ణం 943చ.గ.లు లేదా 788.48చ.మీ.లలో 42.8/6చ.గ.లు లేదా 35.84చ.మీ.ల విస్తీర్ణంతో విడదీయలేని& సూచించజాలని 1/22వ వాటాతో ఆస్తి యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** సిహెచ్. లక్ష్మి పార్వతి ఆస్తి-105'-0", పడమర: లక్ష్మి అపార్టుమెంట్ ఈ ఆస్తి యొక్క ప్రహారీ గోడ: 105'0", **ఉత్తరం:** 40అ.ల వెడల్పు మున్సిపల్ రోడ్: 81'0", దక్షిణం: యు. వెంకట లక్ష్మి & బి. గోపయ్య ఆస్తి: 81'0".

స్వాధీనతా రకం	లాంఛనప్రాయం
రిజర్వు ధర	Rs.30,79,000.00
ధరావత్తు	Rs.3,07,900.00
ఇ-వేలం తేది, సమయం	10.09.2025, 11:00 AM to 04:00 PM
ఆస్తి ఐడి నం.	IDIBSAMH0712211
ముందస్తు రుణభారాలు	నిల్

తాకట్టు ఆస్తుల వివరాలు/ వివరణ: ఆస్తి నం.2: శ్రీ సానికొమ్ము తిరుపతి రెడ్డిచేత స్వంతమైన గుంటూరు జిల్లా, గుంటూరు సబ్-డిస్ట్రిక్ట్, గోరంట్ల గ్రామపంచాయతి ఏరియా, కొరటిపాడు గ్రామం లో ప్లాట్ నం.6లో సంబంధిత డోర్ నం.109/ఎ, ఎక.9.13సెంట్లు మింజుమల్లె ఎక.2-29 1/2 సెంట్లు ఉత్తరం వైపు ఎక.1-14 3/2 సెంట్లులో 258చ.గ.లు లేదా 215.71చ.మీ.ల విస్తీర్ణంతో ఖాళీ ప్లాట్ మొత్తం. **సరిహద్దులు:** తూర్పు: కూనం ప్రభాకర్ రెడ్డికు చెందిన ప్లాట్ నం.5, 58-9అ.లు, పడమర: గుంటపల్లి బసవయ్య కు చెందిన ప్లాట్ నం.7, 58.6అ.లు, ఉత్తరం: కొమ్మినేని సాంబశివ రావు & ఇతరుల ల్యాండ్ బౌండ్రి 39.9అ.లు, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు సరిహద్దు 39.6అ.లు.

రిజర్వు ధర	Rs.90,44,000.00
స్వాధీనతా రకం	లాంఛనప్రాయం
ధరావత్తు	Rs.9,04,400.00
ఇ-వేలం తేది, సమయం	10.09.2025, 11:00 AM to 04:00 PM
ఆస్తి ఐడి నం.	IDIBSAMH0712212
ముందస్తు రుణభారాలు	నిల్

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు మా ఇ-వేలంసర్వీస్ ప్రొవైడర్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ **((https://baanknet.com)** ను దర్శించవలసిందిగా బిడ్డరుదారులకు సలహా ఇవ్వబడుచున్నది. సాంకేతిక సహాయం కొరకు దయచేసి హెల్ప్ డెస్క్ నం. 8291220220ను, ఇ-మెయిల్ ఐడి:support.ebkray@psballiance.com.ను మరియు సర్వీస్ ప్రొవైడర్స్ హెల్ప్ డెస్క్ లో అందుబాటులోగల ఇతర హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించవచ్చును. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి కొరకు మరియు ధరావత్తు స్థితి కొరకు, దయచేసి support.ebkray@psballiance.com. ను సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫోటోగ్రాఫ్ మరియు వేలం యొక్క నియమాలు& షరతుల కొరకు, దయచేసి దర్శించండి:(https://baanknet.com) మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన సందేహాల కొరకు, దయచేసి సంప్రదించండి హెల్ప్‌డెస్క్ నం. 8291220220.

వెబ్‌సైట్ (https://baanknet.com). తో ఆస్తి కొరకు సెర్చింగ్ చేయునప్పుడు పై పేర్కొన్న ఆస్తి ఐడి నంబరును వినియోగించుకోవలసిందిగా బిడ్డరుదారులకు సలహా ఇవ్వబడుచున్నది.

తేది: 08.08.2025 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: హైదరాబాద్ **ఇండియన్ బ్యాంక్.**

సంప్రదించు నంబర్లు: 1. శ్రీ రోహిత్ రంజన్- అధీకృత అధికారి-9304541787.
2. శ్రీ నిషాంత్ శుక్ల- బిఎం-9454488755.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

MANAPPURAM HOME FINANCE LTD.

గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PIC039179, యూనిట్ నెం.301 నుండి 315, మూడవ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("MAHOFIN") యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ *[యాక్ట్] 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తెలిపిన విధంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ యొక్క 9తో చదువబడే సదరు *[చట్టం] యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారని ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

క్ర సం	రుణగ్రహీత / సహ-రుణగ్రహీత పేరు / రుణ ఖాతా నెంబరు / బ్రాంచ్	సృష్టించబడిన వడ్డీకి సంబంధించి సెక్యుర్డ్ అస్సెట్ యొక్క వివరణ	డిమాండ్ నోటీసు పంపబడిన తేది & బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది
1	తాళం వరలక్ష్మి, తాళం శ్రీనివాసరావు, తాళం హరికృష్ణ / MHL00310016134 / విజయవాడ	ఆర్ఎస్ నెం.478/1, డోర్ నెం.3-46, అసిస్ట్ నెం.362, విస్తీర్ణం 242 చ.గ.లు, పల్లెర్లమూడి గ్రామం & గ్రామ పంచాయతీ ప్రాంతం, నూజివీడు మండలం, జిల్లా-ఏలూరు, పి.ఓ. పల్లెర్లమూడి, ఆంధ్రప్రదేశ్, పిన్: 521105. తూర్పు: బొట్ల సురేష్ ఇంటి స్థలం, పడమర: పామర్తి పాండు ఇంటి స్థలం, దక్షిణం: పంచాయతీ రోడ్డు, ఉత్తరం: తాళం శ్రీనివాసరావు మిలిగిన ఆస్తి.	14-05-2025 & Rs.721090/-	07-08-2025
2	తోట శ్రీను, తోట శకుంతల, సిరిసాల గోపీకృష్ణ / NLAP0031039207 / విజయవాడ	193.6 చదరపు గజాల విస్తీర్ణం, డోర్ నెం.3-107, ఆర్ఎస్ నెం. 236/2, అసిస్ట్ నెం.507, అనిగండ్లపాడు గ్రామం, అనిగండ్లపాడు గ్రామ పంచాయతీ ప్రాంతం, పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు, పి.ఓ.పెనుగంచిప్రోలు, జిల్లా-ఎన్టీఆర్, ఆంధ్రప్రదేశ్, పిన్-521190. తూర్పు: హైస్కూల్ రోడ్, పడమర: గ్రామ పంచాయతీ సిమెంట్ రోడ్, దక్షిణం: తోట కోటేశ్వరరావు ఆస్తి, ఉత్తరం: గొలుసు లక్ష్మీ భాయి ఆస్తి.	14-05-2025 & Rs.755983/-	07-08-2025
3	శీలం మర్థమ్మ, శీలం విజయకుమార్ / MHL00310007931 / విజయవాడ	డి.నెం.886/3, డోర్ నెం.5-157, అసిస్ట్ నెం.964, విస్తీర్ణం 145.2 చ.గ.లు, తూర్పు బాపట్ల, గ్రామ పంచాయితీ ప్రాంతం, హైదర్ పేట్ గ్రామం, తూర్పు బాపట్ల గ్రామం, బాపట్ల జిల్లా, బాపట్ల సబ్ రిజిస్ట్రీ, ఆంధ్రప్రదేశ్- 522101. తూర్పు: చేబ్రోలు భాస్కర రావు ఇల్లు & సైట్, పడమర: పంచాయతీ రోడ్డు, దక్షిణం: నూతలపాటి సుందరరావు ఇల్లు మరియు స్థలం, ఉత్తరం: చుక్కా రౌతమ్మ ఇల్లు మరియు స్థలం.	19-05-2025 & Rs.367382/-	07-08-2025
4	వెంకటరమణ కొండే, కొండే కృష్ణవేణి, కొండే కనకారావు / NLAP0116018604 / కోరుకొండ రోడ్, రాజమండ్రి	మొత్తం 195 చ.గ.ల విస్తీర్ణపు స్థలం, సర్వే నెం.610/1, డి.నెం.4-208, అసిస్ట్ నెం.959 బ్లాక్ నెం.4, కమ్మరగూడెం వీధి, పోలవరం గ్రామం, పోలవరం మండలం, ఏలూరు జిల్లా, గొంతేలమ్మ వీధి, పి.ఓ.పోలవరం, ఆంధ్రప్రదేశ్, పిన్: 534315. తూర్పు: 39అ.ల తొర్లపాటి సురేష్ ఇల్లు, పడమర: 39 కలూం గోతులు, దక్షిణం: 45.3 యార్డు రోడ్డు, ఉత్తరం: 45 అ.. పోలమటి చంటి సైట్.	19-05-2025 & Rs.403120/-	07-08-2025

తేది : 12 ఆగష్టు, 2025, ప్రదేశం : విజయవాడ **సం/- అధీకృత అధికారి మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

జెఎం ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్

JM FINANCIAL HOME LOANS

కార్పొరేట్ ఆఫీసు: 3వ అంతస్తు, సుషిష్ ఐటి పార్క్, ప్లాట్ నం.68ఇ, ఆఫ్ దత్తా పాద రోడ్, టాటా స్టీల్ ఎదురుగా, బోరివలి (ఈస్), ముంబయి-400 066.

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(4) మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్ 2002 (అనుబంధం 4) క్రింద.

ఏదైతే, క్రింది సంతకందారు జెఎం ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్ (ఇందు తదుపరి జెఎంఎఫ్‌హెచ్‌ఎల్‌ఎల్ గా పేర్కొనబడును) యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద, సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **డిమాండ్ నోటీసు** జారీచేసి, ఇందు దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులును, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా, నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. డిమాండ్ చేసిన మొత్తాలను రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు & సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సదరు రూల్స్ యొక్క రూల్ 8(1) తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని జెఎంఎఫ్‌హెచ్‌ఎల్‌ఎల్ తరపున క్రింది సంతకందారు స్వాధీనంచేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులును మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, దిగువ పేర్కొనబడిన ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది జెఎంఎఫ్‌హెచ్‌ఎల్‌ఎల్‌కు ఇందు దిగువ పేర్కొనబడిన మొత్తాలను దానిపై తదుపరి వడ్డీతోసహా చెల్లించుటకు లోబడి ఉంటుంది.

రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల చిరునామా & ఖాతా నం.	సెక్యూర్డ్ అసెట్ (స్థిరాస్తి) వివరణ	1. స్వాధీనతా తేది, 2. డిమాండ్ నోటీసు తేది, 3. నాటికి బకాయి మొత్తాలు రూ.లలో
1. జమి జోష్వ, 2. శ్రీ జమి జేమ్స్, 3. శ్రీమతి జమి శాంత్ ఏంజిల్, 4. శ్రీ షేక్ ఆరీఫ్, రుణ ఖాతా నం. HVIJ24000062746	కృష్ణా జిల్లా-ప్రస్తుతం ఏలూరు జిల్లా- నూజివీడు ఎన్ఆర్ఓ- అగిరిపల్లి మండలం-అమ్మవారిగూడెం గ్రామపంచాయతీ-అగిరిపల్లి గ్రామం-గజ్జల వారి వీధి-ఆర్.ఎస్.నం.542/1- పాత డోర్ నం.9/112- ప్రస్తుత డోర్ నం.4-11- ఇంటి పన్ను రసీదు ప్రకారం డోర్ నం.3-95- ఇందులోకి వచ్చును విస్తీర్ణం-411.4చ.గ.లు (తూర్పు వైపు), అన్ని ఈజిమెంట్ హక్కులుతో ఆర్‌సిసి భవన ఇంటితోపాటు ఆస్తి యొక్క పూర్తి విస్తీర్ణం 700చ.గ.లు, సరిహద్దులు: తూర్పు: పంచాయతి రోడ్డు, దక్షిణం: గజ్జల నరసింహ స్వామి ఆస్తి, పడమర: ఎగ్జిక్యూటంట్ యొక్క మిగతా ఆస్తి, ఉత్తరం: రాణిమేకల విజయ్ శంకర రావు& ఇతరుల ఆస్తి.	1) 07.08.2025, 2) 15.05.2025, 3) 12.05.2025 నాటికి బకాయి రూ. 12,99,290/- (రూపాయలు పన్నెండు లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల తొంభై మాత్రమే)

తేది: 12.08.2025, **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: ఆం.ప్ర. **జెఎం ఫైనాన్షియల్ హోమ్ లోన్స్ లిమిటెడ్.**

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

IKF FINANCE

హెడ్ ఆఫీసు: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
బ్యాంక్ ఇమెయిల్ ఐడి: auctions@ikffinapp.com, ఫోన్ నం.: 0866-2474644.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

అనుబంధం-4-ఎ (రూల్ 9(1)కు నియమాలను చూడండి)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2)& 8(6) కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తాకట్టు/చార్జ్‌చేయబడినవి, ఏదైతే, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచేత భౌతికంగా స్వాధీనంచేసుకోబడినవి. పట్టికలో పేర్కొన్నట్లుగా రుణగ్రహీతలు& హామీదారుల నుండి ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు మిగతా బకాయిలను రికవరీచేయుట కొరకు వాటిని ఇ-వేలంలో **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతాయి. రుణగ్రహీతలు మరియు హామీదారులు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు దానిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనం రకం, రిజర్వుధర మరియు ధరావత్తు డిపాజిట్ మరియు వేలం సమయం యొక్క వివరాలు కూడా దిగువ ఇవ్వబడినవి:

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారు పేరు: (1) మెసర్స్ ప్రసాద్ కన్‌స్ట్రక్షన్స్, ప్రతినిధియైన దీని యజమాని, చాగంటిపతి ప్రసాద్ తండ్రి వేంకటేశ్వర రావు, (2) చాగంటిపతి ప్రసాద్ తండ్రి వేంకటేశ్వర రావు, యజమాని ఆఫ్ మెసర్స్ ప్రసాద్ కన్‌స్ట్రక్షన్స్, ఇరువురి నివాసం: డోర్ నం.2-18, రామాలయం వీధి, రామవరప్పాడు, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా-521108. **(3) చాగంటిపతి వేంకటేశ్వర రావు తండ్రి కీ॥శే॥ శ్రీరాములు,** డోర్ నం.1-61, రామవరప్పాడు, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా-521108. **(4) చాగంటిపతి శ్రీనివాస రావు తండ్రి వేంకటేశ్వర రావు,** డోర్ నం.1-124, చాగంటిపతివారి వీధి, రామవరప్పాడు, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా-521108. **(5) చాగంటిపతి నాగరాజు తండ్రి వేంకటేశ్వర రావు,** డోర్ నం. 1-233, గాంధీనగర్ స్ట్రీట్, కాప్రా,ఈసిఐఎల్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రం.

పూర్తి బకాయి: రూ.4,58,28,493/- (రూపాయలు నాలుగు కోట్ల యాభై ఎనిమిది లక్షల ఇరువై ఎనిమిది వేల నాగులు వందల తొంభై మూడు మాత్రమే). 17.07.2025 నుండి వర్తించుతూ తదుపరి వడ్డీ& ఇతర చార్జీలు.

స్వాధీనతా స్థితి (నిర్మాణాత్మక/భౌతికం): భౌతికం స్వాధీనం.

ఆస్తి వివరణ

కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్, రామవరప్పాడు గ్రామపంచాయతి వద్దగల 977.75చ.గ.ల సైటుకుగాను విడదీయలేని& సూచించజాలని 44.77చ.గ.ల విస్తీర్ణంతో, 172.18చ.అ.ల కార్‌పార్కింగ్, 102.66చ.అ.ల ఉమ్మడి ఏరియా, 864.52చ.అ.ల ఫ్లింత్ ఏరియాతో "వేంకటేశ్వర రావు సరోజిని డ్రీమ్ హోమ్స్" యొక్క నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నం.402, సరిహద్దులు: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్, **ఉత్తరం:** ఫ్లాట్ నం.401.

రిజర్వు ధర: రూ. 42,00,000/-; **ధరావత్తు డిపాజిట్: రూ.4,20,000/-**

బిడ్ పెంపుదల మొత్తాలు: రూ.25,000/-; ధరావత్తు డిపాజిట్‌చేయు తేది: 26.09.2025న లేదా ముందుగా.
వేలం తేది& సమయం: 27.09.2025 & సమయం: మ॥ 12.30గం.ల నుండి మ॥ 01.00గం.లు వరకు.

ధరావత్తు డిపాజిట్ వివరాలు (ధరావత్తు) వివరాలు: ఇందు దిగువ పేర్కొన్న ఖాతా వివరాలకు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి రూపేనా ధరావత్తు మొత్తాన్ని డిపాజిట్‌చేయవలెను: ఖాతా నం.: **11520200015059,** ఐఎఫ్‌ఎస్‌సి: **ఎఫ్‌డిఆర్‌ఎల్0001152,** బ్యాంకు పేరు: **ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్,** బ్రాంచి: గవర్నర్‌పేట్, విజయవాడ-520 002 నం. ఎల్ఐఇఎన్ ఖాతా (ఆఫీసు ఖాతా)

సంప్రదించాల్సిన వ్యక్తి మరియు పరిశీలన తేది: **శ్రీ డి. శ్రీనివాస రావు,** మొబైల్ నం.**9866509585.** ఏదేని పని దినమున **15.09.2025** నుండి **20.09.2025** వరకు ఉ॥ **11.00**గం.ల నుండి సా॥ **4.00**గం.ల మధ్య.

అమ్మకం యొక్క వివరణాత్మక నియమ& నిబంధనల కొరకు, దయచేసి **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** వెబ్‌సైట్ లో ఇవ్వబడిన లింకు.**http://auctions@ikffinapp.com.**ను పరిశీలించండి.

తేది: 11.08.2025, ప్రదేశం: విజయవాడ. **సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్.**

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Home Finance

రిజిష్టర్డు ఆఫీసు : ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బంద్ర-కుర్ల కాంప్లెక్స్, బంద్ర (ఈస్ట్), ముంబయి - 400 051.
కార్పొరేట్ ఆఫీసు : ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరీ కుర్ల రోడ్డు, అంధేరీ ఈస్ట్, ముంబయి - 400 059.
బ్రాంచి ఆఫీసు : 54-20-1బి, యూనిట్ నం.4, మూడవ అంతస్తు, సూర్య ప్రకాశ్ స్క్వేర్, గురునానక్ కాలనీ, రెవెన్యూ వారు & నం. 2, విజయవాడ, ఆం.ప్ర - 520 007.

ఏదైతే, క్రింది సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, డిమాండ్ నోటీసులు జారీచేసి, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది. ఆ విధంగా మొత్తాలను తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందినందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని, దిగువ పేర్కొన్న తేదీలలో స్వాధీనంచేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌కు చెల్లింపులుచేయుటకు లోబడి ఉంటుంది.

రుణగ్రహీతలు సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై దృష్టిసారించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/రుణ ఖాతా నంబరు	ఆస్తి వివరణ / స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది / డిమాండ్ నోటీసులో మొత్తాలు (రూ.)	బ్రాంచి పేరు
1.	అబ్దుల్ అజీజ్ (రుణగ్రహీత), ఖమురున్నీసా (సహ-రుణగ్రహీత), ఎల్‌హెచ్‌విజెడబ్ల్యు 00001397246	**1వ ఐటెం:** నూరుద్దిన్‌పేట, రాజుపేట ఎదురుగా, మచిలీపట్నం, ఆం.ప్ర-521001 వద్ద వార్డు నం.5 వద్దగల 111 1/2 చ.గ.ల విస్తీర్ణంలో ఆర్‌సిసి రూఫ్డ్ భవనము, డోర్ నం. 5/147-1, కొత్త డోర్ నం.5/147-1 యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: మా సరిహద్దు గోడకు అవతల & మహ్మద్ యాఖుబ్ సైటు, దక్షిణం: మా సరిహద్దు గోడ అవతల & సయ్యద్ హాజి ఇల్లు & సైటు, పడమర: మా సరిహద్దు గోడ అవతల & మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: **2వ ఐటెం :** 2వ ఐటెం: 39 1/2 చ.గ.ల విస్తీర్ణంలో ఆర్‌సిసి భవనము, **సరిహద్దులు :** తూర్పు: మా సరిహద్దు గోడ అవతల & మహమ్మద్ యాఖూబ్ ఇల్లు& సైటు, దక్షిణం: 1వ ఐటెం: పడమర: మా సరిహద్దు గోడ అవతల & మున్సిపల్ రోడ్డు, ఉత్తరం: మహ్మద్ రహమతుల్లా బేగ్ యొక్క ఖాళీ సైటు, పై రెండు సైట్లును కలుపుట ద్వారా పూర్తి విస్తీర్ణం 151 చ.గ.లుతోపాటు దినిలో నిర్మించిన అన్ని భవనాలు& నిర్మాణాలుతోసహా. **స్వాధీనతా తేది : 06.08.2025.**	21-05-2025 Rs. 19,73,329/-	విజయవాడ
2.	పొనుగుమాటి వేంకటేశ్వర రావు (రుణగ్రహీత), పొనుగుమాటి వంశి రాజ్ కుమార్ (సహ-రుణగ్రహీత), ఎల్‌హెచ్‌యుజెడబ్ల్యు 00001509910	పెనమలూరు గ్రామపంచాయతి & మండలం, కంకిపాడు ఎస్ఆర్ఓ కృష్ణా జిల్లా, ఎపి పెనమలూరు, విజయవాడ, ఆం.ప్ర-521137 వద్ద ప్రైమరీ హెల్త్ కేర్ వద్దగల డోర్ నం.10-51 దగ్గర, 193.60చ.గ.లకుగాను 135.86చ.గ.ల విస్తీర్ణంతో ఆర్ఎస్ నం.238 యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు :** ఉత్తరం: పంచాయతి రోడ్డు, దక్షిణం: కొత్తూరి లారెన్స్ ఆస్తి, తూర్పు: బొంగలూరి మోహన్ ఆస్తి, పడమర: పంచాయతి రోడ్డు / **స్వాధీనతా తేది : 06.08.2025.**	21-05-2025 Rs. 3,34,595/-	విజయవాడ
3.	పొనుగుమాటి వేంకటేశ్వర రావు (రుణగ్రహీత), పొనుగుమాటి వంశి రాజ్ కుమార్ (సహ-రుణగ్రహీత), ఎల్‌హెచ్‌యుజెడబ్ల్యు 00001509940	పెనమలూరు గ్రామపంచాయతి & మండలం, కంకిపాడు ఎస్ఆర్ఓ కృష్ణా జిల్లా, ఎపి పెనమలూరు, విజయవాడ, ఆం.ప్ర-521137 వద్ద ప్రైమరీ హెల్త్ కేర్ వద్దగల డోర్ నం.10-51 దగ్గర, 193.60 చ.గ.లకుగాను 135.86 చ.గ.ల విస్తీర్ణంతో ఆర్ఎస్ నం.238 యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు :** ఉత్తరం: పంచాయతి రోడ్డు, దక్షిణం: కొత్తూరి లారెన్స్ ఆస్తి, తూర్పు: బొంగలూరి మోహన్ ఆస్తి, పడమర: పంచాయతి రోడ్డు/ **స్వాధీనతా తేది : 06.08.2025.**	21-05-2025 Rs. 17,572/-	విజయవాడ

పై పేర్కొన్న రుణగ్రహీతలు / హామీదారులుకు బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడుచున్నది, లేని పిమ్మట సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8&9 క్రింద నియమాల ప్రకారం, తాకట్టుపెట్టబడిన ఆస్తులు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత విక్రయించబడుతుంది.

తేది : ఆగస్టు 12, 2025 **అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ, మచిలీపట్నం. **ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**

25 మంది కాకర్లవలస గిరిజనులపై బైండోవర్

ప్రజాశక్తి-రామభద్రపురం

విజయనగరం జిల్లా రామభద్రపురం మండల పరిధిలోని మిర్తి వలస పంచాయతీ కాకర్లవలస గిరిజనులపై సెక్షన్107 ప్రకారం బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తహశీల్దార్ అజురఫీజాన్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎంఎస్ఎంఇ పార్కు పనులకు ఆటంకం కలిగించడం, తరచూ ఆ ప్రాంతంలో వివాదాలు సృష్టించడంతో 25 మంది గిరిజనులపై బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు. సుమారు వంద మీటర్లలోపు గుంపులుగా గుమిగూడినా, వివాదాలు సృష్టించినా క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. మేరకు గిరిజనులకు నోటీసులు స్థానిక పోలీస్ స్టేషన్ ద్వారా పంపిస్తున్నట్లు తెలిపారు. ఎంఎస్ఎంఇ పార్కుకు తమ సాగు భూములను లాక్కోవద్దని గిరిజనులు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో అధికారులు ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమయ్యారు.

ప్రమాదమని తెలిసినా.. తప్పని ప్రయాణం

ప్రజాశక్తి - కొమరాడ

ఈ సీజన్లో నదిలో ప్రయాణం చేయడం అందులో నడుచుకొని వెళ్లడం ప్రమాదకరమని తెలిసినా చదువుల కోసం తప్పని పరిస్థితుల్లో విద్యార్థులు నదిలో ప్రమాదకరంగా రాకపోకల సాధించాల్సిన దుస్థితి వారిది. కొమరాడ మండలంలోని నాగావళి నది అవతల వైపు ఉన్న కొట్టు తొడుము గ్రామానికి చెందిన విద్యార్థులు కొమరాడలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌కు చదువు కోసం రావాల్సి ఉంది. గతంలో నదిలో నీటి ప్రవాహం తక్కువగా ఉండడంతో నడుచుకొని వచ్చేవారు. ఇటీవల పడిన వర్షాలకు నీటి ప్రవాహం పెరిగిన సమయంలో పడవ సదుపాయం ఉండేది. ప్రస్తుతం వరద ఉధృతి స్వల్పంగా తగ్గడంతో పడవ నడిపేందుకు వీలు లేకపోవడంతో పడవను నడపడం లేదు. దీంతో నడుం లోతులో నీరు ప్రవహిస్తున్న ప్రమాదకర పరిస్థితిలో అక్కడ విద్యార్థులు నదిని దాటుకుని వచ్చి చదువు కోసం ప్రమాదకరంగా నడుచుకొని రావాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ ప్రాంతంలో నదిపై రాకపోకలు చేసేందుకు వంతెన అవసరం ఉన్నప్పటికీ వంతెన నిర్మాణం మధ్యలో నిలిచిపోవడంతో ఇక్కడ ప్రజలు, విద్యార్థులు అన్ని వర్గాల వారు రాకపోకలు చేసేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి ప్రజలకు అవసరమైన వంతెన నిర్మాణం పూర్తి చేసి నదిలో రాకపోకలు చేయకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

మరో 476 పార్టీల రద్దుకు ఇసి చర్యలు..

న్యూఢిల్లీ: చట్టబద్ధమైన నిబంధనలను ఉల్లంఘించే రాజకీయ పార్టీలపై ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు చేపడుతోంది. దేశవ్యాప్తంగా మరో 476 పార్టీలను రద్దు చేసే దిశగా చర్యలను మొదలు పెట్టినట్టు ఇసి వెల్లడించింది. ఇటీవల 334 పార్టీలను రద్దు చేసిన ఇసి తాజాగా రెండో రౌండ్‌లో మరో 476 పార్టీలను గుర్తించి.. వాటిపై వేటు వేసే ప్రక్రియను కొనసాగిస్తోంది. తాజాగా డీలిస్ట్ చేసేందుకు గుర్తించిన పార్టీల జాబితాలో తెలంగాణ నుంచి 9 పార్టీలు, ఏపీ నుంచి 17 పార్టీలు ఉన్నట్టు పేర్కొంది. ఈ మేరకు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వారీగా జాబితాను విడుదల చేసింది. ఎన్నికల వ్యవస్థను క్లీన్ చేసేందుకు చేపట్టిన సమగ్రమైన వ్యూహాల్లో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు ఈసీ పేర్కొంది.

మైనారిటీలకు భద్రతేదీ?

- క్రైస్తవులపై పెరుగుతున్న దాడులు
- బిజెపి పాలిత రాష్ట్రాల్లో పరిస్థితులు ఆందోళనకరం
- మొన్న ఛత్తీస్‌గఢ్‌లో.. నేడు ఒడిశాలో..

ఒడిశాలోని జలేశ్వర్‌లో భజరంగ్‌దళ్ గూండాల చేతిలో దాడికిగురైన నన్స్

భువనేశ్వర్ : భారత్‌లో మైనారిటీలకు భద్రత కరువైంది. వారిపై దాడులు నిత్యకృత్యమవుతున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లో క్రైస్తవ మతానికి చెందిన మత బోధకులు, నన్‌లను హిందూత్వ శక్తులు లక్ష్యంగా చేసుకుంటున్నాయి. మతమార్పిడులకు పాల్పడుతున్నారంటూ నిరాధార ఆరోపణలతో వారిపై దాడులకు దిగుతున్నాయి. ఈ కాషాయశక్తులకు వంత పాడుతున్న కమలం పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు.. బాధితులైన నన్‌లు, పాస్టర్లపై కేసులు పెడుతూ వారిని అరెస్ట్ చేస్తున్నాయి. ఇవే ఆరోపణలతో హిందూత్వ శక్తులు ఇద్దరు నన్‌లను ఛత్తీస్‌గఢ్‌లో అరెస్ట్ చేయించాయి. ఆదివాసీ ప్రజలు సైతం నన్స్ తప్పేది లేదని చెప్తున్నా.. అక్కడి బిజెపి ప్రభుత్వం వారిని వేధించింది. ఇది దేశవ్యాప్తంగా తీవ్ర చర్చగా మారింది. ఈ ఘటన మరవకముందే ఒడిశాలోనూ మరొక ఘటన చోటు చేసుకున్నది. క్రైస్తవ మతబోధకులు, నన్‌లపై కమలం పార్టీ శ్రేణులు దాడికి దిగాయి. వారిని దూషిస్తూ ఇష్టం వచ్చినట్టు కొట్టాయి. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాడి ఘటనను క్రైస్తవ సంఘాలు ఖండించాయి. నిందితులపై కఠిన చర్యలకు డిమాండ్ చేశాయి. బాలాసోర్ జిల్లాలోని జలేశ్వర్ పారిష్ పరిధిలోని గంగాధర్ గ్రామం సమీపంలో ఈనెల 6న ఈ ఘటన జరిగింది. దాదాపు 70 మందితో కూడిన ఓ మూక.. ఇద్దరు క్యాథలిక్ మతబోధకులు, ఒక మతగురువు, ఇద్దరు నన్‌లను చుట్టుముట్టి దాడి చేశాయి. వారు సమీపంలోని క్యాథలిక్ ఇంట్లో జరిగిన మతపరమైన కార్యక్రమానికి హాజరయ్యారు. రాత్రి 9 గంటల సమయంలో వారు తిరిగి వస్తున్న తరుణంలో దుండగులు దాడికి దిగారు. దారుణంగా దూషించారు. గాయపర్చారు. నన్‌లను కొందరు మహిళలు సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్లారు. మతబోధకులు మరింత హింసకు గురయ్యారు. ఫాదర్ లిజో మొబైల్ ఫోన్‌ను దుండగులు బలవంతంగా లాక్కున్నారు. దాడికి పాల్పడిన మూకలోనివారిలో చాలా మంది బయటివారని కొందరు సాక్షులు తెలిపారు.ఈ దాడిని క్యాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఇండియా (సిబిసిఐ) తీవ్రంగా ఖండించింది. క్రైస్తవులపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసింది. నేరస్థులను త్వరగా గుర్తించి, వారిపై విచారణ జరపాలని డిమాండ్ చేసింది. మైనారిటీలపై పెరుగుతున్న దాడుల పట్ల మేధావులు, ఇతర క్రైస్తవ సంఘాలు కూడా తీవ్రంగా స్పందించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోకపోతే కోర్టులు, మానవ హక్కుల సంఘాలను ఆశ్రయిస్తామని తెలిపాయి.

వంగర కెజిబివికి రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు

ప్రజాశక్తి-వంగర

విజయనగరం జిల్లాలోని వంగర మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం రాష్ట్రస్థాయి 'ఉత్తమ పాఠశాల అవార్డు' పొందింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మొత్తం 352 కెజిబివిలలో, విద్యార్థుల శాతం, వార్షిక హాజరు, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సరాసరి మార్కులు, ఇతర నాణ్యత ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేసినటాప్ 10 పాఠశాలల్లో వంగర కెజిబివి ఒకటిగా నిలిచింది. గత విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థులు సాధించిన అత్యధిక ఉత్తీర్ణతశాతం, గరిష్టంగా వచ్చిన గణాంకాల ఆధారంగా ఈ గుర్తింపు లభించింది. ఈనేపథ్యంలో, వంగర కెజిబివి ప్రిన్సిపాల్, సిబ్బందిని ఆగస్టు 15వతేదీన నిర్వహించనున్న అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి విజయవాడ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖమంత్రి లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందజేయ నున్నారు. అవార్డు రావడం పట్ల పాఠశాల సిబ్బందిని, విద్యాశాఖ, సమగ్ర శిక్ష అధికారులను కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ అభినందించారు. పాఠశాల సిబ్బందితని డిఇఒ మాణిక్యంనాయుడు, సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టుసమన్వయకర్త ఎ.రామారావు అభినందించారు.

ఢిల్లీ - వాషింగ్టన్ సర్వీసులు రద్దు

- ఎయిరిండియా నిర్ణయం

న్యూఢిల్లీ: ప్రముఖ విమానయాన సంస్థ ఎయిరిండియా సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ నుంచి అమెరికా రాజధాని వాషింగ్టన్ డిసి కి నడిచే విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 1 నుంచి సర్వీసుల రద్దు అమల్లోకి వస్తుందని తెలిపింది. నిర్వహణాపరమైన కారణాలతోనే సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు తన ప్రకటనలో పేర్కొంది. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఎయిరిండియా తన ఫ్లీట్‌లోని 26 బోయింగ్ 787 విమానాలకు రెట్రోఫిటింగ్ పనులను గత నెలలో ప్రారంభించింది. ఈ ఆధునికీకరణ ప్రక్రియ 2026 చివరి వరకు కొనసాగనుంది. ఈ సమయంలో పలు విమానాలు సేవలకు అందుబాటులో ఉండవు. ఇతర సర్వీసులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూసేందుకే ఈ మార్గంలో సేవలను నిలిపివేస్తున్నామని ఎయిరిండియా తెలిపింది. ఇప్పటికే సెప్టెంబర్ 1 తర్వాత వాషింగ్టన్ డీసీకి వెళ్లేందుకు టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులను సంప్రదించి, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని ఎయిరిండియా హామీ ఇచ్చింది. ప్రయాణికుల ఇష్టప్రకారం ఇతర విమానాల్లో సీట్లు కేటాయించడం లేదా టికెట్ డబ్బును పూర్తిగా వాపసు చేయడం వంటి ఆప్షన్లు అందిస్తామని తెలిపింది. డైరెక్ట్ ఫ్లైట్ రద్దయినా ప్రయాణికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎయిరిండియా పేర్కొంది. తమ భాగస్వామ్య విమానయాన సంస్థలైన అలస్కా ఎయిర్‌లైన్స్, యునైటెడ్ ఎయిర్‌లైన్స్, డెల్టా ఎయిర్‌లైన్స్ ద్వారా న్యూయార్క్ (జేఎఫ్‌కే), నెవార్క్ (ఈడబ్ల్యూఆర్), చికాగో, శాన్ ఫ్రాన్సిస్కోల మీదుగా వాషింగ్టన్ డీసీకి వన్-స్టాప్ విమాన సేవలు యథావిధిగా అందుబాటులో ఉంటాయని స్పష్టంచేసింది. ఉత్తర అమెరికాలోని టొరంటో, వాంకోవర్‌తో సహా మరో ఆరు నగరాలకు నాన్‌స్టాప్ సర్వీసులు కొనసాగుతాయని ఎయిర్ ఇండియా తెలిపింది.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT GUNDLUPET

O.S. No. 94/2020

PLAINTIFFS : M. Sulochana & another

-V/s-

DEFENDANTS: M. P. Renu & Others

DEFENDANT No. 6 : Kanna Paneendra, S/o K. Lakshmi Narayana, Aged about 38 years,Residing at No.27-06-32, 5th Line, Kannavurithota, Gunturu, Andrapradesh State

DEFENDANT No. 7 : Sharath Babu, S/o Sri. N. M. Ram Rao, Aged about 56 years, Residing at No.12-19-120, Kothapet, Gunturu, Andrapradesh State

NOTICE

Take notice that the plaintiff has filed the above case against coparceners i.e., defendants No 1 to 5 for partition and separate possession with respect to schedule properties. You are also purchaser of the schedule property. Hence you all made parties as defendants in the above case. Since you are residing at the above mentioned address, notice is taken to you to appear either in person or through an advocate to contest the claim of the plaintiffs. The next date of hearing for your appearance is fixed on **01/09/2025.** If you failed to appear before the Hon'ble court on the said date, the Hon'ble court will proceed with the case in your absence, You are bound by the orders by Hon'ble court.

SCHEDULE

An extent of 3 acre 9 guntas out of 6 acres 18 guntas of agricultural dry land in bearing Sy. No. 221, situated in Hirikati Village, Beguru Hobli, Gundlupete Taluk, and bounded on: **East by :** Remaining land of Sy. No. 221 sold to Sri. Sharath Babu, **West by:** Land of Sri. Subbanna son of Sri. Honnappa, **North by :** Land of Kumar, **South by :** Road.

By order of the Court, Chief Ministerial Officer, Senior Civil Judge and JMFC, Court Gundlupet
Advocate for LRS of Defendant No. 1 & 5

మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం..

- ఏడుగురు మృతి

పూణే: మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పూణెలోని చకన్ ప్రాంతంలో పికప్ వ్యాను అదుపుతప్పి లోయలోకి పడిపోయింది. ఈ దుర్ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు. పింప్రి చించ్వాడ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాపల్‌వాడి గ్రామానికి చెందిన పలువురు మహిళలు, చిన్నారులు శ్రావణమాసం సోమవారం సందర్భంగా కుందేశ్వర్ ఆలయానికి బయల్దేరారు. అయితే, డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో వ్యాన్ అదుపుతప్పి రోడ్డు పక్కన 30 అడుగుల లోతులోకి పడిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పింప్రి చించ్వాడ్ పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రులకు తరలించారు.

పోక్సో కేసులో నిందితుడికి యావజ్జీవం

ప్రజాశక్తి-హిందూపురం (సత్యసాయి జిల్లా)

ఎనిమిదేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ అనంతపురం పోక్సోకోర్టు న్యాయమూర్తి చిన్నబాబు సోమవారం తీర్పు వెల్లడించారు. ఇందుకు సంబంధించి హిందూపురం అప్ గ్రేడ్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కర్నాటక రాష్ట్రం గౌరీబిదనూరు తాలూకా నామగుండ్లు గ్రామానికి చెందిన మంజులకు ఇద్దరు కుమార్తెలు కాగా జీవనోపాధి కోసం హిందూపురం మండలం తూముకుంటలో ఉన్న తన సొంత అక్క రత్నమ్మ ఇంటికి వచ్చింది. రత్నమ్మ భర్త గంగాధర ఇంతకు మునుపే రెండు కేసులలో జైలుకు పోయి వచ్చాడు. గంగాధర్ ప్రతి రోజూ మంజుల కుమార్తె ను పొలం దగ్గరికి పోయి వస్తాము రా, నీకు ఏమైనా బయట తినడానికి కొనిస్తాను అని పిలిచేవాడు. ఇతనిని చూసి మంజుల, ఆమె 8 ఏళ్ల కూతురు భయపడేవారు. గత ఏడాది ఆగస్టు 2న గంగాధర్ ఆ చిన్నారిని పొలం వద్దకు వెళదామని పిలుచుకుపోయి బలాత్కారం చేశాడు. అనంతరం హత్యకేసి సమీపంలోని పెన్నా నదిలో పూడ్చి పెట్టాడు. గంగాధర్ ఒక్కడే ఇంటికి రావడంతో బాధితురాలు తల్లి మంజులతో తోపాటు స్థానికులు, బంధువులు చిన్నారి గురించి ప్రశ్నించారు. తాను ఎప్పుడు పిలిచినా ఆ పాప రాకపోవడంతో గొంతు నులిమి చంపి పెన్నా నది లో పూడ్చినట్లు అంగీకరించాడు. దీంతో బాలిక తల్లి హిందూపురం రూరల్ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుడి అరెస్టు చేశారు. సంబంధిత కేసు అనంతపురం పోక్సో న్యాయస్థానంలో విచారణకు రాగా న్యాయమూర్తి 17 మంది సాక్షులను విచారించారు. నేరం రుజువు కావడంతో నిందితుడికి యావజ్జీవ కారాగారా శిక్ష, రూ.10 వేల జరిమానా, మృతదేహాన్ని పూడ్చిపెట్టి సాక్షాన్ని తారుమారు చేసినందుకుగాను ఐదేళ్ల జైలుశిక్ష, వెయ్యిరూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీలు ఈశ్వరమ్మ, సుజన, లక్ష్మీనారాయణ వాదించారు. నిందితుడికి శిక్ష పడటంలో నైపుణ్యత కనబరిచిన ఏఎస్ఐ శ్రీనివాసులు,కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున, కానిస్టేబుల్ పవన్ కుమార్‌ను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

దేశంలో సాధారణ వర్షపాతం నమోదు

- ఆగస్టు, సెప్టెంబర్‌లో అధికంగా వర్షాలు : ఐఎండి అంచనా

న్యూఢిల్లీ : ఈ రుతుపవన కాలంలో ఇప్పటి వరకూ దేశంలో సాధారణ వర్షపాతం నమోదైంది. రాష్ట్రాల వారీగా ఈ వర్షపాత నమోదు చాలా అసమానంగా ఉంది. కొన్ని రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచెత్తగా, మరికొన్ని రాష్ట్రాల్లో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. రుతుపవనాల కాలంలో రెండో భాగం ఆగస్టు - సెప్టెంబర్‌ల్లో దేశవ్యాప్తంగా సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి అంచనా వేసింది. జూన్ 1 నుంచి ఈ నెల 10 వరకూ దేశంలో వర్షపాత వివరాలను భారత వాతావరణ శాఖ (ఐఎండి) సోమవారం విడుదల చేసింది. దేశంలో సాధారణ వర్షపాతం 535.6 మిల్లీమీటర్లు కాగా, ఈ మధ్య కాలంలో దీనికి కొంచెం ఎక్కువగా 539 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. దేశంలో 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు గాను 25 రాష్ట్రాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. మరో ఐదులో సాధారణం కంటే ఎక్కువ, మరో ఐదులో సాధారణం కంటే తక్కువ నమోదైంది. మిగిలిన ఒకటి (లధక్)లో అతిభారీ వర్షపాతం నమోదైంది. జూన్ 1 నుంచి ఆగస్టు 10 వరకూ ఏ రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతంలోనూ లోటు వర్షపాతం నమోదు కాలేదని ఐఎండి తెలిపింది. జార్ఖండ్, ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అధిక వర్షపాతం (సాధారణం కంటే ఎక్కువ) నమోదైంది. అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, సిక్కిం, బీహార్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది.

లధక్‌లో అతి భారీ (సాధారణం కంటే దాదాపు 115 శాతం అధికం) వర్షపాతం నమోదైంది. మిగిలిన 25 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. దేశం యావత్తు సాధారణ వర్షపాతం నమోదైనట్లుగా కనిపిస్తున్నా ప్రాంతాల వారీగా అనేక అసమానతలు, వైవిధ్యాలు ఉన్నాయని ఐఎండి తెలిపింది. ఉదాహరణకు జులై చివరి నుంచి ఆగస్టు ప్రారంభం వరకూ దేశరాజధాని ప్రాంతం (ఎన్‌సిఆర్)లో భారీ వర్షాలు, నీటి ఎద్దడిని ఎదుర్కొందని తెలిపింది. పశ్చిమ హిమాలయాల్లోని హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో సాధారణ జీవితం అస్తవ్యస్తంగా మారిందని తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

సుమారు రూ.67.36 లక్షల విలువ గల 5 పనులకు నిట్ నెం. 30, 31, 33, 34 మరియు 35/EE/R&B/GNT/2025-26, తేది: 05-08-2025 ద్వారా ఆహ్వానింపబడుచున్నవి. వివరములకు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in నందు చూడగలరు టెండర్లు దాఖలు చేయుటకు చివరి తేది: 20-08-2025, సా. 3.30 గం.ల వరకు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ.) డివిజను, గుంటూరు

DIPRNo: 17239/CL/ADVT/1/1/2021-22

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : వైజాగ్, డి.నెం. 30-15-169, 1వ అంతస్తు, కెఎన్ టవర్, సరస్వతి పార్క్ దగ్గర, దాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020.

ఉద్దేశించిన అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం

వీరికి :

మెస్సర్స్ పార్థ సారథి కాటన్ ట్రేడర్స్, షాప్ నెం.6, భవరి శెట్టి వారి వీధి, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా - 522403. **శ్రీ యక్కాల పూర్ణచంద్రరావు,** 1-45-51, స్టేషన్ రోడ్డు, సత్తెనపల్లి, గుంటూరు - 522043. **కుమారి యక్కాల పద్మావతి,** 1-4-51, స్టేషన్ రోడ్డు, సత్తెనపల్లి, గుంటూరు - 522043.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4) & 13(8) ప్రకారం సెక్యూర్డు ఆస్తుల అమ్మకం

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ శాస్త్ర సెంటర్, విజయవాడ వారు జారీ చేసిన **01.08.2023** నాటి నోటీసు మరియు **తేది.13.10.2023న** దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన **తేది.13.10.2023** నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము. సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/ తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

సెక్యూరిటీల వివరములు

కొల్లేటరల్ సెక్యూరిటీ : డాక్యుమెంట్ నెం.211/2011, తేది.12.01.2011 ప్రకారం శ్రీమతి యక్కాల పద్మావతి భర్త: యక్కాల పూర్ణ చంద్రరావు, గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మున్సిపాలిటీ, కస్తూరిబా గర్ల్స్ జూనియర్ కాలేజ్ మీదుగా, రైల్వే స్టేషన్ రోడ్డు, లార్డ్ వెంకటేశ్వర స్వామి గుడి ఎదురు ఏరియా, కొత్త డోర్ నెం.3-9-11, పాత డోర్ నెం.1349, వార్డు నెం.2, సత్తెనపల్లి డి.నెం.218/బి2 వద్ద 331.00 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు:** 12 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** అమ్మకందారుని ప్రహరీ గోడ, **పడమర :** రైల్వే స్టేషన్ రోడ్డు, **ఉత్తరం :** సయ్యద్ మొహిద్దీన్ ఖాన్ గారి ఆస్తి.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా చెల్లించవలసిన **రూ.3,10,71,595.17 పై** (అక్షరాల మూడు కోట్ల పది లక్షల డెబ్బై ఒక్క వేల ఐదు వందల తొంభై ఐదు రూపాయల పదిహేడు పైసలు మాత్రమే) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 01-08-2025 — **సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం: విశాఖపట్నం — **పంజాబ్ నేషనల్ బ్యాంక్**

ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్..

- నాలుగు గంటలు తల్లడిల్లి మహిళ మృతి

ముంబయి: ఇంటి సమీపంలో ఆమెపై చెట్టుకొమ్మ విరిగిపడింది. ఈ ఘటనలో ఆ మహిళ తీవ్రంగా గాయపడింది. దాంతో ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు అంబులెన్స్‌లో బయలుదేరారు. అయితే మార్గమధ్యలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. గంటల తరబడి ట్రాఫిక్ క్లియర్ కాలేదు. దాంతో ఆ మహిళ నరకయాతన పడి ప్రాణాలు కోల్పోయింది. మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లాలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. పాల్ఘర్ జిల్లాలోని మధుకర్ నగర్‌కు చెందిన 49 ఏళ్ల మహిళ ఛాయా పూరవ్‌పై ఆమె ఇంటి సమీపంలోనే జూలై 31న చెట్టు కొమ్మ విరిగిపడింది. ఈ ఘటనలో ఆమె తలకు, పక్కటెముకలకు, భుజాలకు తీవ్ర గాయాలయ్యాయి.

పాల్ఘర్ జిల్లాలో అత్యవసర చికిత్స అందించే ట్రామా కేర్ సెంటర్ అందుబాటులో లేదు. దాంతో స్థానిక వైద్యులు ఆమెను మెరుగైన చికిత్స కోసం 100 కిలోమీటర్ల దూరంలో ముంబైలో ఉన్న హిందూజా ఆస్పత్రికి తరలించాలని సూచించారు. సాధారణంగా అక్కడికి వెళ్లేందుకు రెండున్నర గంటల సమయం పడుతుంది. అందుకే వైద్యులు ఆమెకు ఆ సమయానికి సరిపడా అనస్థీషియా ఇచ్చి, మధ్యాహ్నం 3 గంటల సమయంలో అంబులెన్స్ ఎక్కించారు. ఆమెతోపాటు ఆమె భర్త కౌశిక్ కూడా అంబులెన్స్‌లో బయలుదేరారు. జాతీయ రహదారి-48పై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దాంతో సాయంత్రం 6 గంటలు అయినా అంటే మూడు గంటలు గడిచినా వారు ఆస్పత్రికి చేరుకోలేకపోయారు. అప్పటికే అనస్థీషియా ప్రభావం తగ్గడంతో నొప్పులు భరించలేక ఆమె నరకయాతనపడింది. అప్పటికీ ట్రాఫిక్ జామ్ ఇంకా క్లియర్ కాకపోవడంతో రాత్రి 7 గంటలప్పుడు మార్గమధ్యలో మీరా రోడ్‌లోని ఆర్బిట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మరణించినట్లు చెప్పారు. అరగంట ముందుగా తీసుకొచ్చి ఉంటే ఆమె ప్రాణాలు దక్కేవని వైద్యులు చెప్పారంటూ మతురాలి భర్త కౌశిక్ కన్నీటి పర్యంతమయ్యారు.

homefirst
We'll take you home

Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC240703
Website: homefirstindia.com Phone No.: 18003008425
Email ID: loanfirst@homefirstindia.com

అనుబంధం-IV-A [రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు. సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా కాలమ్ (II) ప్రకారం దిగువ వివరించిన స్థిరాస్తులు కాలమ్ (III) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనాఖా/చార్జ్ చేసినవి, దిగువ ఇచ్చిన వివరాలు గల బకాయిలు ప్లస్ వడ్డీ తెలిసిన మేరకు మరియు బకాయిలు తిరిగిచెల్లించుటలో విఫలమైనందున హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకోబడి, సదరు ఆస్తి/లు విక్రయం ద్వారా తెలిసిన మేరకు బకాయిలు ప్రతిపాదిస్తూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద అధికారాం అధ్యాయనం చేస్తూ దిగువసంతకందారుడు "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి మీద" మరియు "ఏది ఏమైనా ఆ విధంగా" దిగువ వివరించిన విధంగా విక్రయించబడును. హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్‌కు బకాయిలు కాలమ్ (I) ప్రకారం ఋణగ్రహీత(లు) మరియు సహ-ఋణగ్రహీత(లు) బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు "ఆన్ లైన్"గా వేలం నిర్వహించడును.

క్ర సం	ఋణగ్రహీత(లు) మరియు సహ-ఋణగ్రహీత(లు)	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు మొత్తం	స్వాధీనత తేది	రిజర్వు ధర	బయానా మొత్తం	వేలం తేది మరియు సమయం	ఇఎమ్‌డి మరియు డాక్యుమెంట్ దాఖలుకు చివరి తేది మరియు సమయం	అధీకృత అధికారి నంబర్
1.	గుంటూరు వినయ్ బాబు, కురకుల ప్రియాంక	డో.నెం.: 15-87, సర్వే నెం.: 554/3, మూల్యాంకనం నెం.: 5214, మార్టూర్, మార్టూర్ గ్రామ పంచాయతీ, మార్టూర్ ఉపజిల్లా ఇల్లక, బాపట్ల రీ జిల్లా, మార్టూర్ మండల్, బాపట్ల జిల్లా, మార్టూర్, బాపటల్, ఆంధ్రప్రదేశ్- 523301. సరిహద్దులు : తూర్పు : గుంటూరు నాగయ్య ఆస్తి 47'-6", దక్షిణం : నలమల ఏడుకొండలు ఆస్తి 23', పడమర : గుంటూరు స్రుజన్ కుమార్ ఆస్తి (షెడ్యూల్-ఎ) 47'-6", ఉత్తరం : పంచాయతీ బజార్ 23'.	03-06-2025	12,29,405	07-Aug-25	21,07,479	2,10,748	12-09-2025 (11am-2pm)	10-09-2025 (upto 5pm)	9949927171
2.	లింగిసెట్టి శివప్రసాద్, లింగిసెట్టి లక్ష్మీ రమాదేవి	ఇంటి డో.నం.:4-229, మూల్యాంకనం నం.164, డో.నం.362, గుడిపుడి గ్రామం, గుడిపుడి గ్రామ పంచాయతీ ఏరియా, సత్తెనపల్లి మండలం, సత్తెనపల్లి ఉపజిల్లా ఇల్లక, నరసరావుపేట రీ జిల్లా, పల్నాడు జిల్లా- 522403, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522403. సరిహద్దులు : తూర్పు : కంచర్ల ఆంజనేయులు ఆస్తి-41'-6", దక్షిణం : ఆర్ అండ్ బి రోడ్-38', పడమర : లింగిసెట్టి రాఘవయ్య ఆస్తి-46'-6", ఉత్తరం : లింగిసెట్టి మల్లేశ్వరావు ఆస్తి-46'-6".	03-Feb-25	16,13,665	24-Jul-25	38,97,234	3,89,723	12-09-2025 (11am-2pm)	10-09-2025 (upto 5pm)	9949927171

నియమాలు మరియు షరతులు :

ఇ-వేలం సర్వీసు ప్రొవైడర్	ఇ-వేలం వెబ్‌సైట్/వివరాలకు, ఇతర నియమాలు మరియు షరతులు	ఎ/సి నం: బయానా/ ఇతర మొత్తం డిపాజిట్ కొరకు	శాఖ ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్ధిదారుని పేరు
కంపెనీ పేరు: ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్-(ఆక్షన్ టైగర్) హెల్ప్ లైన్ నం: 079-35022160/149/812 సంప్రదించాల్సిన వ్యక్తి: రామ్‌శర్మ- 8000023297 e-mail id:- ramprasad@auctiontiger.net and Support@auctiontiger.net.	http://www.homefirstindia.com https://homefirst.auctiontiger.net	912020036268117- హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ - యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, ఎమ్ఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం - రూ.10,000/-. వెబ్ పోర్టల్ (https://homefirst.auctiontiger.net)) వద్ద ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువసంతకందారుని ద్వారా విక్రయం జరుగుతుంది. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారమ్, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం విక్రయానికి సంబంధించిన సాధారణ నిబంధనలు మరియు షరతులు కలిగిన ఇ-వేలం టెండర్ డాక్యుమెంట్ పోర్టల్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, ఆస్తులపై ఎటువంటి భారం లేదు. ఏది ఏమైనప్పటికీ, వేలం వేయబడిన ఆస్తి/హక్కులు మరియు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలు/ప్రభావానికి సంబంధించిన భారాలు, వారి బిడ్‌ను సమర్పించే ముందు తమ స్వంత స్వతంత్ర విచారణలను ఉద్దేశించిన బిడ్డర్లు చేయాలి. ఇ-వేలం ప్రకటన ఏర్పరచబడదు మరియు హోమ్ ఫస్ట్ యొక్క ఏదైనా నిబద్ధత లేదా ఏదైనా ప్రాతినిధ్యంగా పరిగణించబడదు. హోమ్ ఫస్ట్‌కు తెలిసినా లేదా తెలియకపోయినా ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో ఉన్న అన్ని భారాలతో ఆస్తి విక్రయించబడుతోంది. ఆధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదైనా థర్డ్-పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సూచించిన నియమాలు/షరతులకు లోబడి విక్రయం జరుగును.

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్దమైన 30 రోజుల విక్రయ నోటీసు

ఋణగ్రహీత/హామీదారులు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని ఇ-వేలం తేదీకి ముందు నవీనమైన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు చెల్లించాలని దీని ద్వారా తెలియజేయబడతారు, లేని పక్షంలో ఆస్తి వేలం వేయబడుతుంది/విక్రయం చేయబడుతుంది మరియు బకాయిలు ఏదైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందవచ్చు.

తేది : 12.08.2025
ప్రదేశం : గుంటూరు

అధీకృత అధికారి ద్వారా సంతకం,
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిజెపి ఇసిని రిగ్గింగ్ యంత్రాంగంగా మార్చింది

- ఎంకె స్టాలిన్

చెన్నై : ఎన్నికల కమిషన్‌ను రిగ్గింగ్ యంత్రాంగంగా బిజెపి మార్చి వేసిందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే బిజెపి అపహాస్యం చేస్తుంటే మౌనంగా ఉండలేమని ఆయన సోమవారం తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ప్రతి రాష్ట్రానికీ పూర్తి మెషిన్ రీడబుల్ ఓటరు జాబితాను విడుదల చేయాలని స్టాలిన్ డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీ విమర్శలపై స్వతంత్ర దర్యాప్తు చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎలాంటి చర్యలకు పాల్పడినా.. డిఎంకె అందరినీ కలుపుకుంటూ భుజం భుజం కలిపి పోరాటం చేసేందుకు నిలబడుతుందని ఆయన అన్నారు. బెంగళూరులోని మహదేవపురంలో జరిగింది పరిపాలనా లోపం కాదు.. ప్రజల ఆదేశాన్ని దొంగిలించడానికి జరిగిన కుట్ర' అని స్టాలిన్ పేర్కొన్నారు. ఈ పోస్టుకు లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఇటీవల 2024 సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన అవకతవకల్ని ఎత్తిచూపిన వీడియోను జత చేశారు.

ఓట్లను లూటీ చేశారు

- అఖిలేష్ యాదవ్ ఆగ్రహం

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్ సహా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఓటరు జాబితాల తయారీలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినప్పటికీ ఎన్నికల కమిషన్ వాటిని అరికట్టలేకపోయిందని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ విమర్శించారు. ఉత్తరప్రదేశ్‌లో అధికార బిజెపితో అధికారులు కుమ్మక్కయ్యారని, ఓట్లను లూటీ చేశారని మండిపడ్డారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లో సోమవారం అఖిలేష్ విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల అవకతవకలపై తమ పార్టీ పదే పదే ఫిర్యాదులు చేసినప్పటికీ కమిషన్ వాటిని పట్టించుకోలేదని చెప్పారు.

కర్ణాటక మంత్రి రాజన్న రాజీనామా

బెంగళూరు : కర్ణాటక సహకార మంత్రి కెఎన్ రాజన్న సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో 'ఓట్ల దొంగతనం' జరిగిందంటూ రాజన్న చేసిన బహిరంగ ప్రకటన రాజకీయ దుమారాన్ని రేపింది. రాజన్న వ్యాఖ్యలపై ఆగ్రహించిన కాంగ్రెస్ అధిష్టానం ఆయన రాజీనామా కోరింది. ఓ వైపు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటర్ల జాబితాలో అక్రమాలపై గళం విప్పుతుంటే మరోవైపు సొంత పార్టీ పైనే రాజన్న ఆరోపణలు సంధించడం కాంగ్రెస్‌ను కలవరపరచింది. ఎన్నికల జాబితాలో అవకతవకలపై తగిన చర్యలు తీసుకోవడంలో పార్టీ విఫలమైందని, కళ్లెదుటే అక్రమాలు జరిగినందుకు సిగ్గుపడాలని చెప్పారు. అక్రమాలను గుర్తించినప్పుడే అభ్యంతరాలు చెప్పి ఉండాల్సిందని, కానీ పార్టీ మౌనంగా ఉండిపోయిందని రాజన్న విమర్శించారు.

పరువునష్టం కేసులో మేధాపాట్కర్ దోషి : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ప్రస్తుత ఢిల్లీ ఎల్‌జి వినయ్ కుమార్ సక్సేనా 2001లో దాఖలు చేసిన ఒక క్రిమినల్ పరువునష్టం కేసులో ప్రముఖ పర్యావరణ ఉద్యమకారిణి మేధాపాట్కర్‌ను సుప్రీంకోర్టు సోమవారం దోషిగా నిర్ధారించింది. ఈ కేసులో గతంలో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్ధించింది. మేధా పాట్కర్ లక్ష రూపాయలు పరిహారం చెల్లించాలనే ఆదేశాలను తోసిపుచ్చింది. ఆమెపై విధించిన ప్రొబేషన్ ఆర్డర్‌ను కూడా సవరించింది. జైలు శిక్ష నుంచి మినహాయింపు పొందడానికి బాండ్లను అందించాలని మేధాపాట్కర్‌ను ఆదేశించింది. ఆమెపై విధించిన పర్యవేక్షణ నిబంధనలను సుప్రీంకోర్టు తొలగించింది. ఈ మేరకు జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్‌సింగ్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. మేధాపాట్కర్‌కు విధించిన జైలు శిక్ష విషయంలో జోక్యం చేసుకోవడానికి ధర్మాసనం నిరాకరించింది. మేధాపాట్కర్ ఇచ్చిన ఒక ప్రెస్ నోట్ ఆధారంగా గుజరాతీలో ప్రచురించిన కథనం తనకు పరువునష్టం కలిగించేలా ఉందని సక్సేనా ఈ కేసు వేశారు. ఆ సమయంలో సక్సేనా అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేసే ఎన్‌జిఓ నేషనల్ కౌన్సిల్ ఫర్ సివిల్ లిబర్టీస్‌కు నేతృత్వం వహిస్తున్నారు.

దాచేపల్లి హాస్టల్ ఘటనపై వార్డెన్ సస్పెన్షన్

ప్రజాశక్తి-పిడుగురాళ్ళ (పల్నాడు జిల్లా)

పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణంలోని బిసి బాలుర హాస్టల్ ఇంటర్మీడియట్ మెదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై సీనియర్ విద్యార్థులు దాడి చేసిన ఘటనలో హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనలో విద్యార్థికి విద్యుత్ షాక్ కూడ ఇవ్వబోయారన్న వార్తలపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. ఈ ఘటనలో మెత్తం ఆరుగురు కలిసి విద్యార్థిపై దాడికి పాల్పడినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు నిందితులను అరెస్టు చేసి సోమవారం కోర్టులో హాజరు పరిచారు. హాస్టల్ వార్డెన్ ఎం.దీపికాతో పాటు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఎస్.సంజేశ్వరావును విధులు నుండి పూర్తిగా తొలగిస్తునట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. దీపిక స్థానంలో నర్సరావుపేట హాస్టల్ వార్డెన్ జి.గంగాధర్‌రావును దాచేపల్లి బిసి హాస్టల్ వార్డెన్‌గా నియమించారు.

ఎన్నికల కార్యాలయానికి మార్చ్ చేస్తున్న ప్రతిపక్ష ఎంపిలను అరెస్టు చేసి బస్సులో తరలిస్తున్న దృశ్యం

నిరసన తెలుపుతున్న వామపక్ష ఎంపిలు

ఢిల్లీ వీధుల్లో ఎంపిల పోరుబాట

- స్పృహ కోల్పోయిన ఇద్దరు ఎంపిలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఓట్ల చోరీపై ప్రతిపక్ష ఎంపిలు పోరుబాట పట్టారు. ఇండియా ఫోరం నేతృత్వంలో వివిధ పార్టీలకు చెందిన 300 మంది ఎంపీలు పార్లమెంటు నుండి ఎన్నికల కమిషన్ కార్యాలయానికి మార్చ్ చేపట్టారు. వీరి ఆందోళనకు అనుమతి లేదంటూ పోలీసులు ఎంపిలను అడ్డుకున్నారు. వారిని అరెస్టు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు పోలీసులు తరలించి, ఆ తరువాత విడుదల చేశారు. ఎంపిల మార్చ్ సోమవారం ఉదయం 11.30 గంటలకు పార్లమెంట్ మకరద్వారం వద్ద ప్రదర్శన ప్రారంభమైంది. ఓట్ల చోరీ ఆపాలి, ఎస్ఐఆర్ వెనక్కి తీసుకోవాలన్న నినాదాలు చేస్తూ ఎంపిలు కదిలారు. ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. "ఎస్ఐఆర్ ప్లస్ ఓట్ తెఫ్ట్ ఈక్వల్ టు మర్డర్ ఆఫ్ డెమొక్రసీ" అని బ్యానర్లపై రాశారు. ర్యాలీ టాన్స్‌పోర్టు భవన్ వద్దకు ప్రదర్శన వచ్చేసరికి ముందుగానే ఏర్పాటు చేసిన మూడంచెల బారికేడ్లతో ఎంపిలను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. అయితే ఎంపిలు ముందుకు సాగేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసింది. అఖిలేష్ యాదవ్ తొలుత మూడంచెల బారికేడ్లను ముందకు దూకగా, ఆ తరువాత మహిళ ఎంపిలు మహువా మొయిత్రా, సుస్మితా దేవ్, సంజనా జాతవ్, జ్యోతిమని, ఇతర ఎంపిలు బారికేడ్లు దూకి ముందుకు సాగారు. వెంటనే పిటిఐ భవన్ వద్ద పోలీసులు ఎంపిలు అడ్డుకున్నారు. 30 మంది ఎన్నికల కమిషన్ కార్యాలయానికి వెళ్లవచ్చని ప్రదర్శన చేస్తున్న ఎంపిలకు ఢిల్లీ పోలీసు డిసిపి దేవేష్ కుమార్ మహలా తెలిపారు. ప్రతిపక్ష ఎంపిలు దీనికి అంగీకరించలేదు. అందరం ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు వెళ్తామని అక్కడి నుంచి 30 మంది ఎంపిలు లోపలకి వెళ్తారని ప్రతిపక్ష ఎంపిలు తెల్చి చెప్పారు. తమను ఎన్నికల కమిషన్ కార్యాలయం వరకు అనుమతించాలని కోరారు. దీనికి పోలీసులు ససేమిరా అనడంతో ఎంపిలు తమ ప్రదర్శనను ముందుకు కొనసాగించారు.

దీంతో పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే ఎంపిలంతా ఆందోళనకు దిగారు. ప్రతిపక్ష నేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, ఎంపి ప్రియాంక గాంధీ, ఎన్‌సిపి నేత శరద్ పవర్, ఎంపి సుప్రియా సూలే, ఎస్‌పి ఎంపిలు అఖిలేష్ యాదవ్, డింపుల్ యాదవ్, రాంగోపాల్ యాదవ్, డిఎంకె ఎంపిలు తిరుచ్చి శివ, టిఆర్ బాలు, సిపిఎం ఎంపిలు జాన్ బ్రిట్టాస్, వి.శివదాసన్, అమ్రారామ్, రాధాకృష్ణన్, సిపిఐ ఎంపి సంతోష్ కుమార్, ఆర్‌జెడి ఎంపిలు మీసా భారతి, మనోజ్ కుమార్ ఝా, శివసేన ఎంపిలు సంజయ్ రౌత్, ప్రియాంక చతుర్వేది, ఆప్ ఎంపి సంజయ్ సింగ్, టిఎంసి ఎంపిలు డెరిక్ ఓబ్రెయిన్, మహువా మొయిత్రి, జెఎంఎం ఎంపి మహువా మాంఝీ తదితర 300 మంది ఎంపిలను పోలీసులు అరెస్టు చేసి, బస్సుల్లో ఎక్కించి పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

స్పృహ కోల్పోయిన ఎంపిలు

అరెస్టుల సందర్భంగా చోటుచేసుకున్న తోపులాటలో ఇద్దరు ఎంపిలు స్పృహ కోల్పోయారు. స్పృహ కోల్పోయిన టిఎంసి ఎంపి మిథాలీ బాగ్‌కు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సిపిఎం రాజ్యసభ పక్షనేత జాన్ బ్రిట్టాస్, ఇతరులు సహాయం చేశారు. స్పృహ కోల్పోయిన మరో కాంగ్రెస్ ఎంపి సంజన జాతవ్‌ను ఆర్ఎంఎల్ ఆసుపత్రికి తీసుకువచ్చారు.

రాజ్యాంగాన్ని అణగదొక్కడానికి కుట్ర : ఖర్గే

రాజ్యాంగాన్ని అణగదొక్కడానికి బిజెపి చేస్తున్న కుట్రను ఇండియా బ్లాక్ పార్టీలు బహిర్గతం చేస్తాయని రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అన్నారు. అసలు ఎన్నికల కమిషన్ దగ్గరికి వెళితే, ఈ ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.

ఎంపిలు టెర్రరిస్టులా? : సంజయ్ రౌత్

శివసేన ఎంపి సంజయ్ రౌత్ మాట్లాడుతూ ఎంపిలు టెర్రరిస్టులా అని ప్రశ్నించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు నిరసన చేయడానికి కూడా ఇన్ని ఆంక్షలు ఎందుకని ప్రశ్నించారు. ఎంపిల అరెస్టు 'ప్రభుత్వ కుట్ర'లో భాగమని అన్నారు. "ప్రభుత్వం పార్లమెంట్ జరగాలని కోరుకోవడం లేదు. ఇది ప్రభుత్వ కుట్ర, వారు మమ్మల్ని ఇసిఐని కలవడానికి అనుమతించలేదు. మేము ఎన్నికైన ప్రతినిధులం, మేము వారి సమయం అడిగాం. కానీ మమ్మల్ని అదుపులోకి తీసుకున్నారు" అని విమర్శించారు.

ఎంపిలను కలవడానికి ఎందుకు భయపడుతున్నారు? : మీసా భారతి

ఎంపిలను కలవడానికి ఎన్నికల కమిషన్ ఎందుకు భయపడుతోందని ఆర్‌జెడి ఎంపి మీసా భారతి ప్రశ్నించారు. "ప్రతిపక్షాలు ఎన్నికల కమిషన్‌కు మార్చ్ నిర్వహించి, వివరాలన్నీ తెలియజేసే ప్రయత్నం చేస్తాయని అందరికీ తెలుసు. ఎంపిల పట్ల ఎలా దురుసుగా ప్రవర్తించారో మీరు చూడవచ్చు... ఎన్నికల కమిషన్ ఎవరి ఒత్తిడితో పనిచేస్తోంది? ఎంపిలను కలవడానికి వారు ఎందుకు భయపడుతున్నారు?" అని అన్నారు

లోక్‌సభ, రాజ్యసభల్లో చెరో రెండు బిల్లులు ఆమోదం

- ప్రతిపక్షం లేకుండానే ఆమోదించుకున్న ప్రభుత్వం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బీహార్‌లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్ ఉభయ సభల్లో సోమవారం కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. ఉభయ సభలు ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడ్డాయి. అనంతరం ప్రతిపక్ష ఎంపిలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ప్రదర్శన చేపట్టడం, ప్రతిపక్ష ఎంపిలు అరెస్టు కావడంతో తిరిగి ప్రారంభమైన ఉభయ సభల్లో ప్రతిపక్షాలు లేకుండానే చెరో రెండు బిల్లులను ప్రభుత్వం ఆమోదించుకుంది. ఇందులో కీలకమైన నేషనల్ డోపింగ్ బిల్లు, ఆదాయపు పన్ను బిల్లులు ఉన్నాయి.

సోమవారం లోక్‌సభను స్పీకర్ ఓంబిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష ఎంపిలు ప్లకార్డులు పట్టుకుని వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. ఎస్ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని, ఓటు చోరీ ఆపాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. వెంటనే సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ సభ్యులు అత్యవసర అంశాలను చర్చించాలని రూల్ 267 కింద ఇచ్చిన 29 నోటీసులను తిరస్కరించారు. పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడిన తరువాత ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ఎంపిలు ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీ చేపట్టారు. మార్గమధ్యంలోనే వీరిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. అరెస్టయిన ప్రతిపక్ష ఎంపిలు విడుదల కాకపోవడంతో వారు సభకు హాజరుకాలేదు. దీంతో ప్రతిపక్ష ఎంపిలు లేకుండా సభను నిర్వహించారు.

లోక్‌సభలో కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయా ప్రవేశపెట్టిన జాతీయ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ సవరణ బిల్లులను ఆమోదించారు. అనంతరం ఆదాయపు పన్ను బిల్లును కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు.

ఈ బిల్లును కూడా ఆమోదించుకున్నారు. ఈలోపు ప్రతిపక్ష సభ్యులు విడుదలై సభకు చేరుకున్నారు. అనంతరం సభలో ఆందోళన కొనసాగించారు. వెంటనే సభను మంగళవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలో కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టిన గోవా అసెంబ్లీలో కొన్ని షెడ్యూల్డ్ తెగలకు (ఎస్‌టి) రిజర్వేషన్లు కల్పించే బిల్లు, కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రవేశపెట్టిన మర్చంట్ షిప్పింగ్ బిల్లు ఆమోదించారు.

ఒకే దేశం, ఒకే ఎన్నిక జెపిసి భేటీ

'ఒకే దేశం ఒకే ఎన్నిక'పై జెపిసి చైర్‌పర్సన్ పిపి చౌదరి అధ్యక్షతన జాయింట్ పార్లమెంటరీ కమిటీ సమావేశం పార్లమెంట్ అనెక్స్ భవనంలో జరిగింది. హర్యానా సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ సుష్మా యాదవ్, మాజీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ వినయ్ సహస్రబుద్ధే, ప్రొఫెసర్ షీలా రాయ్, రాష్ట్రీయ సమాజ్ విజ్ఞాన పరిషత్, గౌహతి యూనివర్శిటీ ప్రొఫెసర్ నాని గోపాల్ మహంతతో సహా నిపుణులు సమావేశానికి హాజరయ్యారు.

కొబ్బరి పరిశ్రమకు తగ్గుతున్న కేంద్ర ఆర్థిక సహాయం

- కేరళ వాటాలో 95 శాతం తగ్గుదల
- సిపిఎం ఎంపి వి.శివదాసన్ ప్రశ్నకు సమాధానంలో వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో కొబ్బరి పరిశ్రమకు అందించే కేంద్ర సహాయం బాగా తగ్గింది. రాజ్యసభలో ఎంపి వి. శివదాసన్ లేవనెత్తిన ప్రశ్నకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సహాయ మంత్రి శోభా కరంద్లాజే ఇచ్చిన సమాధానంలో ఈ విషయం స్పష్టం అయింది. కేరళ వాటా దాదాపు 95 శాతం తగ్గగా, దేశవ్యాప్తంగా 77 శాతం తగ్గింది. కాయిర్ వికాస్ యోజన (సివివై) కింద, 2020-21లో కేటాయించిన మొత్తం 2,094 లక్షలు కాగా, ఇది 2021-22లో 1,936 లక్షలు, 2022-23లో 1,723 లక్షలు, 2023-24లో 1,681 లక్షలు, 2024-25లో 609 లక్షలకు తగ్గింది. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పిఎంఈజిపి) కింద 2020-21లో కొబ్బరి యూనిట్లకు కేటాయించిన మొత్తం 3,560 లక్షలుకాగా, ఇది 2021-22లో 3,469 లక్షలు, 2022-23లో 1,927 లక్షలు, 2023-24లో 1,207 లక్షలు, 2024-25లో 699 లక్షలకు తగ్గింది. కాయిర్ వికాస్ యోజన ప్రకారం, కేరళ వాటా 2020-21లో 1,375 లక్షల నుండి 2021-22లో 977 లక్షలకు, 2022-23లో 698 లక్షలకు, 2023-24లో 523 లక్షలకు, 2024-25లో 113 లక్షలకు తగ్గింది. ఇది 91.78 శాతం తగ్గుదలగా ఉంది. పిఎంఈజిపి కింద, రాష్ట్ర వాటా 2020-21లో 171 లక్షల నుండి 2021-22లో 251 లక్షలకు, 2022-23లో 129 లక్షలకు, 2023-24లో 93 లక్షలకు, 2024-25లో 4 లక్షలకు తగ్గింది. ఇది 97.6 శాతం తగ్గుదలగా ఉంది. "సాంప్రదాయ పరిశ్రమలు పేదలలోని పేదలకు జీవనాధారం. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రంగంలోని కార్మికులను తీవ్ర ఉదాసీనతతో చూస్తోంది" అని సిపిఎం ఎంపి శివదాసన్ విమర్శించారు. "గ్రామీణ భారతదేశానికి మద్దతు ఇచ్చే ప్రతి రంగాన్ని నిర్వీర్యం చేయడానికి ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నంలో ఇది భాగం. కొబ్బరి రంగం పట్ల నిర్లక్ష్యం అటువంటి ఉదాహరణ" అని పేర్కొన్నారు.

ఇజ్రాయిల్ దాష్టీకంపై వెల్లువెత్తుతున్న ఆగ్రహం

- ఇప్పటివరకు 269 మంది మీడియా సిబ్బంది బలి

సోమవారం ఇజ్రాయిల్ దాడుల్లో మరణించిన ఆల్ జజీరా విలేకరులకు సంతాపం తెలుపుతున్న గాజా ప్రజలు

గాజా : ఐదుగురు పాలస్తీనా జర్నలిస్టులను హత్య చేయడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. అక్టోబర్ 2023 నుండి ఇప్పటివరకు 269 మంది జర్నలిస్టులు ఇజ్రాయిల్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఎక్కువమంది పాలస్తీనియన్లే. తాజా దాడుల్లో మరణించిన 28 ఏళ్ల అనాస్ అల్ షరీఫ్ సీనియర్ జర్నలిస్ట్. అనేక ఇజ్రాయిల్ దాష్టీకాల్ని వెలుగులోకి తీసుకువచ్చారు. సోషల్ మీడియాలో విశ్లేషణల ద్వారా లక్షలాది మంది అనుచరులను సంపాదించుకున్నారు. ప్రజాదరణ ఉన్న షరీఫ్‌ని ఉగ్రవాదిగా ముద్రవేయడాన్ని అనేక మంది ఖండించారు.

ఈ దాడిని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హైకమిషన్ కార్యాలయం ఖండించింది. ఇజ్రాయిల్ సైన్యం అంతర్జాతీయ మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించిందని ఎక్స్‌లో విమర్శించింది. ఇజ్రాయిల్‌ని ప్రశ్నించాలని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చింది. జర్నలిస్టుల సంక్షేమ సంఘం (సిపిజె), అమ్నెస్టీ ఇంటర్ నేషనల్ , నేషనల్ ప్రెస్ క్లబ్, ఖతర్, ఆస్ట్రేలియా వంటి అనేక దేశాలు ఇజ్రాయిల్ దాడిని ఖండించాయి

పాలస్తీనాను గుర్తిస్తాం : ఆస్ట్రేలియా

సెప్టెంబరులో జరిగే ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో పాలస్తీనా దేశాన్ని గుర్తిస్తామని ఆస్ట్రేలియా ప్రధాని ఆంతోనీ ఆల్బనేస్ చెప్పారు. పాలస్తీనాను గుర్తిస్తామని బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా దేశాలు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. నిస్సైనికీకరణ జరుపుతామని, ఎన్నికలు నిర్వహిస్తామని, వదిలి వెళ్లేందుకు ఇజ్రాయిల్‌కు ఉన్న హక్కును గుర్తిస్తామని పాలస్తీనా అథారిటీ (పిఎ) హామీ ఇచ్చిందని ఆల్బనేస్ తెలిపారు. మధ్యప్రాచ్యంలో హింసకు స్వస్తి చెప్పేందుకు, ఘర్షణను నివారించేందుకు, గాజాలో ఆకలి మంటలను చల్లార్చేందుకు, ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు రెండు దేశాలు పరిష్కారం కనుగొనాలని మానవాళి కోరుకుంటోందని ఆయన సోమవారం విలేకరులతో అన్నారు. భవిష్యత్తులో పాలస్తీనా వ్యవహారాలలో హమాస్‌కు ఎలాంటి పాత్ర ఉండబోదని పాలస్తీనా అథారిటీ అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆల్బనేస్ వివరించారు. బ్రిటన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్, జపాన్ దేశాల ప్రధానులతో పక్షం రోజులుగా ఇదే విషయంపై చర్చలు జరుపుతున్నానని ఆయన చెప్పారు. అంతర్జాతీయ సమాజంతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. గత సంవత్సరం స్పెయిన్, ఐర్లాండ్, నార్వే దేశాలు పాలస్తీనా దేశాన్ని లాంఛనంగా గుర్తించాయి. ఐరాసలోని 193 సభ్య దేశాలలో ఇప్పటి వరకూ పాలస్తీనాను 147 దేశాలు గుర్తించాయి. ఐరాసలో పాలస్తీనాకు 'శాశ్వత పరిశీలక దేశం'గా గుర్తింపు ఉంది. కానీ ఓటింగ్ హక్కులు లేవు. పాలస్తీనాను గుర్తించే ప్రశ్నే లేదని అమెరికా ఇప్పటికే స్పష్టం చేసింది.

గాజాలో యుద్ధాన్ని నిలిపివేయాలంటూ ఇజ్రాయిల్‌పై అంతర్జాతీయ సమాజం తీవ్రమైన ఒత్తిడి తెస్తున్న విషయం తెలిసిందే. అయితే పాలస్తీనా దేశాన్ని గుర్తించడమంటే ఉగ్రవాదానికి ఊతమివ్వడమే అవుతుందని ఇజ్రాయిల్ వాదిస్తోంది. కాగా గాజాలో శనివారం నుంచి ఐదుగురు ఆకలి, పోషకాహారలోపంతో ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇప్పటి వరకూ ఆకలికి తాళలేక చనిపోయిన వారి సంఖ్య 217కు చేరిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. 2023లో ఇజ్రాయిల్ సైనిక దాడులు మొదలు పెట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకూ 61 వేల మందికి పైగా ప్రజలు మరణించారని వివరించింది.

శాంతియుత పరిష్కారానికి సహకరిస్తాం

- ఉక్రెయిన్ అధ్యక్షుడితో మోడీ ఫోన్ సంభాషణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ

రష్యా - ఉక్రెయిన్ యుద్ధం విషయంలో శాంతియుత, త్వరిత పరిష్కారానికి అవసరమైన సహకారాన్ని అందించడానికి భారతదేశం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ తెలిపారు. సోమవారం ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లోదిమిర్ జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య రష్యా - ఉక్రెయిన్ యుద్ధంపై శిఖరాగ్ర సమావేశానికి ముందు ఈ సంభాషణ జరగడం విశేషం. ఈ అంశంపై ప్రధాని సోషల్ మీడియాలో పోస్టు చేశారు. "అధ్యక్షుడు జెలెన్స్‌కీతో మాట్లాడడం, ఇటీవలి పరిణామాలపై ఆయన అభిప్రాయాలను తెలుసుకోవడం సంతోషంగా ఉంది. సంఘర్షణకు త్వరిత, శాంతియుత పరిష్కారం అవసరమనే భారతదేశం యొక్క స్థిరమైన అభిప్రాయాన్ని నేను వ్యక్తం చేశాను. ఈ విషయంలో భారతదేశం అవసరమైన సహకారాన్ని అందించడానికి కట్టుబడి ఉంది. ఉక్రెయిన్‌తో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి కూడా కట్టుబడి ఉంది," అని నరేంద్రమోడీ తెలిపారు. ఉక్రెయిన్‌కు సంబంధించిన అన్ని అంశాలు తమ దేశ భాగస్వామ్యంతోనే నిర్ణయించబడాలని, ఇతర పద్ధతులు ఫలితాలనివ్వవని జెలెన్ స్కీ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. రష్యా నుంచి చమురు దిగుమతులను పరిమితం చేసుకోవడం ద్వారా ఒత్తిడి తేవాలని ఆయన ప్రధాని మోడీని కోరారు.

టిడిపి నేత వీరయ్య చౌదరి హత్య కేసులో నిందితుడికి ముందస్తు బెయిల్ నిరాకరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఒంగోలు టిడిపి నేత వీరయ్య చౌదరి హత్య కేసులు నిందితుడికి ముందస్తు బెయిల్‌ను సుప్రీం కోర్టు నిరాకరించింది. ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని నిందితుడు ముప్పా సురేష్ బాబు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను న్యాయమూర్తులు జస్టిస్ రాజేష్ బిందాల్, జస్టిస్ మన్మోహన్‌ల ధర్మాసనం సోమవారం విచారించింది. నాగులుప్పలపాడులో పట్టపగలు వీరయ్య చౌదరిపై దాడి చేసి హత్య చేసిన ఘటనలో సురేష్ బాబు ప్రధాన నిందితుడు. ఈ కేసులో ఇప్పటికే తొమ్మిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడిగా ఉన్న సురేష్ బాబు పరారీలో ఉన్నట్లు గతంలో పోలీసులు తెలిపారు. ముందస్తు బెయిల్‌కి పిటిషనర్‌కి అర్హత లేదని ధర్మాసనం పేర్కొంది. కేసులో డబ్బులు చేతులు మారడం, ఫోన్ కాల్స్ సహా తగినన్ని ఆధారాలు ఉన్నాయని ధర్మాసనం గుర్తించింది. మిగిలిన నిందితులకు రెగ్యులర్ బెయిల్ వచ్చిందని పిటిషనర్ తరపు న్యాయవాది తెలపగాగా, అయితే ఈ బెయిల్ విషయం కూడా కింది కోర్టులో తెచ్చుకోవాలని ధర్మాసనం సూచించింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌కి అర్హత లేదని పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది.

ఎంపి అవినాష్‌రెడ్డి, ఇతరులపై 13 వరకు తొందరపాటు చర్యలొద్దు

- పోలీసులకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

అనుమతుల్లేకుండా పులివెందుల వైసిపి కార్యాలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు వైసిపి నేతలు ర్యాలీ చేశారనే కేసులోని నిందితులపై ఈ నెల 13 వరకు పోలీసులు తొందరపాటు చర్యలు తీసుకోరాదని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి సోమవారం మధ్యంతర ఉత్తర్వులు వెలువరించారు. వైసిపి ఎంపి అవినాష్‌రెడ్డి ఆధ్వర్యాన జరిగిన ర్యాలీకి పోలీసుల అనుమతి లేదని ఎంపిడిఒ కృష్ణమూర్తి ఫిర్యాదు చేశారు. ఎంపి అవినాష్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్‌రెడ్డి ఇతరులపై పోలీసులు కేసు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ నేతలు హైకోర్టును ఆశ్రయించారు. అభియోగాలన్నీ నిరూపణ అయితే ఏడేళ్లలోపు శిక్షపడేవని న్యాయవాది విఆర్ రెడ్డి కొవ్వూరి వాదించారు. తదుపరి చర్యలు నిలుపుదల చేయాలని కోరారు. పోలీసుల తరపున పిపి మెండ లక్ష్మీనారాయణ స్పందిస్తూ.. బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) ప్రకారం నోటీసులిచ్చాకే తదుపరి చర్యలు ఉంటాయని హామీ ఇచ్చారు. వాదనల తర్వాత హైకోర్టు ఈ నెల 13 వరకు ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని పోలీసులకు ఉత్తర్వులు జారీ చేసింది. ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేసింది.

ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదుపై పిటిషన్

కులం పేరుతో ధూషణ, దాడి చేశారని టిడిపి నేత ధనుంజయ చేసిన ఫిర్యాదు మేరకు వైసిపి నేతలు లింగాల రామలింగారెడ్డి, హేమాద్రి, మరో 50 మందిపై పోలీసులు ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారయత్నం కేసు నమోదు చేయడాన్ని వాళ్లు హైకోర్టులో సవాల్ చేశారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా చేయాలనే ఈ కేసు పెట్టారని న్యాయవాది ధనుంజయ్ వాదించారు. స్థానిక ఉప ఎన్నికలు జరిగే బుధవారం వరకు కేసు ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోకుండా పోలీసులను ఆదేశించాలని కోరారు. పోలీసుల తరపున పిపి లక్ష్మీనారాయణ ప్రతివాదన చేస్తూ.. కులం పేరుతో ధూషించారన్నారు. దాడి చేయడంతో ఫిర్యాదుదారుడు గాయపడ్డారన్నారు. వాదనల తర్వాత హైకోర్టు స్పందిస్తూ.. ఎస్‌సి, ఎస్‌టి యాక్ట్‌లోని సెక్షన్ 15 ప్రకారం బాధితుడికి నోటీసులివ్వకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది.

పులివెందుల పోలింగ్ కేంద్రాల మార్పుపై పిటిషన్ కొట్టివేత

పులివెందుల జడ్‌పిటిసి ఉప ఎన్నికల పోలింగ్ కేంద్రాలను మార్పు చేయడాన్ని వైసిపి సవాల్ చేసిన పిటిషన్‌లో ఉత్తర్వులు జారీకి హైకోర్టు నిరాకరించింది. ఈ వ్యాజ్యాల్లో జోక్యానికి నిరాకరించింది. ఓటర్ స్లిప్పుల పంపిణీ ద్వారా 97 శాతం మంది ఓటర్లకు పోలింగ్ కేంద్రం ఎక్కడుందో అందరికీ తెలిసిందని, ఇప్పటికే ఎన్నికల ప్రక్రియ మొదలయ్యాక పోలింగ్ కేంద్రాల మార్పు చెల్లదని పిటిషన్లను కొట్టివేసింది. ఈ మేరకు జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పులివెందుల జడ్‌పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా ఎర్రబల్లి, నల్లగొండువారిపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను నల్లపురెడ్డిపల్లికి మార్చడాన్ని వైసిపి నాయకులు తుమ్మల హేమంత్ రెడ్డి ఇతరులు అత్యవసర పిటిషన్ వేశారు. వాదనల తర్వాత పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేస్తూ తీర్పు చెప్పింది. ఇదే సమయంలో పోలింగ్ కేంద్రాల వివరాలను పత్రికల్లో ప్రచురించాలనే సొంత సర్క్యులర్‌లోని నిబంధనలను రాష్ట్ర ఎన్నికల సంఘం అమలు చేయలేదని ఆక్షేపించింది. ఓటరు స్లిప్పుల పంపిణీ ద్వారా పోలింగ్ కేంద్రాన్ని ఎక్కడికి మార్చారో సమాచారం తెలియజేయడం ద్వారా పత్రికల్లో ప్రచురించకపోవడం వల్ల జరిగిన లోపాన్ని అధిగమించాలని చెప్పింది.

సింగిల్ జడ్జి ఆర్డర్‌లో జోక్యానికి ఆస్కారం లేదు

పులివెందుల జడ్‌పిటిసి ఉప ఎన్నికలను సజావుగా, స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, శాంతిభద్రతలకు విఘాతం లేకుండా నిర్వహించాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులను డివిజన్ బెంచ్ సమర్థించింది. పిటిషనర్ వినతిపత్రం ఆధారంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తుచేసింది. అప్పీల్ పరిష్కారమైనట్లుగా ధర్మాసనం ప్రకటించింది. ఉప ఎన్నికల పరిశీలకులుగా తటస్థులను నియమించాలని, సిసి టివి కెమెరాలతో ఎన్నికల ప్రక్రియను రికార్డు చేయాలని, ఓట్ల పెట్టెలను తరలించేటప్పుడు, స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచేటప్పుడు పోలింగ్ ఏజెంట్లను అనుమతించాలని, ప్రతిపక్షాలకు చెందిన వారిని అరెస్టు చేయకుండా ఉత్తర్వులివ్వాలని వైసిపి నేతలు పిటిషన్ వేశారు. దీనిపై సింగిల్ జడ్జి.. ఎస్ఇసితోపాటు జిల్లా కలెక్టర్, పోలీసులకు ఉత్తర్వులిచ్చారు. దీనిపై వైసిపి నేతలు అప్పీల్ దాఖలు చేయగా, సోమవారం డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులు సబబేనని పేర్కొంది.

అభ్యర్థుల భద్రతపై పిటిషన్ వాపస్

పులివెందుల ఉప ఎన్నికల పోలింగ్ ఏజెంట్లకు పోలీసు భద్రత కల్పించేలా ఉత్తర్వులివ్వాలని కోరుతూ వైసిపి నేత హేమంత్ రెడ్డి వేసిన పిటిషన్‌లో ఉత్తర్వుల జారీకి హైకోర్టు నిరాకరించింది. వ్యాజ్యంలో జోక్యానికి నిరాకరించింది. ఎస్ఇసి, పోలీసులు నిబంధనల మేరకు వ్యవహరిస్తున్నందున జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. అయితే ఈ మేరకు ఉత్తర్వులను జారీ చేస్తే ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌లో జోక్యం చేసుకోలేమని చెప్పడంతో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని పిటిషనర్ న్యాయవాది చెప్పారు. ఇందుకు అనుమతినిస్తూ జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

ఐదేళ్లలో ప్రభుత్వ ప్రకటనలకు రూ.2,271 కోట్ల ప్రజాధనం వ్యయం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గత ఐదేళ్ల కాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రకటనల నిమిత్తం రూ.2.271.2 కోట్ల ప్రజాధనం ఖర్చు చేసింది. దీంట్లో అత్యధికంగా ఎన్నికలకు ముందే ఖర్చు చేసింది. రాజ్యసభలో ఒక ఎంపి అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్.మురుగన్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2021-23 నుంచి 2024-25 మధ్య కాలంలో ప్రకటనలపై కేంద్ర ప్రభుత్వం అంతకుముందు ఏళ్ల కంటే 84 శాతానికి పైగా ఖర్చు చేసింది. 2020-21లో రూ.349.24 కోట్లు, 2021-22లో రూ.274.87 కోట్లు, 2022-23లో రూ.347.38 కోట్లు ప్రకటనలో కోసం ఖర్చు చేయగా ఎన్నికలకు ముందు సంవత్సరం 2023-24లో రూ.656.08 కోట్లు, 2024-25లో రూ.643.63 కోట్లు ఖర్చు చేసింది.

జీవన సౌరభం

అనుభవం నేర్పిన పాఠాలకు విలువ ఎక్కువ. ఆచరిస్తూ చెప్పే మాటలకు ఆదరణ ఎక్కువ. ఇష్టంతో చేసే పనులకు విజయాలు ఎక్కువ.

మీ కోసం

పాలు కాచే గిన్నెలో కాసేపు నీళ్లు పోసి ఉంచాలి. తరువాత ఆ నీళ్లను పారబోసి ఆ గిన్నెలో పాలు కాస్తే, అడుగున పేరుకుపోకుండా ఉండి గిన్నెను సులభంగా శుభ్రం చేసుకోవచ్చు.

కుందేలు సాయం

ఒక అడవిలో రెండు కుందేళ్ళు ఉన్నాయి. అవి రెండు మంచి స్నేహితులు. ఒకరోజు ఆహారం కోసం వెతుక్కుంటూ అడవి పక్కకు వెళ్లాయి. కొంచెం దూరం వెళ్ళాక అక్కడ కూరగాయల తోట కనిపించింది. ఆ రెండు కుందేళ్ళు చాలా సంతోషించాయి. 'ఈరోజు కడుపునిండా తిని, మన పిల్లలకు కూడా ఆహారాన్ని తీసుకుని వెళ్దాం' అని తోటలోకి వెళ్ళాయి. తోటలోకి వెళ్ళగానే అక్కడ 'చిట్టి' అనే మరో కుందేలు ఏడుస్తూ కనిపించింది. అది చూసిన ఆ రెండు కుందేళ్ళు చిట్టి దగ్గరికి వెళ్ళాయి. దాని కాలుకి ముల్లు గుచ్చుకొని రక్తం కారుతోంది. ఆ బాధకు తట్టుకోలేక అది విలవిలలాడుతోంది.

ఎలాగోలా కష్టపడి రెండు కుందేళ్లు ఆ ముల్లుని తీసేశాయి. మాటల్లో చిట్టికి ఎవరూ లేరని తెలుసుకుని, తమతో పాటు వాటి ఇంటికి తీసుకెళ్లాయి. అక్కడ పొదల్లో ఉన్న బుల్లి కుందేళ్ళు చిట్టిని చూసి, కొత్త స్నేహితుడు వచ్చాడని ఎగిరి గంతులేసాయి.

బుల్లి కుందేళ్ళను కంటికి రెప్పలా చూసు కుంటూ ఉన్నది చిట్టి. ఒకరోజు ఒక నక్క బుల్లి కుందేళ్ల దగ్గరికి రావడాన్ని దూరంగా ఉన్న చిట్టి గమనించింది. ఆదమరిచి గంతులేస్తున్న బుల్లి కుందేళ్ళకి నక్కి ఉన్న నక్క గురించి చెప్పి అప్రమత్తం చేసింది. వెంటనే బుల్లి కుందేళ్లన్నీ పొదల్లోకి వెళ్లి దాక్కున్నాయి. ఎంతవెదికినా అవి కనపడకపోయేసరికి నక్క ఈసురో అనుకుంటూ అక్కడి నుండి వెళ్లిపోయింది. సాయంత్రం ఇంటికి వచ్చిన పెద్ద కుందేళ్లకి నక్క వల్ల జరిగే అపాయం నుండి చిట్టి తప్పించిన విషయాన్ని పిల్లలు చెప్పాయి. అది విన్న పెద్ద కుందేళ్లు, పిల్లలని కాపాడినందుకు చిట్టికి కృతజ్ఞతలు చెప్పాయి. ఆరోజు నుండి ఒకరికి ఒకరు సాయం చేసుకుంటూ కుందేళ్లన్నీ స్నేహంగా ఉన్నాయి.

– షేక్ సన,
6వ తరగతి,
పీఎంశ్రీ జడ్.పి.హెచ్.ఎస్,
కోదాడ,
సూర్యాపేట జిల్లా, తెలంగాణ.

దారి కనిపెట్టండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న బొమ్మలో ఉన్న కోతిపిల్ల దాని ఆహారమైన అరటిపళ్లను చేరుకునే దారి చూపించండి.

నేను గీసిన బొమ్మ

కొత్తపల్లి అవని,
5వ తరగతి,
సీతారామయ్య హైస్కూలు
లక్ష్మీపురం, గుంటూరు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

విలువైన బహుమతి

రాఖీ పండుగ రోజున అన్నదమ్ములు ఇచ్చిన బహుమతులతో అక్కచెల్లెళ్లు తెగ ఆనంద పడిపోతారు. అయితే ఈ పండుగ రోజు ఓ అక్క తన తమ్ముడికి రాఖీ కట్టినందుకు బదులుగా బహుమతి తీసుకోలేదు. తనే బహుమతి ఇచ్చింది. అది ఎంతో విలువైనది. వెలకట్టలేనిది. ఎందుకంటే ఆ బహుమతి అతని ప్రాణం.. తెలంగాణ, మహబూబ్‌నగర్‌కి చెందిన 17 ఏళ్ల హస్మిత, తన తమ్ముడు భరత్‌కి అందించిన ఈ బహుమతితో దు:ఖంలో మునిగిపోయిన ఆ కుటుంబం ఇప్పుడు ఎంతో ఆనందంతో ఉంది.

ఐదేళ్ల భరత్ ఏడు నెలల క్రితం అనారోగ్యం బారిన పడ్డాడు. కామెర్ల వ్యాధిగా డాక్టర్లు నిర్ధారించారు. అయితే రోజురోజుకీ తన పరిస్థితి క్షీణించింది. నాలుగు నెలల క్రితం భరత్ అప్లాస్టిక్ ఎనీమియా అనే అరుదైన ఎముక మజ్జ విఫలమైన వ్యాధికి గురయ్యాడని వైద్యులు చెప్పారు. పిల్లాడిని బతికించుకోవాలని ఆ కుటుంబం వెళ్లని ఆసుపత్రి లేదు. బిడ్డ సంరక్షణ కోసం తల్లి, తను చేస్తున్న ప్రైవేటు టీచర్ ఉద్యోగాన్ని వదిలిపెట్టేసింది. ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ వ్యాపార విషయాలు సరిగ్గా పట్టించుకోకపోవడంతో తండ్రి ఆర్థికంగా కుదేలయ్యాడు.

ఆర్థిక భారాలతో కుటుంబం పరిస్థితి నానాటికీ దిగజారిపోతోంది. ఈ పరిస్థితుల్లోనే భరత్ ఆరోగ్య పరిస్థితి మెరుగవ్వాలంటే ఎముక మజ్జ ట్రాన్స్‌ప్లాంట్ చేయాలని డాక్టర్లు సిఫార్సు చేశారు. కుటుంబంలో అందరికీ పరీక్షలు నిర్వహించారు. భరత్ అక్క హస్మితవి సరిపోయాయని తేలింది. ఆ రోజు తన అనుభవాన్ని హస్మిత ఇలా చెప్పింది.

'ఆ రోజు నాకు ఎంత సంతోషమేసిందో మాటల్లో చెప్పలేను. ఆనందం, నా తమ్ముడి ఇంటికి వస్తాడన్న ఆశ నన్ను ఉక్కిరిబిక్కిరి చేశాయి. జులై 24న భరత్‌కి ఆపరేషన్ చేశారు. రాఖీ పండుగ శనివారం రోజు తను ఆసుపత్రిలోనే ఉన్నాడు. ఆసుపత్రి బెడ్ మీదే వాడికి రాఖీ కట్టాను. నేను నా తమ్ముడిని తాకి నాలుగు నెలలు అవుతోంది. రాఖీ కడుతున్నప్పుడు నా కంటి నుండి కన్నీళ్లు ధారాపాతంగా కారుతూనే ఉన్నాయి. అవి దు:ఖంతో వచ్చినవి కావు. ఆనందభాష్పాలు. ఎందుకంటే అంతకుముందే డాక్టర్లు భరత్ కోలుకునేలా నా కణాలు పనిచేయడం ప్రారంభించాయని చెప్పారు' అని చెబుతున్నప్పుడు కూడా హస్మిత కళ్లు వర్షించాయి. ఈ సందర్భంగా హస్మిత ఒక మంచి సందేశాన్ని కూడా ఇచ్చింది. 'రక్తదానం, స్టెమ్ సెల్స్ దానం చేయడానికి ఎవరూ వెనుకాడొద్దు. అది చాలా సురక్షితం, ఒక జీవితాన్ని నిలబెట్టే ఆయుధం' అని అంటోంది. హస్మిత కోరుకున్నట్లుగా భరత్ త్వరలోనే ఇంటికి తిరిగి రావాలని మనమూ కోరుకుందాం.

ఒత్తిడిని ఇలా తగ్గించుకోండి..

ఒత్తిడిగా ఉన్నప్పుడు చాలామంది రాత్రంతా నిద్రపోకుండా ఆలోచిస్తుంటారు. అయితే అలా రాత్రి పూట నిద్రను దూరం చేసుకోవడం ద్వారా పలు అనారోగ్య సమస్యలు తప్పవని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

- ఒత్తిడిలో ఉన్న సమయాల్లో మనసుకు ప్రశాంతత ఇచ్చే పనులు చేయాలి. ఉదాహరణకి పాటలు వినడం, ఇష్టమైన విషయాన్ని గుర్తు చేసుకోవడం, వంట చేయడం వంటివి.
- ఒక్కోసారి తీసుకునే ఆహారం కూడా మనసుపై ప్రభావం చూపుతుంది. కాబట్టి ఒత్తిడిగా అనిపించినప్పుడు చక్కెర, కెఫీన్ ఉన్న పదార్థాలను తక్కువగా తినాలి. ముఖ్యంగా శీతల పానీయాలు, చిప్స్ వంటివాటికి దూరంగా ఉండాలి. దానికి బదులు గ్లాసు నీళ్లు తాగాలి.
- సాధారణంగా ఒత్తిడిని అధిగమించేందుకు స్నేహితులతో మాట్లాడుతుంటాం. అయితే ఇలాంటప్పుడు కొన్నిసార్లు వారి ప్రతికూల ఆలోచనలు కూడా మీ ఒత్తిడిని పెంచొచ్చు. కాబట్టి అలాంటి సంకేతాలు కనిపిస్తోంటే వెంటనే అడ్డుకట్ట వెయ్యాలి.
- పనులతో సతమతమవుతున్నప్పుడే ఒత్తిడి ఆవహిస్తుందని అనుకుంటారు. కానీ ఒక్కోసారి సరైన పని లేనప్పుడూ ఈ సమస్య తలెత్తుతుంది. ఇలాంటప్పుడు అభిరుచులకు సమయం కేటాయించాలి. అవసరమైన నైపుణ్యాలు పెంచుకోవాలి. అప్పుడే ఒత్తిడి నుండి సులువుగా దాన్నుంచి బయటపడతారని మానసిక నిపుణులు చెప్తున్నారు.

కంటికి మేలు చేసే బీరకాయ

బీరకాయ తింటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. రక్తశుద్ధికీ కాలేయ ఆరోగ్యానికి ఇది బాగా తోడ్పడుతుంది. ఆల్కహాల్ వల్ల దెబ్బతిన్న కాలేయాన్నీ రక్షిస్తుంది. అల్సర్లు, కడుపులో మంటలతో బాధపడే వాళ్లకి మంచి ఔషధంలా పనిచేస్తుంది. బీరకాయల్లోని విటమిన్ బి6 ఎనీమియాను నివారిస్తుంది.

- బీరకాయల్లోని పెప్టయిడ్లూ ఆల్కలాయిడ్లూ రక్తంలోనూ మూత్రంలోనూ ఉండే చక్కెర నిల్వల శాతాన్ని తగ్గించేందుకు తోడ్పడతాయి. మాంగనీసు జీర్ణక్రియా ఎంజైముల ఉత్పత్తిని పెంచి ఆరోగ్యానికి మేలు చేస్తాయి.
- బీరకాయలోని విటమిన్–ఎ కంటి కండరాల బలహీనత కారణంగా తలెత్తే అంధత్వాన్ని నివారిస్తుందని పరిశోధనల్లో తేలింది. దీనిని ఆరేళ్లపాటు ఆహారంలో భాగంగా చేసుకున్న వాళ్లలో కంటి కండరాల క్షీణత 25 శాతం వరకూ తగ్గిందని పరిశోధనల్లో తేలింది కూడా!



చుండ్రు సమస్య బాగా చికాకు పెడుతుంది. ఎన్ని చిట్కాలు పాటించినా ఒకపట్టాన వదలదు. పైగా ఈ సమస్య వల్ల కొందరిలో ఏకాగ్రత దెబ్బతింటుంది. అయితే, ఈ సమస్య నుంచి బయటపడేందుకు ఖరీదైన మందులు, రసాయనాలు కొనాల్సిన అవసరం లేదు. వంటింట్లో దొరికే ఆహార పదార్థాలతోనే నయం చేసుకోవచ్చు.

- రాత్రి మెంతుల్ని నీటిలో నానబెట్టి, ఉదయాన్నే మెత్తగా రుబ్బుకోవాలి. ఆ మిశ్రమాన్ని తలకు పట్టించాలి. ఓ గంటసేపు ఆగి తరువాత షాంపూతో తలంటుకోవాలి. ఇలా చేయడం వల్ల చుండ్రు తగ్గడమే కాకుండా మాడు కూడా చల్లబడుతుంది.

చుండ్రు సమస్యని ఇలా నివారిద్దాం..

- వేప నూనె, ఆలివ్ ఆయిల్‌ను సమాన మోతాదులో కలిపి వేడి చేయాలి. గోరు వెచ్చగా ఉన్నప్పుడే ఆ మిశ్రమాన్ని వెంట్రుకలకు, మాడుకు రాసుకోవాలి. పావుగంట తర్వాత షాంపూతో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తూ ఉంటే చుండ్రు సమస్య ఉండదు.
- చిన్న అల్లం ముక్కను సన్నని ముక్కలుగా తరిగి నువ్వుల నూనెలో వేయాలి. ఆ నూనెతో తలకు మర్దనా చేసుకోవాలి. రాత్రి నిద్రపోయే ముందు తలకు రాసుకొని ఉదయాన్నే షాంపూతో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి మూడు సార్లు చేస్తే చుండ్రు తగ్గుముఖం పడుతుంది.
- కలబంద గుజ్జును మాడుకు పట్టించి పావుగంట తర్వాత షాంపూతో శుభ్రం చేసుకోవాలి. వారానికి మూడు సార్లు ఇలా చేయడం వల్ల చుండ్రు సమస్య తగ్గడమే కాకుండా వెంటుకలు మృదువుగా మారతాయి.

8వ రోజూ షూటింగులు నిల్..!

అగ్రిమెంట్ ప్రకారం సినీ కార్మికులకు 30 శాతం వేతనాల పెంపు విషయమై నిర్మాతల మండలి ఇంకా మల్ల గుల్లాలు పడుతూనే ఉంది. ఎనిమిది రోజులుగా ఫిలిం ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికులు పోరుబాట కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. సోమవారంనాడు ఇదే విషయమై హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లోనూ, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోనూ నిర్మాతల మండలి ప్రతినిధులు వేర్వేరుగా భేటీలు నిర్వహించారు. అగ్రిమెంట్ ప్రకారం వేతనాలివ్వకపోతే అన్ని సినిమాల షఉటింగ్‌లను పూర్తిగా ఆపేస్తామని సినీ కార్మికుల ఫెడరేషన్ ప్రకటించింది. అయినా 30 శాతం అగ్రిమెంట్ చేసుకున్న వాళ్లకు కార్మికులు వెళ్లేలా చూస్తోంది. ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్ మాట్లాడుతూ 'రోజువారీ వేతనాలు అందరికీ సమానంగా పెంచాలి. మేము 13 యూనియన్ల కార్మికులకు పెంపు కోరుతుంటే, నిర్మాతలు 10 యూనియన్లకే పెంపు ఇస్తామంటున్నారు. ఫైటర్లు, డాన్సర్లు, టెక్నీషియన్లకు పెంచలేమనడం అన్యాయం' అని పేర్కొన్నారు. శని, ఆదివారాల్లో కూడా నిర్మాతల మండలి, ఫెడరేషన్ మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి.

ఎవరికి ఎవరు బాధ్యత వహించాలి?

ప్రసాద్ ల్యాబ్‌లోజరిగిన సమావేశానికి నిర్మాతలు ఎస్‌కేఎన్, రాజేష్ దండా, మధుర శ్రీధర్, చైతన్య రెడ్డి, శరత్ చంద్ర, ధీరజ్ హాజరై చర్చించారు. నిర్మాత ఎస్‌కేఎన్ మాట్లాడుతూ 'నిర్మాతలకు ఎవరితో ఎప్పుడు ఎలా పని చేయాలనే ఆప్షన్ ఉండాలి. వేతనాలు 50 శాతం పెంచుదాం.. కానీ మా సినిమాల పెట్టుబడికి తగిన బిజినెస్ ఎవరు చేస్తారు. థియేటర్లకు ప్రేక్షకులను ఎవరు రప్పిస్తారు? మా సినిమా బడ్జెట్లకు ఎవరు బాధ్యత తీసుకుంటారు? చిన్న సినిమాలకు సరైన బిజినెస్ అవ్వటం లేదు.. అయినా రూ.2000 లోపు వేతనాలు తీసుకునే కార్మికులకు పెంచుతామన్నాం. టికెట్ రేట్ల పెంపు అనేది కేవలం పెద్ద సినిమాలకే.. అవీ ఏడాదికి 10 మాత్రమే వస్తాయి. మిగిలిన 200 చిన్న సినిమాలకు టికెట్ రేట్లు వర్తించవు.. ఇండస్ట్రీ బాగుంటేనే అందరూ బాగుంటారు. కానీ ఇండస్ట్రీలో నలిగిపోతున్న నిర్మాత పక్కన ఎవ్వరూ నిలబడరు' అంటూ పేర్కొన్నారు. నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ 'నిర్మాతలకు కూడా రావాల్సిన పేమేంట్స్ ఉంటాయి.. కానీ కార్మికుల వేతనాలు ఏరోజు వేతనాలు ఆ రోజే ఇవ్వాలని, 30 శాతం పెంచాలంటున్నారు. ఓటీటీలు సైతం డబ్బులు ఇవ్వడంలో ఆలస్యం చేస్తున్నాయి. నా గత సినిమాకు 250 వర్కర్స్ రావాల్సినా అంత మంది రాలేదు.. అప్పుడు ఫెడరేషన్ రెస్పాండ్ అవ్వలేదు' అంటూ వ్యాఖ్యానించారు. నిర్మాత చైతన్య రెడ్డి మాట్లాడుతూ 'మాకు నచ్చిన వారిని ఎందుకు మేము పెట్టుకోకూడదు.. సినీ ఎంప్లాయిస్‌కు నిర్మాతలు పని కల్పిస్తున్నాం. ఇప్పుడున్న పరిస్థితుల్లో వేతన పెంపు భారమే. ప్రపంచవ్యాప్తంగా ఏ వ్యాపారం సరిగ్గా నడవటం లేదు. పరిస్థితులకు తగ్గట్టుగా సర్దుకోవాల్సిన అవసరం ఉంది. ఏ నిర్మాతా సినిమాల వల్ల డబ్బులు సంపాదించటం లేదు. ఎవరు హ్యాపీగా లాభాల్లో లేరు.. కేవలం సినిమాపై ప్యాషన్‌తోనే పని చేస్తున్నాం. బాహుబలి, పుష్ప, హనుమాన్ లాంటి గొప్ప సినిమాలు తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి వస్తున్నాయి. కానీ నిర్మాతల పరిస్థితి కూడా కార్మికులకు తెలుసు. మా పరిస్థితిని అందరూ అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాం.' అని అన్నారు.

అమరావతికి తరలివచ్చిన నిర్మాతలు

హైదరాబాద్ నుంచి వచ్చిన నిర్మాతల మండలి ప్రతినిధులు ఎపి సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌తో భేటీ అయ్యారు. సినిమా రంగానికి సంబంధించిన సమస్యలతో పాటు, ప్రస్తుతం టాలీవుడ్‌లో జరుగుతున్న పరిణామాల గురించి వివరించారు. సినిమా రంగానికి సంబంధించిన సమస్యలపై వెలగపూడిలోని సచివాలయంలో మంత్రి దుర్గేష్‌కు ఓ వినతిపత్రాన్ని సైతం సమర్పించారు. ఈ భేటీలో బివిఎస్‌ఎన్ ప్రసాద్, డి వి వి దానయ్య, కెఎల్ నారాయణ, భరత్ (భరత్ భూషణ్ (తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ ఛాంబర్ ప్రెసిడెంట్), నాగ వంశీ, యెర్నేని రవిశంకర్; టిజి విశ్వ ప్రసాద్, బన్నీ వాసు, యువీ క్రియేషన్స్ వంశీ, మైత్రీ మూవీ మేకర్స్ చెర్రీ, వివేక్ కూచిభొట్ల, సాహు గారపాటి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాత్ర ఉండబోదు : మంత్రి కందుల దుర్గేష్

ఈ సందర్భంగా కందుల దుర్గేష్ మాట్లాడుతూ, సినీ కార్మికుల సమ్మెకు సంబంధించి ప్రభుత్వ పాత్ర ఏమీ ఉండదని, అది ఫిల్మ్ ఛాంబర్, ఎంప్లాయూస్ ఫెడరేషన్ మధ్య జరగాల్సిన ఒప్పందమ'ని తెలిపారు. సినిమా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారం పట్ల ఏపీ ప్రభుత్వం ఎప్పుడు సానుకూలంగానే ఉంటుందన్నారు. ఏపీలో సినిమా పరిశ్రమ స్థిరపడాలన్నదే తమ అభిప్రాయమన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్తానన్నారు. తెలంగాణా సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి కూడా ఇదే విషయమై ఎపి ప్రభుత్వ పెద్దలతో చర్చించారు.

షూటింగ్‌లు ఆపాలని వినతి

గత ఎనిమిది రోజులుగా పోరుబాట బట్టిన సినీ కార్మికులు సోమవారం ఉధృతంగా ఆందోళన చేపట్టారు. టాలీవుడ్‌లోని 24 క్రాఫ్ట్‌లకు సంబంధించిన వివిధ యూనియన్లు నిర్మాతల మండలి, ఫెడరేషన్ మధ్య జరిగిన చర్చల గురించి సుదీర్ఘంగా చర్చించారు. చర్చలకు పిలిచిన నిర్మాతల మండలి ప్రతినిధులు అసంబద్ధమైన షరతులు పెట్టి, ఫెడరేషన్‌ను విభజించే చర్యలకు పాల్పడు తున్నారని విమర్శించారు. డిమాండ్లు సాధించే వరకూ పోరాట ఆపేది లేదని ఫెడరేషన్ నాయకత్వం స్పష్టంచేసింది. సోమవారంనాడు కొన్ని ఇండిపెండెంట్, ఓటీటీ, చిన్న సినిమాల షూటింగ్‌లు చేయటానికి ప్రయత్నించగా ఫెడరేషన్ నాయకులు కోరిక మేరకు వారు కూడా వెనక్కితగ్గారు. నిర్మాతలు, దర్శకులు కూడా దానికి అంగీకరించారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్, ఎంప్లాయిస్ ఫెడరేషన్, లేబర్ కమీషన్ మధ్య కూడా జరిగిన చర్చలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. సిఐటియు తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కార్మికుల ఆందోళనకు మద్దతు ప్రకటించారు.

సినీ పెద్దల మల్లగుల్లాలు

సినిమా ముందుకెళ్లాలంటే నిర్మాత బాగుండాల్సిందే. ఈ విషయంలో కార్మికులు కూడా ఏకీభవిస్తున్నారు. ఇరు సంఘాల ప్రతినిధులు చర్చల ద్వారా ఈ సమస్యకు పరిష్కారం చూపాల్సివుంది. కొందరు కథానాయకులను ఇరుసంఘాల ప్రతినిధులు సంప్రదిస్తున్నా వారు కూడా ఈ విషయాన్నే స్పష్టంచేస్తున్నారు. సినీరంగం నుంచి గతంలో చిరంజీవి ప్రజా ప్రతినిధిగా పనిచేశారు. ఇప్పుడు పవన్‌కళ్యాణ్, బాలకృష్ణ పనిచేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో టాలీవుడ్ విస్తరించివుంది. సమస్య కూడా ఇరురాష్ట్రాల పరిధితో సంబంధం ఉంది. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు ఏ విధంగా స్పందిస్తారో వేచిచూడాల్సిందే.

వన్డే ప్రపంచకప్ గెలుస్తాం

- హర్మన్‌ప్రీత్, మంధాన ఆశాభావం
- 50రోజుల కౌంట్‌డౌన్ ప్రారంభం

ముంబయి: భారత్ వేదికగా జరిగే ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుంటామని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ఆశాభావం వ్యక్తం చేశారు. ముంబయిలో '50 రోజుల' కౌంట్‌డౌన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిసి అధ్యక్షుడు జై షా, బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, మిథాలీ రాజ్‌తో పాటు భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, రోడ్రిగ్స్, సంజోగ్ గుప్తా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ఏడాది జరిగే మహిళల వన్డే ప్రపంచకప్‌కు భారత్–శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. సెప్టెంబర్ 30 నుంచి వరల్డ్ కప్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఎనిమిది దేశాలు తలపడే వన్డే ప్రపంచకప్ ప్రారంభోత్సవం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనుంది. పెద్ద ఈవెంట్లు నిర్వహించేందుకు 'చిన్నస్వామి' స్టేడియానికి అనుమతి ఇచ్చే అవకాశాలు లేవని పోలీసు వర్గాలు పేర్కొంటున్న దృష్ట్యా.. ఒకవేళ అక్కడ సాధ్యం కాని పక్షంలో ప్రారంభోత్సవం ముంబయిలోని వాంఖడే మైదానంలో నిర్వహించాలని బిసిసిఐ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పాకిస్థాన్ మహిళా జట్టు విషయంలోనూ కఠిన ఆంక్షలు ఉండకపోవచ్చు. ఐసిసి టోర్నీ కావడంతో కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతి ఇచ్చే అవకాశం ఉంది.

'50రోజుల కౌంట్‌డౌన్' కార్యక్రమంలో జై షా, దేవజిత్ సైకియా, యువరాజ్ సింగ్ తదితరులు

ఈసారైనా ఆ లోటు తీరేనా?

1973 నుంచి మహిళల వన్డే ప్రపంచ కప్ జరుగుతోంది. ఇప్పటి వరకు 12 టైటిల్స్‌లో ఒక్క ట్రోఫీని కూడా భారత మహిళా జట్టు దక్కించుకోలేదు. 1978, 1997, 2013లో భారత్ మహిళల క్రికెట్ ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇచ్చింది. ఇది నాలుగోసారి. 2005, 2017లో ఫైనల్‌కు చేరినా ఆ రెండుసార్లూ నిరాశే ఎదురైంది. కానీ ఈసారి కెప్టెన్ హర్మన్ ప్రీత్, స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మపై భారీ అంచనాలే ఉన్నాయి. ఇంకా జట్టును బిసిసిఐ సెలక్షన్ కమిటీ ఎంపిక చేయలేదు. సెప్టెంబర్ 30న తొలి మ్యాచ్‌లో సహ ఆతిథ్య జట్టు శ్రీలంకతో టీమిండియా తలపడనుంది.

సమిష్టిగా ఆడితే కప్ మనదే: యువరాజ్

'ఫిఫ్టీ డేస్ టు గో' అనే థీమ్‌తో జరిగిన కార్యక్రమంలో మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ తన విలువైన సందేశాన్ని ఇచ్చాడు. 'సమిష్టిగా ఆడి విజేతగా నిలవాలని సూచించాడు. యువరాజ్ అందుకు ఒక గోల్డెన్ రూట్ పాటించాలని చెప్పాడు. ఈ నిబంధనను గనుక పాటిస్తే కప్ మనదేనని కౌర్ బృందంలో ఆత్మవిశ్వాసాన్ని నింపండి. సొంతగడ్డపై వరల్డ్ కప్ లాంటి టోర్నీలు కొంతమేర ఒత్తిడిని పెంచుతాయి. కానీ, ప్రస్తుత భారత మహిళల జట్టు మంచి ఫామ్‌లో ఉంది. వరుసగా ఐదు సిరీస్‌లు గెలుపొంది ఫుల్‌జోష్‌తో వరల్డ్ కప్ వేటకు సిద్ధమవుతోంది. 'చరిత్ర సృష్టించే అవకాశం రావడం నిజంగా గొప్ప విషయం. అలా అనీ తొలి మ్యాచ్ నుంచే అది సాధ్యం అవుతుందని కాదు. కాబట్టి.. మేమే విజేతలం అని మీరు గట్టిగా నమ్మాలి. జట్టు మొత్తంలో ఆ భావన ఉండాలి అని తెలిపాడు.. అభిమానులు ఎల్లప్పుడూ ఫోర్లు, సిక్సర్లు లేదంటే వికెట్లు పడాలని కోరుకుంటారు. క్రికెట్ అంటే అదే కదా. వరల్డ్ కప్ గెలవాలంటే మానసిక దృక్పథం కూడా ముఖ్యమే. తొలి మ్యాచ్ నుంచి ఫైనల్ వరకూ ఒకేలా ఉండాలి' అని యువరాజ్ తన ప్రసంగాన్ని ముగించాడు.

తుంగభద్ర వారియర్స్‌పై అమరావతి రాయల్స్ విజయం

ప్రజాశక్తి– ఎంవిపి కాలనీ (విశాఖపట్నం)

తుంగభద్ర వారియర్స్‌పై అమరావతి రాయల్స్ ఐదు వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. తొలుత తుంగభద్ర వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 188 పరుగులు చేయగా.. అనంతరం అమరావతి రాయల్స్ 19.1 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 193 పరుగులు చేసి భారీ లక్ష్యాన్ని ఛేదించింది. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ సీజన్–4లో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో అమరావతి రాయల్స్ తుంగభద్ర వారియర్స్ తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి తొలుత బ్యాటింగ్ చేసిన తుంగభద్ర వారియర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 188 పరుగులు సాధించింది. ప్రశాంత్ 39 బంతులలో మూడు సిక్సులు, మూడు ఫోర్‌లతో 59 పరుగులు, కెవి శశికాంత్ 16 బంతులలో మూడు సిక్సులు, ఒక ఫోర్ సహాయంతో 36 పరుగులు, కే. ఆనంద్ 17 బంతుల్లో మూడు సిక్స్‌లతో కలిపి మొత్తం 32 పరుగులు, జట్టు కెప్టెన్ మనుదీప్ 29 బంతుల్లో రెండు ఫోర్‌లతో కలిపి 28 పరుగులు సాధించి జట్టు గౌరవప్రదమైన స్కోర్ సాధించడంలో కీలక పాత్ర పోషించారు. క్యాపిటల్ అమరావతి రాయల్స్ జట్టు బౌలర్లు జి.మల్లికార్జున రెండు, కార్తీక్ రామన్ రెండు రెండు వికెట్లు పడగొట్టగా బండారు అయ్యప్ప, బి.వినయ్ కుమార్ ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు. అనంతరం 189 పరుగుల విజయలక్ష్యంతో బరిలో దిగిన అమరావతి రాయల్స్ ఆరంభంలో వికెట్లు కోల్పోయింది. నాల్గవ వికెట్‌కు శ్రీరామ్ వెంకట రాహుల్, ఎర్ర సందీప్‌లు 56 బంతుల్లో 76 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని అందించారు. వీరితో పాటు మ్యాచ్ చివర్లో ఎస్‌డిఎన్‌వి ప్రసాద్, పెన్మస్థ పాండురంగరాజు 23 బంతులలో 73 పరుగులతో భాగస్వామ్యం నమోదు చేసి జట్టు విజయాన్ని ఖరారు చేశారు. తుంగభద్ర వారియర్స్ బౌలర్లలో కె.వి. శశికాంత్ రెండు వికెట్లు, సౌరబ్ కుమార్, తోషిత్ యాదవ్, చీపురుపల్లి స్టీఫెన్ ఒక్కొక్క వికెట్టు తీసుకున్నారు. 12 బంతుల్లో 39 పరుగులు చేసిన పెన్మత్స పాండురంగరాజుకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు అందుకుంటున్న పాండురంగరాజు

బాక్సింగ్ రింగ్‌లో విషాదం
ఇద్దరు యువ బాక్సర్లు మృతి

టోక్యో: జపాన్ బాక్సింగ్ రింగ్.. విషాదాన్ని మిగిల్చింది. ఒకే ఈవెంట్‌లో జరిగిన రెండు వేర్వేరు బౌట్‌లలో ఇద్దరు బాక్సర్లు మరణించడం బాక్సింగ్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. టోక్యోలోని కొరాకుఎన్ హాల్‌లో జరిగిన ఈ దుర్ఘటనలో, తీవ్రమైన తలగాయాల కారణంగా ఇద్దరు యువ బాక్సర్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ప్రపంచవ్యాప్తంగా బాక్సింగ్ సంఘాలు సంతాపం వ్యక్తం చేస్తున్నాయి. ఆగస్టు 2న జరిగిన బాక్సింగ్ ఈవెంట్‌లో 28ఏళ్ల షిగెటోషి కొటారి, హిరోమాసా ఉరకావా తలకు బలమైన గాయాలై మరణించారు. ఈ దుర్ఘటనతో బాక్సింగ్‌లో భద్రత ప్రమాణాలపై తీవ్ర చర్చ మొదలైంది. బాక్సింగ్ చరిత్రలోనే అత్యంత విషాదకరమైన రోజుగా ఇది మిగిలింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68